# Crime News దిక్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

సోమవారం, డిసెంబర్ 30, 2024 | సంపుటి - 20 | సంచిక 92 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



## విలేకరులు కావలెను

అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న దిక్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

దిక్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064


## దక్షిణ కొరియాలో విమాన ప్రమాదం..
### 176 మంది దుర్మరణం



2

దక్షిణ కొరియాలో ఒక విమానాశ్రయంలో ప్రయాణికుల విమానం ఒకటి రన్‌వేపై నుంచి జారిపోయి, ఒక కాంక్రీట్ ప్రహరీ గోడను ఢీకొన అగ్నిజ్వాలల్లో చిక్కుకుపోగా కనీసం 176 మంది మరణించారు. ఫ్రంట్ ల్యాండింగ్ గేర్ పని చేయకపోవడం ఈ ప్రమాదానికి కారణంగా భావిస్తున్నారు. సియోల్‌కు దక్షిణంగా దాదాపు 290 కిమీ దూరంలోని మువాన్ పట్టణంలోని విమానాశ్రయంలో జెజు ఎయిర్ విమానంలో నుంచి జనాన్ని బయటకు తీసుకురావడానికి రక్షక సిబ్బంది హుటాహుటిని వెళ్లారపి జాతీయ అగ్నిమాపక సంస్థ (ఎన్‌ఎఫ్‌ఎ) తెలియజేసింది.

## 'మన్ కీ బాత్'లో అక్కినేనిని గుర్తు చేసుకున్న మోడీ

ఈ సంవత్సరం చివరి 'మన్ కీ బాత్'లో ప్రధాని నరేంద్ర మోడీ దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు పేరును ప్రస్తావించారు. తెలుగు సినిమాకు అక్కినేని చేసిన కృషిని మోడీ కొనియాడారు. తన సినిమాల్లో భారతీయ సంప్రదాయాలు, విలువలు చూపిస్తూ అక్కినేని టాలీవుడ్‌ను మరొక స్థాయికి తీసుకువెళ్లారని మోడీ ప్రశంసించారు. ప్రతి నెల చివరి ఆదివారం ప్రధాని మోడీ 'మన్ కీ బాత్' కార్యక్రమం నిర్వహిస్తారనేది విదితమే.



2

# రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామి నెరవేరుస్తాం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



హైదరాబాద్ : రైతు భరోసా ఇచ్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతు భరోసా సబ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీని నెరవేరుస్తామని అన్నారు. సచివాలయంలో రైతు భరోసా సబ్ కమిటీ చైర్మన్ అధ్యక్షతన మంత్రులు, కమిటీ సభ్యులైన తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశమయ్యారు. రానున్న యాసంగి పంటకు రైతు భరోసా అందజేసేందుకు ఖరారు చేయాల్సిన విధి విధానాలపై రెండు గంటల పాటు కసరత్తు చేశారు. రైతుబంధు పథకం ప్రారంభమైనప్పటి నుంచి నేటి వరకు అందించిన తీరు.. కేబినెట్ సబ్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన సమయంలో రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, అధికారులు సేకరించిన సమాచారాన్ని విశ్లేషించారు. ఎన్ని ఎకరాలకు రైతు భరోసా అమలు చేయాలనే విషయంపై కేబినెట్ సబ్ కమిటీ ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. ట్యాక్స్ పేయర్స్, ప్రభుత్వ ఉద్యోగులకు రైతు భరోసా అనర్హులుగా ప్రకటించాలని సూచనప్రాయ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. 2లో



## ఐదురోజుల్లో పెరగనున్న చలి తీవ్రత

రానున్న ఐదు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరుగుతోంది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆ వివరాలను విడుదల చేసింది. నైరుతి రుతుపవనాల కారణంగా గత వారం రోజులు రాష్ట్రంలో మేఘాలు కమ్ముకున్నాయని. ప్రస్తుతం మేఘాలు తక్కువగానే ఉన్నాయని పేర్కొంది. దీంతో చలి తీవ్రత పెరిగే ఛాన్స్ ఉందని వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో పొగమంచు ఎక్కువగా ఉంటుందని తెలిపింది. పగలు కాస్త ఎండగా ఉన్నప్పటికీ రాత్రి చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా రానున్న ఐదు రోజుల పాటు అంటే ఈ నెల 29 ఆదివారం కనిష్ట ఉష్ణోగ్రత 18 డిగ్రీల సెల్సియస్ నమోదు కాగా గరిష్టంగా 29 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైందని పేర్కొంది. ఈ నెల 30న కనిష్టంగా 17 డిగ్రీలు, గరిష్టంగా 29 డిగ్రీలు, 31న 17 నుంచి 29 డిగ్రీల వరకు, జనవరి 1న 15 డిగ్రీలకు తగ్గి 30 డిగ్రీల వరకు, జనవరి 2న 15 నుంచి 30 డిగ్రీలు, జనవరి 3న 15 నుంచి 29 డిగ్రీలు, జనవరి 4న 15 నుంచి 30 డిగ్రీల వరకు నమోదు అవుతుందని వాతావరణ శాఖ తాజా బులిటెన్‌లో పేర్కొంది. 2లో

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు
# మొత్తం చెల్లించాలి

### సంక్రాంతి తర్వాత మహోద్యమమే..
### కాంగ్రెస్ ప్రభుత్వానికి బండి సంజయ్ అల్టిమేటం



హైదరాబాద్ : సంక్రాంతి లోపు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు మొత్తం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కిషన్ రెడ్డి అధ్యక్షతన మహోద్యమం చేస్తామని అల్టిమేటం జారీ చేశారు. కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ అందక లక్షలాది మంది విద్యార్థులు అల్లాడిపోతున్నారని బండి సంజయ్ అన్నారు. కాలేజీ యాజమాన్యాలు నష్టపోయి కాలేజీలు మూసుకునే దుస్థితి వచ్చిందని.. దీంతో ఫీజులు కట్టాలని విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం, కాలేజీ యాజమాన్యాల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని చెప్పారు. సంక్రాంతిలోపు బకాయిపడ్డ ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి 2లో

## ఆరు గ్యారెంటీలు అడిగితే
# అక్రమ అరెస్టులా?



హైదరాబాద్ : ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక బిఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని ఎంఎల్‌సి కవిత విమర్శించారు. సుదీర్ఘ కాలం తర్వాత ఆదివారం నిజామాబాద్ జిల్లాకు వచ్చిన ఆమెకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు బోనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని ఎస్‌ఎఫ్ఎస్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఆమె పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇందూరు గడ్డ..బిఆర్ఎస్ అడ్డ..అని మరోసారి ప్రజలు నిరూపించారని, ఈ గడ్డకు ధన్యవాదాలు అని హర్షం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చకపోగా.. అడిగితే అక్రమ కేసులు, నిలదీస్తే అరెస్టులు చేస్తోందని ధ్వజమెత్తారు. అటు కేంద్రాన్ని ఎదిరించినా కేసు భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందన్నా కేసు, సిఎం పేరు మర్చిపోతే కేసు, రైతులు భూమి ఇవ్వకపోతే కేసు, సోషల్ మీడియాలో ఏదైనా పోస్టు పెడితే కేసులే.. 2లో

# ఛాంపియన్ హంపి




భారత గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి నయా రికార్డును నమోదు చేసింది. కేరీర్‌లో మరో బిగ్గెస్ట్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. చెక్ పెట్టిందంటే మ్యాచ్ విన్ అయినట్లేనని తల్చిచెప్పింది. ప్రతిష్ఠాత్మక వరల్డ్ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో టైటిల్‌ను కైవసం చేసుకుంది హంపి. యుఎస్ వేదికగా జరుగుతున్న ఈ ఛాంపియన్ షిప్‌లో జయకేతనం ఎగురవేసి, 2024 సంవత్సరానికి గెలుపు ముగింపు పలికింది. సగటున 8.5 పాయింట్లతో ఫైనల్స్ ఆడే అర్హతను సాధించింది హంపి. సుకందర్‌ను ఢీకొట్టింది. తుది పోరులో ఇండోనేషియాకు చెందిన ఇరేనె సుకందర్‌తో తలపడగా హంపి మాస్టర్ గేమ్‌తో 11వ రౌండ్‌లోనే ప్రత్యర్థిని మట్టికరిపించింది. ఫిడె ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో టైటిల్‌ను నెగ్గడం హంపికిది రెండోసారి. అంతకుముందు 2019లో మాస్కోలో జరిగిన వరల్డ్ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో టైటిల్ నెగ్గిందామె. కాగా, ఈ టైటిలఖ కోసం ఆరుగురు గ్రాండ్ మాస్టర్లు పోటీపడ్డారు. జు వెగనూమ్, కేథరినా లాగ్నో, ద్రోణవల్లి హారిక, అర్‌ఫుజ్ ఖమ్‌దామోవ, టాన్ ఝుంగ్యిలు ఈ టైటిల్ కోసం పోటీ పడ్డారు. ఫైనల్ రౌండ్ వరకూ వచ్చారు. 2లో



2

## థియేటర్‌కు అన్ని అనుమతులు ఉన్నాయి
### సంధ్య థియేటర్ యాజమాన్యం

సంధ్య థియేటర్‌కు అన్ని అనుమతులు ఉన్నాయని యాజమాన్యం పోలీసులకు పంపించిన లేఖలో పేర్కొన్నారు. డిసెంబర్ 4వ తేదీన సంధ్య థియేటర్‌లో నిర్వహించిన పుష్ప2 బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి మృతిచెందగా, ఆమె కూరుడు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. తొక్కిసలాటపై కేసు నమోదు చేసుకున్న చిక్కడపల్లి పోలీసులు సంధ్య థియేటర్ ఎందుకు మూసివేయకూడదని యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు.



## రోదసిలో ఉపగ్రహాల డాకింగ్‌ను ప్రదర్శించనున్న ఇస్రో

కక్షలో రోదసినౌక డాకింగ్‌ను, అన్‌డాకింగ్‌ను ప్రదర్శించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సోమవారం రాత్రి శ్రీహరికోట ప్రయోగ కేంద్రంకక్షలో రోదసినౌక డాకింగ్‌ను, అన్‌డాకింగ్‌ను ప్రదర్శించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సోమవారం రాత్రి శ్రీహరికోట ప్రయోగ కేంద్రం నుంచి రెండు ఉపగ్రహాలను ప్రయోగించనున్నది. దీనితో భారత్ ప్రపంచంలో ఈ ఘనత సాధించిన నాలుగవ దేశం కానున్నది. ఇస్రో పోలార్ ఉపగ్రహ ప్రయోగ నౌక (పిఎస్ఎల్‌వి) ఎస్‌డిఎక్స్01, ఎస్‌డిఎక్స్02 ఉపగ్రహాలను 476 కిమీ వృత్తాకార కక్షలోకి చేర్చి, జనవరి మొదటి వారంలో రోదసి డాకింగ్ ప్రయోగం (స్పేడెక్స్)కు ప్రయత్నిస్తుందని ఇస్రో అధికారులు తెలియజేశారు. 'రోదసి డాకింగ్‌లో సత్తా చాటగలిగిన దేశాల ప్రత్యేక బృందంలోకి భారత్ చేరికకు ఇది వీలు కలిగిస్తుంది' అని కేంద్ర సైన్స్ 2లో

# రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

మరోసారి రైతు భరోసాపై సమావేశం కావాలని నిర్ణయించింది. కాగా, సబ్‌కమిటీ భేటీ అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఏడాది పాటు శ్రమించినా అనుకోని ప్రకృతి విపత్తులతో పండిన పంట చేతికి వస్తుందో రాదో అని భయాలు నిత్యం రైతులను వెంటాడుతున్నాయని తెలిపారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు. అందుకే పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తుందని తెలిపారు. పంటలకే కాదు రైతు కుటుంబానికి భరోసాగా నిలిచేందుకు రైతు బీమా పథకం కింద రైతుల పక్షాన ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుందన్నారు. 2024-25లో రాష్ట్రంలో ఒక లక్ష ఎకరాల ఆయిల్ ఫామ్ సాగును చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. 2023-24 ఏడాదికి గాను ఆయిల్ సాగు పథకం కింద కేంద్ర ప్రభుత్వం 80.10 కోట్లు విడుదల చేయగా రాష్ట్ర వాటా కలుపుకొని మొత్తం 133.5 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు.

# దక్షిణ కొరియాలో విమాన ప్రమాదం..

బ్యాంకాక్ నుంచి తిరిగి వస్తున్న ఆ విమానం 15 ఏళ్ల నాటి బోయింగ్ 737800 అని. ఉదయం 9.03 గంటలకు ప్రమాదం సంభవించిందని రవాణా మంత్రిత్వశాఖ వెల్లడించింది. కనీసం 176 మంది మంటల్లో చనిపోయారని, వారిలో 83 మంది మహిళలు, 82 మంది పురుషులు అని, మరి 11 మంది పురుషులా లేక మహిళలా అన్నది వెంటనే గుర్తించలేకపోయారని అగ్నిమాపక సంస్థ వివరించింది. ఇద్దరు వ్యక్తులను ఎమర్జన్సీ సిబ్బంది రక్షించారు. వారిద్దరూ విమాన సిబ్బంది. వారు స్పృహలోనే ఉన్నారని, ప్రాణాపాయ స్థితిలో లేరని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. దుర్ఘటన తరువాత ముగ్గురు వ్యక్తుల జాడ ఇంకా తెలియరాలేదు. అగ్నిజ్వాలల అదుపునకు 32 ఫైర్ ట్రక్కులు, పలు హెలికాప్టర్లను అగ్నిమాపక సంస్థ మోహరించింది. దాదాపు 1560 మంది అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ అధికారులు, సైనికులు, ఇతర అధికారులను కూడా ఆ ప్రదేశానికి పంపినట్లు ఆ సంస్థ తెలియజేసింది. దక్షిణ కొరియా టెలివిజన్ చానెళ్లు ప్రసారం చేసిన ప్రమాదం ఫుటేజ్‌లో జెజు ఎయిర్ విమానం ల్యాండింగ్ గేర్ ఇంకా మూసుకుపోయిన స్థితిలో అధిక వేగంతో రన్‌వేపై నుంచి జారిపోయి చివర్లో ఉన్న కాంక్రీట్ గోడను ఢీకొనడం, దానితో పేలుడు సంభవించడం కనిపించింది. విమానం పూర్తిగా ధ్వంసం అయిందని, శిథిలాల్లో తోక భాగం మాత్రమే కొద్దిగా కనిపిస్తోందని మువన్ అగ్నిమాపక కేంద్రం చీఫ్ లీ జియాంగ్‌యోన్ తెలిపారు.

# అదానీ అవినీతిపై ఉలకరు.. పలకరు!

రాజ్యాంగ వ్యవస్థలను, విలువలను, కనీసమైనా ప్రజాస్వామిక, నాగరిక సంప్రదాయాలను కూలదోయడంలో, ధ్వంసం చేయడంలో సంఘ్ పరివార్ చూపుతున్న శక్తి ఆశ్చర్యం గొలుపుతున్నది. ఇంతకన్నా పతనం, దుర్మార్గం సాధ్యమా అనుకున్న ప్రతిసారీ, దిగజారడానికి మరొకమెట్టు ఉందని సంఘ్ పరివార్ చూపుతున్నది. ఈ పది సంవత్సరాలలో పార్లమెంటరీ రాజకీయ, అధికార, ఆర్థిక, విద్య, సామాజిక, సాంస్కృతిక విలువల, న్యాయ వ్యవస్థలలో ప్రతి ఒక్క దాన్నీ కనీవినీ ఎరగనంత ధ్వంసం చేసి, వాటి అసలు స్వరూపం నుంచి తారుమారు చేసి, రూపంలో యథాతథంగా కనబడుతున్నప్పటికీ సారం లో డొల్లలుగా మార్చేసిన ఘనచరిత్ర సంఘ్ పరివార్‌ది. మూడో దఫా అధికారం వచ్చిన తర్వాత మరింత నిస్సిగ్గుగా, దుర్మార్గంగా సాగనున్నదని సూచనలు కనబడుతున్నాయి. రెండో దఫా చివరిలో తన అనుంగు మిత్రుడు గౌతమ్ అదానీ అక్రమాలు బైటపడుతుండగా రక్షించడానికి ప్రారంభమయిన ఈ భారత్ తోడో కార్యక్రమం మూడో దఫా మొదట్లోనే మరొక మలుపు తిరిగి, సెబి వంటి స్వతంత్ర నియంత్రణా వ్యవస్థలను కూడా డొల్ల చేసే దిశగా ముందుకు సాగుతున్నది. 2023 జనవరిలో బైటపడిన అదానీ కంపెనీల స్టాక్ మార్కెట్ అక్రమాలలో ప్రధానమైనది. అన్నపేరుతో నడిచే కంపెనీల నుంచి తమ్ముడి కంపెనీల షేర్లలోకి అక్రమ నిధుల బట్వాడా జరిగిందనేది. దాన్ని భారత స్టాక్ మార్కెట్ పరిభాషలో రిలేటెడ్ పార్టీ ట్రాన్సాక్షన్ (సంబంధిత వ్యక్తుల లావాదేవీలు) అంటారు. అటువంటి లావాదేవీలు స్టాక్ మార్కెట్ వ్యాపారాన్ని తారుమారు చేసే, అక్రమాలతో నింపే అవకాశం ఉందని, అందువల్ల ఆ లావాదేవీలను నియంత్రించడానికి, అడ్డుకోవడానికి, ఆంక్షలు విధించడానికి స్వతంత్ర సంస్థ అవసరమనే భావనతో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ ఛేంజెస్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) అనే నియంత్రణా సంస్థ ఏర్పడింది. భారత పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పడిన ఈ చట్టబద్ధ సంస్థ కర్తవ్యం ప్రజల తరపున చిన్న మధ్యతరగతి మదుపుదారుల ప్రయోజనాలు రక్షించడం. స్టాక్ మార్కెట్ దిగ్గజాలు, కార్పొరేట్ సంస్థలు, సంపన్నులు తమ ఆర్థిక బలాన్ని ఉపయోగించి స్టాక్ మార్కెట్‌ను అల్లకల్లోలం చేయకుండా, చిన్న మదుపుదార్ల సంపద కొల్లగొట్టకుండా చూడడం.భారత స్టాక్ మార్కెట్ల చేసులో కార్పొరేట్ దొంగ గొడ్లుపడి నాశనం చేయకుండా భారత పార్లమెంటులో ప్రజాప్రతినిధులు ఏర్పాటు చేసిన కంచె అది. కాని ఆ కంచె దొంగ గొడ్ల మేతను చూసీచూడనట్టు ప్రవర్తిస్తున్నదని 2023 జనవరి హిండెన్ బర్గ్ నివేదిక ఆ గొడ్లు ఎక్కడ ఎట్లా మేశాయో ఉదాహరణలు చూపింది. అప్పటికి ఇంకా చేసును కాపాడవలసిన కంచె ఎందుకు కాపాడకుండా ఉండిపోయింది. అనే అమాయక ప్రశ్న దగ్గరికి మాత్రమే చేరాం. సంపద ఎక్కడి నుంచి వచ్చిందో, సక్రమ మార్గాలలో వచ్చిందో, అక్రమ మార్గాలలో వచ్చిందో చెప్పనక్కరలేని, పన్నులు చెల్లించనక్కరలేని, పన్ను రహిత దేశాలలో డొల్లకంపెనీలు పెట్టిన అన్న భారతదేశంలోని తమ్ముడి కంపెనీ షేర్లు కొని, కొన్నట్టుగా నటించి మాయచేస్తుంటే పట్టుకోవలసిన నియంత్రణా సంస్థ ఎందుకు పట్టుకోలేదు అని అప్పటి ప్రశ్న. ఆ నివేదిక బైటపడగానే దేశంలో వ్యవస్థల విధ్వంస చిహ్నాలు మరొకసారి బైటపడడం మొదలయింది. నియంత్రణా సంస్థ తన తప్పును ఒప్పుకోకపోగా బుకాయింపులు మొదలుపెట్టింది. మసిపూసి మారేడుకాయ చేసిన రెండు నివేదికలనూ సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ మధ్యలో అధికారికంగా ప్రభుత్వ సంస్థలూ, అనధికారికంగా సంఘ్ పరివార్ సంస్థలూ గౌతమ్ అదానికి రక్షణ కావచాలు తయారు చేశాయి. ఆ ప్రహసనం ఒక వైపు సాగిస్తూనే, మరొకవైపు హిండెన్ బర్గ్ పరిశోధనా సంస్థకే సంజాయిషీ నోటీసులూ, బోనెక్కించే ప్రయత్నాలూ, బెదిరింపులూ సాగించాయి. మహా ఘనత వహించిన భారత ప్రభుత్వ వ్యవస్థలు. ఈ తాటాకు చప్పుళ్లకు బెదరని హిండెన్ బర్గ్ తన పరిశోధనలు కొనసాగించి తీగ లాగుతూ డొంకలో ప్రవేశించింది. అసలు కంచెకే దొంగతనంలో భాగం ఉందని సాక్ష్యాధారాలు సంపాదించి, ఈ ఆగస్టులో మరొక నివేదిక విడుదల చేసింది. ఈ కొత్త నివేదిక భారత ఆర్థిక వ్యవస్థలో అత్యంత ప్రధానమైన నియంత్రణా యంత్రాంగపు అత్యున్నతాధికారులు ఎట్లా అదానీ ప్రయోజనాలు రక్షించడానికి, పనిలో పనిగా తమ పనులు చక్కబెట్టుకోవడానికి పని చేస్తున్నారో చూపించింది. ఈ క్రమంలో ఏడాదిన్నర కింద బైటపెట్టిన ఆర్థిక అరాచకత్వాన్ని, అవినీతిని, మహా కుంభకోణాన్ని, అంతిమంగా భారత ప్రజల సంపద లూటీని ప్రభుత్వమూ, ప్రభుత్వ పక్షమూ, దాని పరివారమూ, అధికార వ్యవస్థలూ పెంచి పోషిస్తున్నాయో చూపెట్టింది. హిందూ ఐక్యత, దేశభక్తి, దేశాన్ని శక్తిమంతం చేయడం అనే ముసుగులతో సంఘ్ పరివార్ అసలు లక్ష్యం దేశ సంపదలను అంతకంతకూ ఎక్కువగా కేంద్రీకృతం చెయ్యడం, పిడికెడు మంది ప్రయోజనాల కోసం నూట నలభై కోట్ల ప్రజల ప్రయోజనాలను బలిపెట్టడం. సమాజం మీద, వనరుల మీద, సంపద మీద కొద్ది మంది అధికారాన్ని స్థాపించే, బలోపేతం చేసే విష విద్వేష విభజన వ్యూహం అది. మనుస్మృతి, వర్ణాశ్రమ ధర్మం, హిందుత్వ బ్రాహ్మణీయ ఫాసిజం కోరుకునే వ్యవస్థ అది. దానికి సామ్రాజ్యవాద దళారీ షోకులు అద్దుతున్న పాలన ఇది. తెల్లవారి లేస్తే ఇడి, సిబిఐ అంటూ హడావుడి చేసేవారు కన్నంలో దొంగలా దొరికిన అదానీ గ్రూపు అవినీతిని ఎందుకు విస్మరిస్తున్నట్టు? అదానీ గ్రూపు షేర్ల మాయాజాలం చేసినట్టు ఎన్నికల ముందు హిడెన్‌బర్గ్ నివేదిక వచ్చింది. దానిపై విచారణ జరిపించాలని ఎంతగా కోరినా, పార్లమెంటు స్తంభించిపోయినా మోడీ సర్కారులో చలనం రాలేదు. సుప్రీం కోర్టు కూడా 'సెబి'కి అప్పగించి వారి నివేదికతో సరిపెట్టింది. కానీ ఇప్పటికీ పూర్తి విచారణ జరిపి అన్నీ బయటపెట్టింది లేదు. ఈలోగా అన్నీ సర్దుబాటు చేసుకున్న అదానీ కంపెనీ వ్యాపారాలు వాటాల అమ్మకం మళ్లీ ఊపందుకున్నట్టు కథనాలు వచ్చాయంటే అంతా ఏలినవారి చలవే. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈమధ్య కాలంలో అదానీ ఆయన ప్రతినిధులు పర్యటించి పలు చర్చలు జరిపి కొత్తగా ఒప్పందాలు చేసుకున్నారు. గతంలో అదానీ అక్రమంగా రుణాలు సేకరించిందనీ, షేర్ల మాయాజాలం చేసిందనీ ఆరోపణలు వచ్చినపుడు కూడా ఇలాంటి వాదనలతోనూ సాంకేతిక సమర్థనలతోనూ సరిపెట్టారు. ఇప్పుడు ఈ వాదనలన్నీ కూడా అటే నడుస్తున్నట్టు కనిపిస్తుంది. దాని వల్ల కూడా దేశానికి నష్టమే, ఎందుకంటే తప్పు చేసిన వాళ్ల పేర్లు బయటపెట్టకుండా కప్పిపుచ్చడమంటే బ్లాక్‌మెయిల్ చేయడానికి అవకాశం, తద్వారా మన ప్రయోజనాలు బలిపెట్టి తమ స్వార్థం సాగించుకోవడం జరగొచ్చు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మొత్తం చెల్లించాలి

ప్రభుత్వం మెడలు వంచి తీరుతామని అల్టిమేటం జారీ చేశారు. అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి సంజయ్ మండిపడ్డారు. ఇప్పటివరకు 25 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి.. 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు గప్పాలు కొడుతోందని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగులు ఉద్యోగాల్లేక ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొనడం బాధాకరమని అన్నారు. యూత్ డిక్లరేషన్ పేరిట నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ తుంగలో తొక్కిందని మండిపడ్డారు. నిరుద్యోగులకు రూ.4 వేల భృతి ఇస్తామని మాట తప్పిందన్నారు. ఒక్కో నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.48 వేలు బకాయి పడిందని.. బకాయి పడ్డ ఆ డబ్బును వెంటనే నిరుద్యోగులకు ఇవ్వాలని సూచించారు. అలాగే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మన్మోహన్ అంత్యక్రియలపై కాంగ్రెస్ రాజకీయాలు చేయడం సిగ్గుచేటు.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలపై కాంగ్రెస్ రాజకీయం చేయడం సిగ్గుచేటు అని బండి సంజయ్ విమర్శించారు. మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్న పదేళ్లు సూపర్ ప్రధానిగా సోనియాగాంధీ కొనసాగుతూ రబ్బర్ స్టాంప్‌గా మార్చేసిందని ఆరోపించారు. అలాగే మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ప్రజాప్రతినిధ్యం చట్టంలోని నిబంధనలను సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొస్తే.. ఆ ఆర్డినెన్స్ కాపీలను రాహుల్ గాంధీ చింపివేసి మన్మోహన్‌ను దారుణంగా అవమానించారని అన్నారు. కానీ మన్మోహన్ సింగ్ సేవలను గుర్తించి అధికారికంగా అంత్యక్రియలు నిర్వహించి ఆయనకు ఢిల్లీలోనే స్మారక స్థల్ నిర్మించేందుకు సిద్ధమైందని తెలిపారు. మాజీ ప్రధానిగా పనిచేసిన పీవీ నర్సింహరావు అంత్యక్రియలను ఢిల్లీలో నిర్వహించకుండా అవమానించిన కాంగ్రెస్ పార్టీకి.. మోదీ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత లేదని అన్నారు.

# ఐదురోజుల్లో పెరగనున్న చలి తీవ్రత

ఉష్ణోగ్రత పగటి వేళ సరాసరిన తెలంగాణలో 29 డిగ్రీల సెల్సియస్‌గా ఉంటుందని తెలిపింది. రాత్రి వేళ తెలంగాణలో 19 డిగ్రీల సెల్సియస్‌గా ఉండే ఛాన్స్ ఉందని వాతావరణం స్పష్టం చేసింది. ఆదివారం నాడు హైదరాబాద్‌లో 29 డిగ్రీలు, రామగుండంలో 29.4 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 28.2 డిగ్రీలు, నిజామాబాద్‌లో 28.6 డిగ్రీలు, ఖమ్మంలో 30.4 డిగ్రీలు, హన్మకొండ 31 డిగ్రీలు, మెదక్ 28.2 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపింది. బలమైన శీతల గాలులు.. బంగాళాఖాతంలో గాలి వేగం గంటకు 31 కిలోమీటర్లుగా ఉంది. తెలంగాణలో గంటకు 9 కిలోమీటర్ల వేగంతో చలి గాలి వీస్తుందని వాతావరణ పేర్కొంది. శ్రీలంక తూర్పు వైపున ఏర్పడబోయే అల్పపీడనం కారణంగా గాలులన్నీ అటువైపు వెళ్తున్నాయని భారత వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. ఈ పరిస్థితిలో వాతావరణంలో తేమ శాతం కూడా పెరుగుతుందని తెలిపింది. ప్రస్తుతం గాలిలో తేమ 40 నుంచి 50 శాతంగా ఉంటుందని పేర్కొంది. చలి కాలంలో వాయువ్య దిశ నుండి వచ్చే గాలులు గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని వెల్లడించింది. ఈ గాలులు పశ్చిమాన మధ్యధరా సముద్రం నుండి వీస్తాయని పేర్కొంది. దీంతో వాతావరణంలో పొగమంచు పెరిగేందుకు అవకాశంతో పాటు చలి తీవ్రత కూడా పెరుగుతుందని కొందరు అంటుంటారు. గాలి వేగం బంగాళాఖాతంలో గంటకు 31 కిలోమీటర్లుగా ఉండగా, ఏపీలో గంటకు 14 కిలోమీటర్లు, తెలంగాణలో గంటకు 9 కిలోమీటర్ల వేగంతో గాలి వీస్తుందని పేర్కొంది. చలి నుంచి జాగ్రత్తలు తప్పనిసరి.. రాష్ట్రంలో రానున్న ఐదు రోజుల్లో చలిగాలుల తీవ్రత, మంచు పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సైతం హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా 65 ఏళ్లు దాటిన వృద్ధులు, రెండేళ్లలోపు పిల్లలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. పిల్లల్లో శ్వాసకోస సంబంధిత సమస్యలు వస్తాయని, వైరల్ ఇన్ఫెక్షన్లు దాడి చేసే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. హైపోథెర్మియాతో సమస్యలు వస్తాయని, మొదట జలుబు సోకి, తర్వాత వైరస్‌లతో న్యూమోనియా, ఫ్లూ వంటివి దారి తీస్తాయని చెబుతున్నారు. ఇటువంటి రోగాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. సందర్భాల్లో ఆరోగ్యం విషమించే ప్రమాదం కూడా ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అప్పర్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ వస్తుందని, దీనివల్ల శ్వాస ఇబ్బందితో పాటు దగ్గు తీవ్రమవుతుందని చెబుతున్నారు.

# యమునలో మన్మోహన్ అస్థికల నిమజ్జనం

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అస్థికలను ఆదివారం ఆయన కుటుంబ సభ్యులు సిక్కు ఆచారాలు పాటించిన అనంతరం మజ్ను కా తిల గురుద్వారా సమీపంలో యమునా నదిలో నిమజ్జనం చేశారు. సింగ్ కుటుంబ సభ్యులు ఆదివారం ఉదయం నిగమ్‌బోధ్ ఘాట్ నుంచి అస్థికలను సేకరించి, ఆతరువాత గురుద్వారా సమీపంలోని యమునా నది తీరాన 'అస్థ్ ఘాట్'కు తీసుకువెళ్లారు. సింగ్ భార్య గురుశరణ్ కౌర్, వారి ముగ్గురు కుమార్తెలు ఉపీందర్ సింగ్, దామన్ సింగ్, అమృత్ సింగ్ ఇతర బంధువులతో పాటు నిమజ్జన స్థలంలో ఉన్నారు. సిక్కు ఆచారాల్లో భాగంగా కుటుంబం జనవరి 1న తమ అధికార నివాసం నం.3, మోతీలాల్ నెహ్రూ మార్గ్‌లో 'అఖండ్ పఠ్' నిర్వహిస్తారు. 3న పార్లమెంట్ సముదాయం సమీపంలోని రకబ్ గంజ్ గురుద్వారాలో భోగ్ ఉత్సవం, అంతిమ్ అర్దాస్, కీర్తన్ నిర్వహిస్తారు. ఇది ఇలా ఉండగా, మాజీ ప్రధాని అస్థికల నిమజ్జనం సమయంలో గాంధీ కుటుంబం నుంచి ఏ ఒక్కరూ హాజరు కాకపోవడం శోచనీయమని బిజెపి నేత మన్‌జిందర్ సింగ్ సిర్సా అన్నారు. 'ఇది మన అందరికీ విషాద క్షణం. అయితే, గాంధీ కుటుంబం నుంచి ఆదివారం ఎవ్వరూ రాకపోవడం నిజం. ఈరోజు అక్కడ కెమెరా ఏదీ లేనప్పుడు కాంగ్రెస్ నుంచి ఎవ్వరూ లేరు. ఇది విచారకరం, మన్మోహన్ సింగ్ ఎంతగానో గౌరవనీయుడు' అని సిర్సా పేర్కొన్నారు.

# చైనా ప్రాజెక్టుతో బ్రహ్మప్రళయమే!

ఉత్తర హిమాలయాలలో కైలాస పర్వతపాదం వద్ద హిమానీనదంలో పుట్టి, టిబెట్‌లో యార్లంగ్ జంగ్బోగా, అరుణాచల్‌ప్రదేశ్‌లో సియాం గ్‌గా పేరొందిన బ్రహ్మపుత్ర నది ఇప్పుడు వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. పొరుగున ఉన్న చైనా ఈ నదిపై జలవిద్యుత్ కేంద్ర నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభించడమే ఇందుకు కారణం. బ్రహ్మపుత్రపై 137 బిలియన్ డాలర్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతి పెద్దదని, దీనికి చైనా ప్రభుత్వం ఆమోదముద్ర వేసిందని జిన్హువా వార్తాసంస్థ నాలుగు రోజుల క్రితం ప్రచురించిన ఓ కథనం భారత్‌లో కలకలం రేకెత్తిస్తోంది. బ్రహ్మపుత్ర నది అరుణాచల్ ప్రదేశ్‌లోకి ప్రవేశించేందుకు మలుపు తిరిగే చోట ఒక విశాలమైన అగాధంలో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి చైనా ఉపక్రమిస్తోంది. ఈ ప్రాంతం భారత సరిహద్దుకు కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉండటం భారత ప్రభుత్వ కలవరపాటుకు కారణం. ఈ భారీ ప్రాజెక్టు నిర్మాణం సాకారమైతే, చైనా- భారత సరిహద్దుల్లో బ్రహ్మపుత్రపై సర్వాధికారాలు చైనాకు అన్యాపదేశంగా సంక్రమిస్తాయనడంలో సందేహం లేదు. వేసవిలో ఈ నదీ జలాలను భారీస్థాయిలో మళ్లించుకునే అవకాశం పొరుగు దేశానికి దక్కడమే కాదు, వర్షాకాలంలో పెద్ద మొత్తంలో నీటిని విడుదల చేస్తే, దిగువన మన దేశంలోని అనేక రాష్ట్రాలు ముంపునకు గురై, ప్రాణనష్టం, ఆస్తి నష్టానికి దారితీస్తుంది. అసలే, మెరుపు వరదలకు బ్రహ్మపుత్ర పెట్టింది పేరు. సముద్రానికి ఆటుపోట్లు వచ్చినట్లుగానే, బ్రహ్మపుత్రకు అలలపోటు ఉంటుంది. వరదల సమయంలో ప్రళయభీకరంగా పారే బ్రహ్మపుత్రను ఆరితేరి చూడటం కూడా భీతిగొల్పుతుందంటే అతిశయోక్తి కాదు. అలాంటిది, చైనా ఒకేసారి దిగువకు నీరు వదిలితే ముంపు ఎంతటి వినాశనానికి దారితీస్తుందో ఊహించుకోవచ్చు. పైగా భూకంప జోన్‌లో ఉన్న టిబెట్ వద్ద ఈ భారీ ప్రాజెక్టును నిర్మించపూనుకోవడం చైనా దుందుడుకుతనానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. అరుణాచల్, అసోం, మేఘాలయ, నాగాలాండ్, పశ్చిమబెంగాల్, సిక్కిం రాష్ట్రాలకు బ్రహ్మపుత్ర, దాని ఉపనదులే ప్రాణాధారం. ఈ నదిపై ఆధారపడి కోట్లాది మంది జీవనం గడుపుతున్నారు. ఈ నదీ పరీవాహక ప్రాంతంలో 40 శాతం జలవిద్యుత్తు, 30 శాతం నీటి అవసరాలకు బ్రహ్మపుత్రే ఆధారం. ఇప్పటికే చైనా నిర్మించిన త్రీ గోర్జెస్ డ్యామ్‌పై ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాంగ్జీ నదిపై 181 మీటర్ల ఎత్తున 2.33 కిలోమీటర్ల పొడవుతో నిర్మించిన ఈ డ్యామ్ కారణంగా భూ పరిభ్రమణ వేగం 0.06 మైక్రో సెకన్లు తగ్గిపోయిందని, సూర్యుడినుంచి భూమి రెండు సెంటీమీటర్ల దూరం జరగడానికి కూడా ఈ ప్రాజెక్టే కారణమని వారు నెత్తీనోరూ కొట్టుకుంటున్నారు. ఇప్పటివరకూ ప్రపంచంలో ఇదే అతి పెద్ద ప్రాజెక్టు కాగా, దీనిని మించిన స్థాయిలో నిర్మించనున్న బ్రహ్మపుత్ర ప్రాజెక్టు మరెన్ని అనర్థాలకు కారణమవుతుందో చెప్పలేం. ఇరుదేశాల మధ్య బ్రహ్మపుత్ర నదీ జలాలపై 2002లో తొలి ఒప్పందం కుదిరింది. ఈ నదిపై చేపట్టే ప్రాజెక్టులు, జల వినియోగంపై సమాచారం ఇచ్చిపుచ్చుకోవాలన్నది ఆ ఒప్పందం సారాంశం. కానీ కొంతకాలంగా ద్వైపాక్షిక సంబంధాలు బలహీనపడిన కారణంగా చైనా సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునేందుకు ఇచ్ఛగించడం లేదు. పైగా చివరిసారి కుదిరిన ఒప్పందం కాలపరిమితి గత ఏడాది ముగిసిపోవడంతో ఇప్పుడు చైనా జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధపడుతోంది. గత కొంతకాలంగా చైనా- భారత్‌ల మధ్య సంబంధాలు ఉప్పునిప్పులా మారాయి. నాలుగేళ్ల క్రితం తూర్పు లద్దాఖ్ సరిహద్దుల వద్ద చైనా భారీ స్థాయిలో బలగాలను మోహరించడం, గల్వాన్ లోయలో ఇరుదేశాల సైనికుల మధ్య ఘర్షణ తలెత్తడం వంటి సంఘటనలతో ఉద్రిక్తతలు పెరిగాయి. అయితే నిరంతర దౌత్య ప్రక్రియతో పాటు మోడీ, జీ జిన్‌పింగ్ ఇటీవల రష్యాలోని కజాన్ వేదికగా భేటీ అయిన తర్వాత ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు చల్లారాయని భావిస్తున్న తరుణంలో చైనా జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవడంతో మళ్లీ పరిస్థితి మొదటికి వచ్చే ప్రమాదం గోచరిస్తోంది. ఆసియాలో శరవేగంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ, ఐదో ఆర్థికశక్తిగా ఎదుగుతున్న భారత్.. చైనాకు కంటగింపుగా మారింది. పైపెచ్చు, అమెరికా -భారత్‌ల మధ్య గత దశాబ్దకాలంగా బలపడిన మైత్రీబంధం కూడా చైనీయులకు కంటిమీద నిద్రలేకుండా చేస్తోంది. బ్రహ్మపుత్రపై తాను నిర్మించదలచిన ప్రాజెక్టు వల్ల భారత్, బంగ్లాదేశ్‌లకు ఎలాంటి ప్రమాదమూ ఉండదని చైనా నమ్మబలుకుతున్నా మేకవన్నె పులిలాంటి ఆ దేశం మాటలు విశ్వసించలేనివి. అంతర్జాతీయ మద్దతును కూడగట్టి, ఒత్తిడి పెంచడం ద్వారా చైనా నిర్మించ తలపెట్టిన బ్రహ్మపుత్ర ప్రాజెక్టును నిలువరించాలి.

# ఆరు గ్యారెంటీలు అడిగితే అక్రమ అరెస్టులా?

కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల గురించి ఏం మాట్లాడినా కేసులే పెడుతున్నారని మండిపడ్డారు. అయినా కేసులకు తాము భయపడేది లేదని, గట్టిగా నిలబడతామని స్పష్టం చేశారు.దేశంలో ఏం జరుగుతుందో అందరికీ తెలుసునని, కెసిఆర్‌ను ఎదుర్కోలేక కెటిఆర్‌పై, తనపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. అయినా భయపడేది లేదని, తాను, కెటిఆర్ ఏ తప్పూ చేయలేదని, తమపై ఎలాంటి కేసులు పెట్టినా, ఇంకా ఎవరి మీద అయినా అక్రమ కేసులు బనాయించినా.. నిప్పుకణికల్లాగా బయటకు వస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలతో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతు రుణమాఫీ, రైతుబంధు పథకాలు ఇందిరమ్మ ఇళ్లు పేరిట ప్రభుత్వం కాలయాపన చేస్తోందరని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 57 మంది పిల్లలు గురుకులాల్లో చనిపోయారని, అయినా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ, విద్యార్థులు అందరినీ కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని విమర్శించారు. తెలంగాణ తల్లి కొత్త విగ్రహంకాంగ్రెస్ చెయ్యి గుర్తు తల్లి అని, కానీ తెలంగాణ తల్లి కాదని వ్యాఖ్యానించారు. తెలంగాణపై, కెసిఆర్ ద్వేషభావాన్ని పెంచుకొని కాంగ్రెస్ పాలన సాగుతున్నదని మండిపడ్డారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘన విజయం మోగించాలని, ఇందుకు నాయకులు, కార్యకర్తలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఫ్రెండ్లీ పోలీసింగ్.. రాష్ట్రంలో కాంగ్రెస్ ఫ్రెండ్లీ పోలీసుల రాజ్యం నడుస్తోందని కవిత దుయ్యబట్టారు. ఒక పోలీసు అధికారిపై చేయిచేసుకున్న స్థానిక నాయకుడిపై ఎలాంటి కేసులు, అరెస్టులు లేకుండా ఉన్నాయని విమర్శించారు. గతంలో బిఆర్ఎస్ హయాంలో ఫ్రెండ్లీ పోలీసులు అంటే ప్రజలతో మమేకమై ఉండేవారమని, కానీ ప్రస్తుతం కాంగ్రెస్‌తో పోలీసులు మమేకమై ఉన్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎంఎల్ఎ బిగాల గణేష్ గుప్తా, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి, బాల్కొండ ఎంఎల్ఎ వేముల ప్రశాంత్‌రెడ్డి, నిజామాబాద్ రూరల్ మాజీ ఎంఎల్ఎ బాజిరెడ్డి గోవర్ధన్, రాజ్యసభ సభ్యుడు సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోదసిలో ఉపగ్రహాల డాకింగ్‌ను ప్రదర్శించనున్న ఇస్రో

టెక్నాలజీ శాఖ మంత్రి జితేంద్ర సింగ్ ప్రకటించారు. భారత భావి అంతరిక్ష అన్వేషణ పథకాలకు స్పేడెక్స్ మిషన్ ఒక పునాది కావచ్చునని భావిస్తున్నారు. చంద్రగ్రహం నుంచి భూమికి శిలలు, మృత్తిక తీసుకురావడం, ప్రతిపాదిత భారతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రగ్రహం ఉపరితలంపైకి ఒక వ్యోమగామిని దించడం మొదలైనవి ఆ పథకాల్లో ఉన్నాయి. ఇంత వరకు అమెరికా, రష్యా, చైనా మాత్రమే రోదసి డాకింగ్ టెక్నాలజీల్లో సత్తా చాటాయి.

# ఛాంపియన్ హంపి

పురుషుల విభాగంలో రష్యాకు చెందిన వొలొదర్ అర్టురోవిచ్ ముర్జిన్ ఈ టైటిల్ గెలిచాడు. 18 సంవత్సరాల వయస్సులోనే ఈ టైటిల్‌ను అందుకున్న రెండో గ్రాండ్ మాస్టర్‌గా ఫోట్ సాధించాడు. ఇదివరకు నొబిర్‌బెక్ అబ్దుసట్టొరొవ్ 17 సంవత్సరాల వయస్సులో ర్యాపిడ్ ఛెస్ టైటిల్ నెగ్గాడు.

# 'మన్ కీ బాత్'లో అక్కినేనిని గుర్తు చేసుకున్న మోడీ

తాజా ఎపిసోడ్‌లో మోడీ చలనచిత్ర పరిశ్రమ గురించి మాట్లాడారు. భారతీయ చలనచిత్ర రంగం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని మోడీ చెప్పారు. వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్‌ను తొలిసారిగా మన దేశంలో నిర్వహించనున్నట్లు ప్రధాని తెలియజేశారు. ఇందులో మీడియా, వినోద పరిశ్రమకు చెందిన ప్రపంచ దేశాల దిగ్గజాలు పాల్గొంటారని మోడీ తెలిపారు. ప్రధాని తన ప్రసంగంలో తెలుగు సహా పలు భాషలకు చెందిన సినీ రంగ ప్రముఖుల పేర్లను ప్రస్తావించారు. బాలీవుడ్ దర్శకుడు తపన్ సిన్హా సినిమాలు సమాజానికి కొత్త బాటలు వేశాయని ఆయన చెప్పారు. రాజ్ కపూర్ తన సినిమాల ద్వారా భారత్‌లని సున్నితమైన అంశాలను ప్రపంచానికి పరిచయం చేశారని మోడీ శ్లాఘించారు.

# థియేటర్‌కు అన్ని అనుమతులు ఉన్నాయి

దీనికి స్పందించిన యాజమాన్యం తన న్యాయవాదుల ద్వారా ఆరు పేజీల ఉత్తరం పంపించారు. సంధ్య థియేటర్‌కు అన్ని అనుమతులు ఉన్నాయని, తెలంగాణ పోలీసులు ఇచ్చిన నోటీసులకు థియేటర్ యాజమాన్యం సమాధానం పంపింది. గత 45 ఏళ్లుగా థియేటర్ రన్ చేస్తున్నామని, గతంలో ఎప్పుడు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదని పేర్కొన్నారు. డిసెంబర్ 4న పుష్ప-2 ప్రీమియర్ షోకు 80 మంది థియేటర్ సిబ్బంది విధుల్లో ఉన్నారని పేర్కొన్నారు. డిసెంబర్ 4, 5న థియేటర్ నిర్వహణను మైత్రీ మూవీ మేకర్స్ తీసుకుందని తెలిపారు. సినిమాల విడుదల సందర్భంగా గతంలోనూ సినిమా హీరోలు థియేటర్‌కు వచ్చారని తెలిపారు. సంధ్య థియేటర్‌లో కార్లు, బైక్‌లకు ప్రత్యేకంగా పార్కింగ్ సదుపాయం ఉందని తెలిపారు. ఈ మేరకు 6 పేజీల లేఖను సంధ్య థియేటర్ యాజమాన్యం పోలీసులకు పంపింది. బాధిత కుటుంబానికి ఇప్పటికే మైత్రీ మూవీ మేకర్స్ రూ.50లక్షలు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రూ.25లక్షలు సాయం అందించారు.

# మాజీ ప్రధాని మన్మోహన్‌కు నివాళులర్పించిన నాయకులు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 29:** కమాన్ పూర్ మండల కేంద్రంలోనీ బస్టాండ్ వద్ద మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మంత్రి కి కమాన్ పూర్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి ఆధ్వర్యంలో ఆదివారం నివాళు లర్పించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూంపెల్లి రాజయ్య, సయ్యద్ ఇక్బాల్, అబ్దుల్ రఫీక్,ఎండీ ముస్తక్, దాసరి గట్టయ్య, గడప కృష్ణమూర్తి, నగునూరి నర్సయ్య, మల్యాల మహేష్, మంథని రామస్వామి, సుతారి రాజేందర్,జంగపెల్లి శ్రీనివాస్, గర్రెపల్లి వెంకన్న, బంగారి గట్టయ్య, అలీ సత్తయ్య,



నజీబ్, మట్ట నర్సయ్య, గోడిసేలా స్వామి, బుర్ర సత్యం, జంగపెల్లి ఎల్లయ్య, చిప్పకుర్తి కనుకయ్య, మల్యాల చిన్న తిరుపతి, కొమ్ము సమ్మయ్య, చాట్ల రాజమల్లు, ఎనగంటి గోపాల్ రావు, చాట్ల గట్టయ్య, దయ్యాల సురేష్, షేమ్రాట్, దేవునిరి చెంద్రమోగిలి, దాసరి రామస్వామి, గోపాగోని కుమార్, చిప్పకుర్తి సత్యనారాయణ, మట్ట నర్సయ్య, చించు శ్రీనివాస్, నెలకంటి కుమార్, టెక్కం వెంకటేష్, కలవాలా సతీష్, గొట్టే మల్లేష్, ఇరుగురాల నర్సింగం, రానవేణి రమేష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టా అందుకున్న పల్లె క్రాంతి రాజు...

**కరీంనగర్ టౌన్, డిసెంబర్29(ది క్రైమ్ న్యూస్):** శాతవాహన విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల సహాయ ఆచార్యులు పల్లె క్రాంతి రాజు కు హైదరాబాదు లోని జెఎన్టీయూ ఆచార్యులు జి కృష్ణ మోహన్ పర్య వేక్షణలో "ఎఫెక్ట్ ఆఫ్ మొమోర్డీకా చారన్షియా ఆన్ ఫార్మకొకైనెటిక్స్ అండ్ ఫార్మాకోడైనమిక్స్ ఆఫ్ ఓరల్ హైపో గ్లైసిమిక్ డ్రగ్స్ ఇన్ డయాబెటిక్ ర్యాట్స్" అనే అంశం పై పరిశోధనకు గాను డాక్టరేట్ పట్టా లభించింది. బహిరంగ మౌఖిక పరీక్షకు ఎక్స్టర్నల్ ఎక్జామినర్ గా కాకతీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు వై నర్సింహా రెడ్డి హాజరై పరిశోధన సిద్దాంత గ్రంథం పై విస్తృతమైన ప్రశ్నలు లేవనెత్తారు. అభ్యర్థి క్రాంతి రాజు అన్నీ ప్రశ్నలకు ప్రయోగాత్మకమైన ఉదాహరణలతో సమాధానాలు ఇచ్చారు. ఈ పరిశోధన మధుమేహ వ్యాధిగ్రస్తుల చికిత్సలో ఎంతగానో తోడ్పడుతుందని మౌఖిక పరీక్షకు హాజరైన ఆచార్యులు సంతృప్తిని వ్యక్తం చేస్తి పీహెచ్డీ డిగ్రీ ప్రధానానికి ఆమోదం తెలిపారు. ఈ బహిరంగ పరీక్షలో జెఎన్టీయూ ఆచార్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. పీహెచ్డీ డిగ్రీ పొందిన క్రాంతి రాజును శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య యు ఉమేశ్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య యం వరప్రసాద్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వై కిషోర్, ఫార్మసీ ప్రిన్సిపల్ డా కె శ్రీశైలం మరియు విశ్వవిద్యాలయ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. క్రాంతి రాజు గత 11 సంవత్సరాలు గా శాతవాహన విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాలలో సహాయ ఆచార్యుడిగా పనిచేస్తూ విద్యార్థులకు పలు పోటీ పరీక్షలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. ఆయన గతంలో చేసిన డయాబెటిస్ పరిశోధనకు గాను ఒక పేటెంట్ కూడా లభించింది. ఆయన ప్రస్తుతం జాతీయ ఫార్మసీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర శాఖకు కార్యనిర్వాహక సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. క్రాంతి రాజు సుల్తానాబాద్ మండలం లోని రైతు కుటుంబం నుండి వచ్చారు.



# సుప్రీంకోర్టు తీర్పును స్వీకరించి అన్నదమ్ముల్లా కలిసుండాలి

## • మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్

**మానకొండూర్(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలకేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ర్యాలీలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ....బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగానికి అనుగుణంగా 59 కులాల వారికి న్యాయం జరిగే విధంగా సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేస్తానని తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మాల,మాదిగలు తీర్పుకు సహకరించి అన్నదమ్ముల్లా కలిసుండాలని, చదువుకున్న యువకులు ఐక్యంగా ఉండి ప్రైవేట్‌లో రిజర్వేషన్ కోసం పోరాడాలని మందకృష్ణ మాదికకు మద్దతు తెలుపుతూ సుప్రీంకోర్టు తీర్పు అమలు అయ్యేంతవరకు పోరాడుతూ ఎల్లవేళలా మాదిగలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొండ్ర సంపత్, జెరిపోతుల



సునీల్, సింగిల్ విండో మాజీ చైర్మన్ జీడి శ్యాంసుందర్, తాజుద్దీన్, పాషా, ఆరేపల్లి సుమన్, మోదుంపల్లి బాబు, కొండ్ర శంకర్, గసికంటి సంపత్, మోదంపల్లి సాగర్, వాసాల సాయి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# చీమలకుంటపల్లిలో ఎంఆర్పిఎస్ నూతన కమిటీ ఎన్నిక

**గన్నేరువరం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం చీమలకుంటపల్లిలో ఎంఆర్పిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షులుగా బామండ్ల చందు ఉపాధ్యక్షులుగా భామండ్ల రాజయ్య, భామండ్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా బామండ్ల మహేందర్, కార్యదర్శిగా భామండ్ల మల్లేశం సంయుక్త కార్యదర్శులుగా భామండ్ల భూమయ్య,బామండ్ల రామ్ నరేష్, ప్రచార కార్యదర్శులుగా బామండ్ల కనకయ్య,భామండ్ల మల్లేశం కార్యవర్గ సభ్యులు భామండ్ల ఆంజనేయులు, అనిల్, రమేష్, తిరుపతి, రమేష్, నరసయ్య, మల్లయ్య, శేఖర్, బాలయ్య, శీను, సుదర్శన్, అజయ్, వంశీలను ఎన్నుకుని నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు రేపాక బాబు మాట్లాడుతూ....... మందకృష్ణ పిలుపునిచ్చారు మేరకు ఏబిసిడి వర్గీకరణ సాధించేంత వరకు లక్ష డబ్బులు వేయి గొంతుల కార్యక్రమాన్ని మాదిగలందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మండల ఉపాధ్యక్షులు జక్కనపెల్లి రాజ్ కుమార్, కల్లెపల్లి సురేష్, గౌరవ అధ్యక్షుడు భామండ్ల రవీందర్, సలహాదారు బామండ్ల మొండయ్య తదితరులు పాల్గొన్నారు.



# యూత్ అధ్యక్షునికి పరామర్శ



**పెగడపల్లి, డిసెంబర్,29 ( ది క్రైమ్ న్యూస్):** యూత్ అధ్యక్షుడు తీగల వేణు గౌడ్ కుటుంబాన్ని ఆదివారం రోజున బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పరామర్శించారు. పెగడపల్లి మండలంలోని నంచర్ల గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు తీగల వేణు గౌడ్ తండ్రి తీగల పోశయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, వేణుగోపాల్, బండి వెంకన్న, నరేందర్ రెడ్డి, నాగుల రాజశేఖర్ గౌడ్, తిరుపతి, శ్రీనివాస్, రామ్, మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శనివారం జరిగే ఇందిరా పార్క్ సభను విజయవంతం చెయ్యాలి

## - ఎమ్మెల్సీ కవిత



**కరీంనగర్ టౌన్,డిసెంబర్29(ది క్రైమ్ న్యూస్):** ఎమ్మెల్సీ కవితను మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, బిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తేజ్ దీప్ రెడ్డి లు కలిసినారు. నిజామాబాద్ పర్యటన విచ్చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ జనవరి మూడవ తారీకు నాడు సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద బిసి కులాలలో బిసి కుల సంఘాల నాయకులతో సభ ను ఎర్పాటు చేయడం జరిగిందని ఆ సభ ను బిసిలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంత చెయ్యాలని కవిత పిలుపును ఇవ్వడం జరిగింది.

# గ్రామసభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలి

## - రాయికంటి శ్రీనివాస్

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** వ్యవసాయ కూలీల భరోసాకు లబ్దిదారులను ఎంపిక చేయబోతున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం స్పందించి వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామసభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు రూపకల్పనను చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయికంటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ఉపాధి హామీకి కొత్త జాబ్ కార్డులు ఇవ్వకపోగా కార్డులో కుటుంబ సభ్యులను అదనంగా చేర్చాలని దరఖాస్తులు పెట్టినా అధికారులు పట్టించుకోలేదని, ఒంటరి మహిళలు, ముసలివారిని పనికిరానివ్వకుండా అధికారులు అడ్డుకున్న ఘటనలున్నాయని, బ్యాంకు అకౌంటు లింకు పేరుతో ఆధార్ కార్డు లింకులేని వారికి జాబ్ కార్డును రద్దు చేడమే కాక ఇంటర్నెట్ సపోర్టు చేయని ప్రదేశంలో కూలీలకు హాజరు లేని రికార్డులు తయారుచేస్తూ లబ్ధిదారులను వేధించాలన్న ప్రభుత్వ ఆలోచన సరైంది కాదని,జాబ్ కార్డు ఉన్నవారితో పాటు కూలి పని చేసుకునే పేదలందరినీ అర్హులుగా ఎంపిక చేసేందుకు తక్షణమే వ్యవసాయ కార్మిక సంఘాలు,ఎన్జీవో సంఘాలతో ప్రభుత్వం సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవాలని కోరుతున్నట్లు రాయికంటి శ్రీనివాస్ తెలిపారు.



# గుడి నిర్మాణ దాతకు సన్మానం



**ముత్తారం.డిసెంబర్.29.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి గ్రామ శ్రీ సీతారామ దేవాలయానికి కొత్తపల్లి మధుకర్ గౌడ్ 1.11.116 రూపాయలు ఆలయ నిర్మాణం కోసం విరాళం ఇవ్వగా కమిటీ సభ్యులు పూలమాల వేసి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పెట్టెం నారాయణ,తీర్థాల స్వామి,తీర్థాల మల్లయ్య,అల్లం లక్ష్మి రాజం,పెట్టెం లింగయ్య, జంభోజు రమణయ్య, బగ్గని కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ధరల నిర్ణయాధికారంతోనే సాగు బాగు

మానవుని జీవన విధానం వ్యవసాయంతో ముడిపడి ఉన్నది. మానవుడి నాగరిక జీవితానికి వ్యవసాయమే మూలాధారం. సింధు లోయ నాగరికత నుంచే మన దేశంలో వ్యవసాయం ప్రధాన జీవన ఆధారంగా ఉండేది. ఆ కాలంలో అన్నదాతలు సిరిసంపదలతో వర్ధిల్లేవారు. ఆధునిక భారతదేశంలో వ్యవసాయ రంగంలో సాంకేతికత అభివృద్ధి వల్ల పెనుమార్పులు సంభవించాయి. వ్యవసాయ రంగం దేశ ప్రగతికి ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడుతున్నది. అందువల్లే వ్యవసాయ రంగాన్ని దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా పరిగణిస్తారు. దేశాన్ని కాపాడుకోవడంలో రైతు కీలక పాత్ర పోషిస్తున్నాడు. అది స్వతంత్ర పోరాటమైనా, కరువుకాటకాలైనా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా అన్ని తానై ముందుండి దేశ ప్రజలను రక్షించడంలో రైతుల పాత్ర వెలకట్టలేనిది. నిత్యం శ్రమిస్తూ దేశ ప్రజలకు అన్నం పెట్టడంలో రైతుకు సాటి ఎవ్వరూ లేరు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి ఇంచుమించు 50.82 మిలియన్ టన్నులు ఉండగా.. రైతుల నిరంతర శ్రమ వల్ల 2023-24 నాటికి 332.32 మిలియన్ టన్నులకు చేరుకున్నది. మన దేశంలో సుమారుగా 80.54 కోట్ల మంది ఉచితంగా ఆహార ధాన్యాలను పొందుతున్నారంటే వారి కృషి ఫలితమే. సంవత్సర తలసరి నికర ఆహార ధాన్యాల లభ్యత 1950లో 144.1 కిలోగ్రాములు కాగా.. 2023 నాటికి అది 207.6 కిలోగ్రాములకు చేరింది. అంటే దినసరి తలసరి నికర ఆహార ధాన్యాల లభ్యత 568.8 గ్రాములు. ఈ విధంగా కర్షకులు దేశ ప్రజలకు ఆహార భద్రత కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. కానీ, వారు మాత్రం సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. పంట విత్తిన సమయం నుంచి కోతకోసి అమ్మే వరకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక హెక్టార్ విస్తీర్ణంలో వరి సాగుకు కౌలు, కుటుంబ శ్రమ కలుపుకొని సుమారు రూ.లక్ష పెట్టుబడి అవుతున్నది. అందులో అధికంగా కూలీలకు (22.1%), ఎరువులకు (20.8%), విత్తనాలకు (11.5%), మందులకు (8.3%) ఖర్చవుతుంది. దేశ వ్యవసాయ కూలీ సగటు రోజువారీ వేతనం రూ.361.52 (2022-23 గణాంకాలు). నమ్మలేని నిజం ఏమిటంటే మన దేశంలో వ్యవసాయ కూలీ ఆదాయం కంటే రైతు ఆదాయం తక్కువ. వ్యవసాయ ఖర్చులు పెరగడం అన్నదాతలకు ప్రధాన సమస్యగా మారింది. ఉదాహరణకు ఒక హెక్టార్ విస్తీర్ణంలో వరి సాగుకు కౌలు, కుటుంబ శ్రమ కలుపుకొని సుమారు రూ.లక్ష ఖర్చు అవుతున్నది. అందులో అధికంగా కూలీలకు (22.1%), ఎరువులకు (20.8%), విత్తనాలకు (11.5%), మందులకు (8.3%) ఖర్చవుతుంది. వ్యవసాయ కూలీ సగటు రోజువారీ వేతనం రూ.361.52 (2022-23 గణాంకాలు). నమ్మలేని నిజం ఏమిటంటే మన దేశంలో వ్యవసాయ కూలీ ఆదాయం కంటే రైతు ఆదాయం తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2019లో వ్యవసాయ కుటుంబ సగటు నెలసరి ఆదాయం రూ.10,218 మాత్రమే. మన దేశంలోని 50.2 శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పుల్లో చిక్కుకున్నాయి. అందులోనూ 82.9 శాతం చిన్న, సన్నకారు రైతుల కుటుంబాలే కావడం గమనార్హం. దేశంలో రైతుల సగటు అప్పు రూ.7,412. అదేవిధంగా రెండు తెలుగు రాష్ట్రాల వ్యవసాయ కుటుంబాలు దేశంలోనే అత్యధిక శాతం అప్పుల బారినపడ్డాయని అధికారిక లెక్కలు చెప్తున్నాయి. రైతుల అప్పుల్లో 69.9 శాతం సంస్థాగత రుణాలు కాగా.. మిగతా 30 శాతం రుణాలు వడ్డీ వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు, భూస్వాములు, చిట్ ఫండ్ కంపెనీలు ఇచ్చినవే. పెట్టుబడికి డబ్బులు లేక, సంస్థాగత రుణాలు సమయానికి అందకపోవడంతో వడ్డీ వ్యాపారుల నుంచి అధిక వడ్డీకి రుణాలు తీసుకొని అప్పుల పాలవుతున్నారు. అప్పుల భారం తట్టుకోలేక చివరికి ఆత్మహత్య చేసుకుంటున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం.. 2022లో సుమారు 11,290 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. దేశ రైతాంగాన్ని అనేక సమస్యలు పట్టిపీడిస్తున్న తరుణంలో వాటిని అధిగమించి అన్నదాతల ఆదాయం పెంచాలంటే వ్యవసాయ రంగంలో నూతన సంస్కరణలు, సాకేతికత వినియోగం తక్షణావసరం. సాగు ఖర్చులు, పంట కోనుగోలు, గిట్టుబాటు ధర, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, నిల్వ, మార్కెటింగ్ వ్యవస్థ లాంటి అనేక అంశాల మీద సమగ్ర సంస్కరణలు తీసుకురావాలి. ప్రత్యేకించి, స్థానిక సమస్యలకు అనుగుణంగా వ్యవసాయ సంస్కరణలు ఉండాలి. ముఖ్యంగా పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలి. ఒకవేళ పంటను ప్రైవేట్ వ్యాపారులు, దళారులు కొన్నప్పుడు తప్పనిసరిగా ఆ ధరలు, కనీస మద్దతు ధర కంటే అధికంగా ఉండేటట్టు చట్టాలను తీసుకురావాలి. విత్తనాల కొనుగోలుకు రైతులు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు. ప్రభుత్వ సంస్థల నుంచి రైతులకు సమయానికి, సరిపడా విత్తనాలు లభించడం లేదు. 2023లో 464.14 లక్షల క్వింటాళ్ల విత్తనాలు రైతులకు అవసరం ఉండగా, ప్రభుత్వ సంస్థల నుంచి 133.84 లక్షల క్వింటాళ్లు, ప్రైవేట్ వ్యాపారుల నుంచి 380.41 లక్షల క్వింటాలు కొనుగోలు చేయాల్సి వచ్చింది. రైతులకు సరిపడా విత్తనాలను అందించేందుకు ప్రభుత్వ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో మరిన్ని విత్తన ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. అదేవిధంగా, నేల సారవంతం చేసేందుకు, చీడపీడల నివారణకు అధికంగా ఖర్చు చేయాల్సి వస్తున్నది. ఈ రకమైన ఖర్చులను తగ్గించేందుకు ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలి. అందులో భాగంగా సమగ్ర సస్యరక్షణ, పోషక నిర్వహణ కిట్లను అందజేయడం ద్వారా ఖర్చులను కొంతమేరకు తగ్గించవచ్చు. అంతేకాకుండా, వ్యవసాయ కూలీల ఖర్చును తగ్గించడానికి యంత్రాల వినియోగాన్ని ప్రోత్సహించాలి. అందుకు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు ముందుకు రావాలి. తక్కువ ధరలకు యంత్రాలను అందుబాటులోకి తేవాలి. సంప్రదాయ వ్యవసాయంలోని మెలకువలు, నైపుణ్యాలను కొనసాగిస్తూనే.. సాంకేతిక పరిజ్ఞానాన్ని పంటల సాగుకు ఉపయోగించడం వల్ల వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించవచ్చు. ఆధునిక డిజటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి సేద్యంలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. వ్యవసాయ డిజిటలీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌తో రానున్న దశాబ్దాల్లో దేశ వ్యవసాయ రంగం నూతన రూపం సంతరించుకోబోతున్నది. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌లోని అగ్రిస్టాక్ దేశ వ్యవసాయానికి సంబంధించిన బృహత్తర సమాచార నిధిగా మారబోతున్నది. అగ్రిస్టాక్ ద్వారా సేకరించిన సమాచారం డిజిటల్ వ్యసాయానికి పునాది కాబోతున్నది. కృత్రిమమేధ, మెషిన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింకింగ్ లాంటి అనేక సాంకేతిక విధానాలను సాగుకు సంబంధించిన నిర్ణయాలను తీసుకోవడానికి, అవరోధాలను పసిగట్టి నివారించడానికి ఉపయోగించవచ్చు. స్మార్ట్ ఫార్మింగ్‌లో భాగంగా వివిధ అప్లికేషన్లను ఉపయోగించి ఉచితంగా విత్తన రకాలను ఎంచుకోవడం, నేలల రకాలకు అనుగుణంగా ఎరువుల వాడకం, తెగుళ్లను, పురుగులను గుర్తించడం, సరైన మందులను పిచికారీ చేయడం, వాతావరణంలోని మార్పులను తెలుసుకోవడం, దిగుబడులను అంచనా వేసి మార్కెట్లోని ధరల హెచ్చుతగ్గులను తెలుసుకోవచ్చు. అందుకు రైతులకు డిజిటల్ పరిజ్ఞానం చాలా అవసరం. కాబట్టి, దేశంలోని అన్నదాతలకు అందుకు అవసరమైన శిక్షణ ఇచ్చి కనీస అవగాహన కల్పించాలి. ఆధునిక భారతదేశం సాంకేతికత పరంగా అభివృద్ధి సాధించినప్పటికీ, రైతాంగం స్థితిగతులను మార్చే విషయంలో అది ఏ మాత్రం ఉపయోగపడటం లేదు. వ్యవసాయ రంగంలో సాంకేతికతను కొంతవరకు ఉపయోగిస్తున్నప్ప టికీ ఆశించిన ఫలితాలు మాత్రం రావడం లేదు. రైతులు లాభపడాలంటే సాగుకు సాంకేతికత తోడవ్వాలి. అంతేకాదు, కర్షకుల చిరకాల స్వప్నమైన పండించిన పంటకు ధరలు తామే నిర్ణయించుకునే స్థితి వస్తేనే వ్యవసాయం సస్యశామలమై అన్నదాతల ఆదాయం పెరుగుతుంది. దేశం సుభిక్షంగా వర్ధిల్లుతుంది.

## నిరుద్యోగుల సమస్యలపై నోరు మెదపరేం?



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే విద్యారంగం భ్రష్టుపట్టిపోయింది. గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు కలుషితాహారం తిని ప్రాణాలు కోల్పోతున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో గురుకులాల్లో సీటు రావటాన్ని గొప్పగా భావించిన తల్లిదండ్రులు ఇప్పుడు మాత్రం వాటి పేరు ఎత్తితేనే భయపడతున్నారు. రాష్ట్రంలో ఏదో ఒకచోట కలుషితాహారం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురవటం పరిపాటిగా మారింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాణ్యమైన విద్య అందించటం వల్ల గురుకులాల విద్యార్థులు జాతీయ స్థాయి పరీక్షా పోటీల్లో విజయం సాధించారు. ఆ స్ఫూర్తిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా దెబ్బతీసింది. బడ్జెట్ కేటాయింపుల్లో మిగతా రాష్ట్రాలు విద్యారంగానికి సగటున 14.8 శాతం నిధులు కేటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందులో సగం అంటే 7.6 శాతం మాత్రమే కేటాయించింది. బలమైన జాతిని నిర్మించటానికి నేటి విద్యార్థులే ముఖ్యమన్న విషయాన్ని ఈ ప్రభుత్వం మర్చిపోయింది. అధికారంలోకి వస్తే ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలిస్తామన్న రేవంత్ రెడ్డి%ూ% ఇప్పటివరకు గత ప్రభుత్వంలో వచ్చిన నోటిఫికేషన్లకు నియామక పత్రాలు ఇవ్వటానికే పరిమితమయ్యారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 2 లక్షల నియామకాలు పూర్తి చేస్తామన్న ఆయన ఇప్పుడు మాత్రం 30 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్లు విడుదల చేశారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ లాంటి వారిని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ గల్లీల్లో తిప్పి మరీ ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు ప్రస్తుతం నియామకాల మీద నోరు మెదపట్లేదు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు భృతి ఇస్తామన్న కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని హామీలు కాగితాల మీదే మిగిలిపోయాయి. తెలంగాణ డిగ్రీ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఇవ్వాల్సిన రూ.5,900 కోట్ల బకాయిలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నాణ్యమైన విద్యను విద్యార్థులు అందుకోలేకపోతున్నారు. ఈ సంవత్సర కాలంలో చాలా కాలేజీలు మూతపడటం రాష్ట్రంలోని విద్యారంగం దుస్థితికి నిదర్శనం. గత పదేండ్లలో తెలంగాణలో విద్యాసంస్థల సంఖ్య భారీగా పెరగగా.. ఈ ఒక్క ఏడాదిలోనే అనేక ఫార్మా, డిగ్రీ, ఇంజినీరింగ్ కాలేజీలు మూతపడ్డాయి. వాటికి రావాల్సిన బకాయిలను విడుదల చేయటంలో రేవంత్ ప్రభుత్వం చేస్తున్న తాత్సారమే దీనికి కారణం. జాతీయ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్‌లో తెలంగాణ నుంచి ఏ ఒక్క ప్రభుత్వ విశ్వవిద్యాలయం కూడా టాప్- 100లో స్థానం పొందలేకపోయింది. విద్యాసంస్థల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఇక సర్వశిక్షా అభియాన్ కింద పనిచేస్తున్న సిబ్బంది కూడా సమ్మె బాటపట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు మెస్ ఫీజులను విడుదల చేయటానికి కూడా రేవంత్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నది. సుమారు 13 లక్షల మంది విద్యార్థులు తమకు రావాల్సిన స్కాలర్‌షిప్ కోసం ఎదురుచూస్తున్నారు. అధికారపేక్షతో అలవికాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అత్యంత కీలకమైన విద్యా శాఖను భ్రష్టుపట్టిస్తున్నది. ఇప్పటి వరకు విద్యా శాఖ మంత్రిని నియమించకుండా ముఖ్యమంత్రి తన దగ్గరే ఆ శాఖను ఉంచుకోవటం సరికాదు. ఇప్పటికైనా సమర్థులకు ఆ శాఖను కేటాయించి విద్యా రంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను తిరిగి అమల్లోకి తీసుకువస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. పెండింగ్ డీఏలను విడుదల చేయాల్సి ఉన్నా పట్టించుకోవట్లేదు. ఉద్యోగులు 51 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్ కోసం ఎదురుచూస్తున్నారు. హెల్త్‌కార్డులు, బీమా సౌకర్యాలు సరిగా అందట్లేదు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నా ఈ ప్రభుత్వం ఏ మాత్రం కనికరం చూపించట్లేదు. గత ప్రభుత్వంపై నిరాధర ఆరోపణలు చేసి పదవులు పొందిన నాయకులు ఇప్పుడు విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై నోరు మెదపట్లేదు. ఇప్పటికైనా తెలంగాణ బుద్ధిజీవులు, విద్యావేత్తలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ప్రశ్నించాల్సిన అవసరం ఉన్నది.

## ఇంకా వదలని సమైక్య బానిసత్వం


రేవంత్‌రెడ్డి రాజకీయ ఎదుగుదల తెలుగుదేశం పార్టీతోనే ప్రారంభమైంది. 2007 నుంచి పదేండ్ల పాటు ఆయన అదే పార్టీలో కొనసాగుతూ వివిధ పదవులు చేపట్టారు. తెలంగాణ వచ్చాక 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆయన టీడీపీ తరఫున కొడంగల్‌లో నిలబడి గెలిచారు. అసెంబ్లీలో అదే పార్టీకి ఫ్లోర్ లీడర్‌గా ఉన్నారు. తెలంగాణలో కొత్తగా ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని 2015 మే నెలలో కూలదోసేందుకు ఎమ్మెల్సీ కొనుగోలు అభియోగంపై ఆయన అరెస్టు అయ్యారు. ఇదంతా చంద్రబాబు డైరెక్షన్‌లో జరిగిందనడానికి ఆడియో సాక్ష్యాలు దొరికాయి. అప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్య సంబంధాలు బాగా లేవు. ఈ కేసు నేపథ్యంలో ఇద్దరు ఒకే పార్టీలో ఉంటే క్షేమం కాదని చంద్రబాబు ఆలోచించి రేవంత్‌ను కాంగ్రెస్‌లోకి పంపారు. రేవంత్, చంద్రబాబుల మధ్య ఉన్న గురుశిష్యుల బంధం వారి వ్యక్తిగతానికే పరిమితం కావాలి. అంతేతప్ప, రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించకూడదు. అయితే రెండు తెలుగు రాష్ట్రాలు తన చేతిలోనే ఉన్నాయన్నట్టు చంద్రబాబు సరళి కనిపిస్తున్నది. జూలై 6న పూలే భవన్‌కు వచ్చిన బాబుకు దక్కిన స్వాగతం చూస్తే.. ఓ ప్రైవేటు కంపెనీ బాస్ సందర్శనకు వస్తే ఉద్యోగులంతా వినమ్రతను ప్రదర్శించినట్టుంది. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం మామూలు విషయమే. అదీ మరో పార్టీకి చెందినవారైతే సాధారణంగా పట్టించుకోరు. రాష్ట్ర పునర్విభజన చట్టం, 2014లో మిగిలిపోయిన అంశాల గురించి చర్చించేందుకేనని చంద్రబాబు చెప్పి మరీ హైదరాబాద్‌కు వచ్చారు. నిజానికి, ఆ అంశాల గురించి తేల్చుకునేందుకు రెండు రాష్ట్రాల అధికారులు చాలు. మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన చంద్రబాబు తొలిసారిగా జూలై 5న హైదరాబాద్‌కు వచ్చారు. బేగంపేట్ ఎయిర్‌పోర్ట్ నుంచి ర్యాలీ, గజమాల, టీడీపీ వర్గాల హంగామా తెలంగాణ ప్రజలను ఆశ్చర్యపరిచింది. హైదరాబాద్ వీధుల్లో మళ్లీ 'జై టీడీపీ, జై జై బాబు' నినాదాలు ఏమిటని స్థానికులు విసుక్కున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిని కలవడానికి వస్తే మామూలుగానే వచ్చిపోవచ్చు. కానీ, 'శిష్యుని పాలనలో తెలంగాణలో తన లెవల్ చూడండి' అన్నట్టు విపక్షాలకు, తెలంగాణవాదులకు సవాలు విసిరినట్టుగా ఆయన ధోరణి కనబడింది. తెలంగాణపై చంద్రబాబు పెత్తనాన్ని రుజువు చేసే సంఘటన మరొకటి ఈ నెల 20న జరిగింది. హైదరాబాద్ ఓఆర్ఆర్ వద్ద వంద అడుగుల ఎన్టీ రామారావు విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు సీఎం రేవంత్ అనుమతి ఇచ్చినట్టు పత్రికల్లో వచ్చింది. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని నెలకొల్పాలని ఎన్టీఆర్ నాలెడ్జి సెంటర్ భావించింది. అందులో తప్పేం లేదు. అయితే, ఆ విగ్రహాన్ని తెలంగాణలో ఏర్పాటు చేయడమే మింగుడుపడని విషయం. ఎన్టీఆర్ లిటరరీ కమిటీ, ఆయన కుమారుడు మోహనకృష్ణ, మంత్రి తుమ్మల తదితరులు సీఎంను కలిసి స్థలం కావాలని కోరగా.. అందుకు రేవంత్ అంగీకరించారు. ముఖ్యమంత్రి స్థానంలో రేవంత్ కాకుండా మరెవరున్నా ఇందుకు ఒప్పుకొనేవారు కాదు. ఈ నిర్ణయం తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధం. చంద్రబాబు పంపారు, రేవంత్ జీ హుజూర్ అన్నారు అన్నట్టు ఉంది ఈ తతంగమంతా. అసలు తెలంగాణతో ఎన్టీఆర్‌కు సంబంధమేంటి? ఆయన విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం ఎందుకు ఇవ్వాలి? రాష్ట్రం ఒక వ్యక్తిది కాదు. ఈ విషయంలో మిగతా మంత్రులు, కాంగ్రెస్ పార్టీ పెద్దల అభిప్రాయమేమిటి? అనేది బహిరంగ చర్చకు రావాలి. ఉమ్మడి ఏపీ సీఎంగా ఎన్టీఆర్ తెలంగాణ కోసం ప్రత్యేకంగా చేసిన మేలు ఏమీ లేదు. 'తెలంగాణ ప్రజలు మా కన్నా తక్కువే' అనే భావన, ఆంధ్రా పెత్తనం ఆయనలోనూ ఉండేది. ట్యాంక్‌బండ్ వద్ద విగ్రహాల ఏర్పాటు ఆయన హయాంలోనే జరిగింది. 34 విగ్రహాల్లో 10 మంది కూడా తెలంగాణకు చెందినవారు లేరు. విగ్రహాల ఎంపిక సందర్భంగా మరి కొందరు తెలంగాణవారి పేర్లను సూచిస్తే ఎన్టీఆర్ తిరస్కరించారని జయశంకర్ సార్ ఓ పుస్తకంలో రాసినట్టు తెలుస్తున్నది. ఇప్పటికే ఖమ్మంలోని లక్కవరం చెరువు వద్ద ఎన్టీఆర్ భారీ విగ్రహ స్థాపన జరిగింది. గతేడాది హైదరాబాద్‌లోని మోతీనగర్‌లో ప్రభుత్వ అనుమతి లేకుండానే ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దాన్ని తొలగించేందుకు మున్సిపల్ అధికారులు, పోలీసులు వెళ్తే టీడీపీ కార్యకర్తలు అడ్డగించారు. చంద్రబాబు పాలనాకాలంలో తెలంగాణవ్యాప్తంగా దాదాపు ఊరూరా ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటయ్యాయి. ఇవి ఉండగా కొత్తగా ఎన్టీఆర్ వంద అడుగుల విగ్రహాన్ని తెలంగాణలో నెలకొల్పడం అవసరమా? ఆంధ్రా ప్రాంతానికి చెందిన పెద్దమనిషి విగ్రహాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పితే ఆ ఉత్సవాల్లో పాల్గొనేదెవరు? దాని ప్రభావం తెలంగాణపై ఎలా ఉంటుంది? ఏదేదో సాకుతో ఆంధ్రుల ప్రతీకలు తెలంగాణలో పెరుగుతూ పోతే స్వీయ పాలనకు అర్థమేముంది? ఎన్టీఆర్ 100 అడుగుల విగ్రహానికి ప్రభుత్వ స్థలం కేటాయింపుపై తక్షణ నిరసన అవసరం. ఔటర్ రింగ్ రోడ్ చుట్టూ భూముల ధరలు పెరిగిపోతున్నాయి. ఎన్నికల హామీలు నెరవేర్చడానికి నిధుల లేమితో ఇబ్బందులు పడుతున్న దశలో విలువైన భూమిని ప్రభుత్వం ఎవరికీ ధారాదత్తం చేయకూడదు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే ఇలాంటి చర్యలను అందరూ కలిసికట్టుగా నిలదీయాలి.

## ఊరికో అధికారి మళ్లెందుకు?

పేదల భూములను కాపాడటం కోసం మునుపెన్నడూ లేనివిధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూ ప్రక్షాళన చేసింది. అందుకోసం 'ధరణి' పోర్టల్‌ను తీసుకువచ్చింది. కానీ, ధరణిలో కొన్ని లోపాలున్నాయని, వాటిని సరిచేసి 'భూ భారతి' పేరిట సరికొత్త పోర్టల్‌ను తీసుకొస్తున్నామని కాంగ్రెస్ పాలకులు నింగికి నిచ్చెనలు వేసే మాటలు చెప్తున్నారు. అధికార పార్టీ నేతలు చెప్తున్నట్టు అన్ని భూ సమస్యలకు పరిష్కారం ఉండే విధంగా టెక్నాలజీని అభివృద్ధి చేస్తే మరి 'ఊరికో అధికారి మళ్లెందుకు?' అన్న ప్రశ్న సామాన్య ప్రజల్లో తలెత్తుతున్నది. ఊరికో అధికారి వల్ల గ్రామాల్లో, మండల కేంద్రాల్లో గతంలో పేద రైతులు తిప్పలు పడేవారు. తమ భూములను తమ పేరు మీదికి మార్చుకోవాలన్నా, వారసత్వ బదిలీ జరగాలన్నా, భూ రికార్డులో తప్పులను సరిచేయాలన్నా గ్రామ పరిధిలో ఉండే రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది. అవసరమైతే వారిని ప్రసన్నం చేసుకునేందుకు ముడుపులు కూడా ముట్టజెప్పాల్సి వచ్చేది. అట్లయితేనే పనులు పూర్తయ్యే పరిస్థితి నాడు ఉండేది. అందుకే, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను రద్దు చేసి, సదరు సిబ్బందిని ఇతర విభాగాల్లో సర్దుబాటు చేసింది. బీఆర్ఎస్ సర్కార్ చేపట్టిన చర్యల కారణంగా భూ సమస్యల పరిష్కారం కోసం ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పోయింది. తద్వారా ఎలాంటి పైరవీలు లేకుండానే మండల కార్యాలయాల్లో సాఫ్‌సీదా పనులు చేసుకునే వెసులుబాటు కల్పించింది. కానీ, మళ్లీ ఇప్పుడు నాటి పాత రోజులను తలపించేలా అధికార కాంగ్రెస్ పార్టీ చర్యలు చేపడుతున్నది. ఉన్నపళంగా రాష్ట్రంలో గ్రామానికో రెవెన్యూ అధికారిని మళ్లీ నియమిస్తామని, వారి ద్వారా భూ సమస్యలు పరిష్కారమయ్యేలా చేస్తామని చెప్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. భూ సమస్యల పరిష్కారం దేవుడెరుగు.. మళ్లీ పైరవీల కాలం వస్తే రైతన్నల పరిస్థితి ఏమిటి? గ్రామస్థాయిలో ప్రతేక అధికారులు లేకపోయినా భూముల పట్టాలు, భూ సంబంధిత అంశాలు, రైతుల కార్యక్రమాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించింది. మరి ఇప్పుడు అధికార పార్టీ గ్రామానికో అధికారిని నియమించి ఎవరికి లబ్ధి చేకూర్చాలని ఆశిస్తున్నది? ఇచ్చిన హామీలు, గ్యారెంటీలను అమలు చేయకుండా ఇలాంటి నిరూపయోగ పనులు చేయడం సబబు కాదు. ఇది ముమ్మాటికీ రైతు వ్యతిరేక నిర్ణయమే

## భవిష్యత్ ప్రణాళిక ఆవశ్యం!

తిరుమల : జీవితంలో ప్రణాళిక అవసరం. ప్రణాళికాబద్ధంగా జీవితాన్ని విభజించుకుని సాగాలి. ఈ క్రమంలో భవిష్యత్తు గురించి ముందుగా ప్రణాళికలు వేసుకుని పనిచేసే సామర్థ్యం చాలా మందికి ఉండదు. ఎందుకంటే మనం వర్తమానానికి బందీలం. పక్కనేఉన్న ప్రమాదాలను, సంతోషాలను అధిగమించి పనిచెయ్యడం ఒక గొప్ప శక్తి. వెనక్కి తగ్గే స్వభావాన్ని విడిచిపెట్టాలి. కళ్లకు కనిపించే దానికన్నా భవిష్యత్తులో గొప్పవి జరగబోతున్నాయని ఊహించడంనేర్చుకోవాలి. సాధారణంగా మనం తప్పులు చెయ్యడానికి కారణం- మన దగ్గరగా ఉన్న ప్రమాదాలకు భయపడటం, దూరంగాఉన్న ప్రమాదాలను పట్టించుకోకపోవడం! వాటినిగాని మనం ముందుగా ఊహించి అంచనా వెయ్యగలిగితే చాలా పొరపాట్లు నివారించవచ్చు. ఒకవేళ అనుకోని ప్రమాదం ఏదైనా ఎదురైతే, దాన్ని తెలివిగా మనకు అనుకూలంగా మార్చుకోవాలి. ఆంజనేయుడి తోకకు రావణాసురుడు నిప్పుపెట్టాడు. లంకలో రాక్షసులంతా తెగ ఆనంద పడిపోయారు, హనుమంతుడు కాలి బూడిదైపోతాడని. అలా జరగలేదు. లంకనే తన తోకతో తగలబెట్టాడు హనుమంతుడు. ప్రమాదాన్ని తనకు అవకాశంగా ఉపయోగించుకుని చరిత్రలో ఒక గొప్ప రసవత్తరమైన ఘట్టంగా మలిచాడు ఆయన. పనులు ప్రారంభించేటప్పుడు వ్యవహారం నడిపేది మనం. వాటిని ఒక పద్ధతిలో నడిపించేది మనమే. ఒకసారి అవి ప్రారంభమయ్యాక, చాలాసార్లు అవే మనకు దారి చూపిస్తాయి. మన లక్ష్యాన్ని నెరవేరుస్తాయి!



ఆధ్యాత్మికం

# మరుపురాని.. మరువలేని.. మధుర క్షణాలు

## • ఆత్మీయ సమ్మేళనంలో సింగరేణి విశ్రాంతి రిటైర్డ్ ఉద్యోగులు





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 29:** రామగిరి మండలం సెంటినరీ కాలనీ సాయిరాం గార్డెన్ లో ఆదివారం సింగరేణి విశ్రాంతి రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంనికి ముఖ్యఅతిథిగా అడ్రియాల జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. సింగరేణి భవిష్యత్తుకు బాసటగా నిలిచాయని కొనియాడారు. సింగరేణి విశ్రాంతి రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ఒకరినొకరు కలుసుకొని భావోద్వేగంతో గత జ్ఞాపకాలను ఆనాటి మధుర క్షణాలను నెమరు వేసుకున్నారు. భవిష్యత్తులో ఎవరికి వారు ఏ స్థాయిలో ఎదిగి ఉన్న స్నేహం అనే మాటకు వచ్చేసరికి మేమంతా సమానులమే అనే నినాదాన్ని చాటి చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇంకా ఇలాంటి ఆత్మీయ సమ్మేనాలను నిర్వహించుకుంటూ తమలో ఎవరికి ఏ కష్టం వచ్చినా.. ఏ సమస్య వచ్చినా.. ఒకరికొకరు తోడు నీడై నిలవాలని వారంతా కలిసి ఒప్పందం చేసుకున్నారు.ఇలాంటి సమావేశం, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఎంతగానో బాగుందని అన్నారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగులందరూ తమ డిమాండ్లను సింగరేణి యాజమాన్యం నెరవేర్చాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. రిటైర్డ్ ఉద్యోగి లేదా అతని భార్య మృతి చెందితే ప్రతి ఒక్కరూ రూ.100 ఆర్థిక సహాయం కింద అందించాలని ఆర్జీ-త్రీ లో ఒక రెస్ట్ హాల్‌కు భూమి కేటాయించి, నిర్మాణం చేపట్టాలని, పీ.పీ.ఓ కాపీలు విశ్రాంతి ఉద్యోగుల ఫోన్లకు మెసేజ్ అందేలా చూడాలని, సీపీఆర్ఎంఎస్ స్కీము రూ.20 లక్షల ఇన్సూరెన్స్ కు పెంచాలని, ఈ స్కీము అమౌంట్ బ్యాలెన్స్ మెసేజ్ ద్వారా తెలియజేయాలని తీర్మానించారు. 1.1.2016 నుండి గ్రాడివిటీ ఇప్పించడానికి ప్రయత్నం చేయాలని, దిగిపోయిన కార్మికులకు ప్రతి ఒక్కరికి 150 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని, అధికారులకు ఇస్తున్న మాదిరిగా విశ్రాంతి కార్మికులకు సంవత్సరానికి అవుట్ పేషెంట్ కింద రూ 35వేలు ఇవ్వాలని, ప్రతి లాభాల వాటా నుండి 10 శాతం ఇవ్వాలని, పెన్షన్ ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి రివైజ్ చేయాలని, 11వ వేజ్ బోర్డు లో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షన్, ఏరియర్స్ ఫిక్సేషన్ చేసి, ఏరియర్స్ ఇవ్వాలని, ప్రతి ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను విశ్రాంతి ఉద్యోగులకు కేటాయించాలని, విశ్రాంతి ఉద్యోగులందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని, ఆరోగ్యశ్రీ కార్డు ఇవ్వాలని వారు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గౌతమ్



శంకరయ్య, వేగోళపు మల్లయ్య, సురభి ప్రసాద్, రాజ సమ్మయ్య, తోట మొండయ్య, పట్నం సత్యనారాయణ, పగడాల జగదీష్,పాముల శేషగిరి, గజేల్లి. వెంకన్న, చెల్కల జవహర్, కొప్పుల రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# పుల్లా ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో

# మహిళలకు ముగ్గుల పోటీ

**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో సంక్రాంతి పండుగ సందర్భంగా పుల్లా ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులలో ఒకరైన ఆల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయిస్ కాన్ఫెడరేషన్ ఉపాధ్యక్షులు పుల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ కమలాపూర్ మండల మహిళల కోసం నిర్వహిస్తున్న ఈ ముగ్గుల పోటీల్లో మండలంలోని మహిళలందరూ పాల్గొని ప్రత్యేకమైన బహుమతులు గెలుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో పాల్గొనాలనుకునే మహిళలు వారి యొక్క పేరు, తండ్రి పేరు లేదా భర్త పేరు, వారి యొక్క గ్రామం, మొబైల్ నెంబర్ మొదలైన వివరాలు తెలియపరచి తేదీ 30/12/2024 నుండి 06/01/2025 సాయంత్రం ఐదు గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే ముగ్గుల పోటీల్లో పాల్గొనాలనుకుంటున్న మహిళలు ముగ్గులకు సంబంధించిన సామాగ్రి అంతటిని వారే వెంట తెచ్చుకోవాలని, ముగ్గులకు సంబంధించి కలర్స్ అయినా మరే ఇతర



సామాగ్రి నిర్వాహకుల దగ్గర లభించదని ఈ విషయాన్ని మహిళలందరూ గమనించాలని కోరారు. ఈ ముగ్గుల పోటీల్లో గెలుపొందే మహిళలకు మొదటి బహుమతిగా 10,116/-రూపాయల విలువ గల పట్టుచీర, రెండవ బహుమతిగా 5,116/-రూపాయల విలువ గల పట్టుచీర, మూడవ బహుమతిగా 3,116/-రూపాయల విలువ గల పట్టుచీర అందజేస్తామని అంతే కాకుండా ప్రోత్సాహక బహుమతుల కింద 10 మంది మహిళలకు 516/-రూపాయల విలువ గల ఫాన్సీ చీరలు అందించనున్నట్లు తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొనాలనుకునే మహిళలు నిర్వాహకులైన పుల్లా బుజ్జమ్మ 9626840767 , పుల్లా ఉమా 6281792917, పుల్లా విజయలక్ష్మి 9989707656 , పుల్లా హైమా 9381675290 నెంబర్లను సంప్రదించి పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. పుల్లా ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలను కమలాపూర్ మండలంలోని మహిళా సమాఖ్య సంఘాలు, అన్ని పార్టీల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు అందరూ తమ వంతు సహకారం అందించి ఈ ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పుల్లా శ్రీనివాస్ కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 29:** కమాన్ పూర్ మండలంలోని జులపల్లి గ్రామం లోని శారద విధ్యనికేతన్ పాఠశాల లో2006 -2007 అలనాడు పదవ తరగతి విద్య నభ్యసించిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులనత ఒకే చోట చేరి. నాటి మధుర జ్ఞ్యపకాలను గుర్తు చేసుకున్నారు ఈ సందర్భంగా తమకు విద్య నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించి మేమొంటీలు అందించారు. ఆటపాటలతో ఆనందంగా గడిపారు. అలనాడు పాఠశాలలో చేసిన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నరు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ట్రినిటీ విద్యార్థులు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు. పెద్దపల్లి జిల్లా స్థాయి సిఎం కప్-2024 సుల్తానాబాద్ లో బాక్సింగ్ పోటీలు డిసెంబర్ 21న సుల్తానాబాద్ లో జరిగాయి.సబ్ -జూనియర్ విభాగంలో ట్రినిటీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎ. సుశాంత్ 9వ తరగతి, బి.ఆధ్వత్ శివ 7వ తరగతి బాక్సింగ్ లో ప్రతిభ కనబరిచారు. ఈనెల 31, మరియు జనవరి 1,2 వ తేదీలలో హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు . విద్యార్థుల ఎంపిక పట్ల ట్రినిటి విద్యాసంస్థల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ దాసరి ప్రశాంత్ రెడ్డి, పెద్దపల్లి మున్సిపాల్ చైర్మన్ మమత రెడ్డి, కోచ్ రాటే రాకేష్ సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు.




## కవి బియ్యని తిరుపతికి పురస్కారం






**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 29:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలోని అమరజీవి పొట్టి శ్రీరాములు సభా ప్రాంగణం. కే.బి.యన్. కళాశాల ఆవరణలో. 6 వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు శనివారం నిర్వహించారు. ఇందులో జరిగిన కవి సమ్మేళనంలో మంథని జేఎన్టీయూలో సెక్యూరిటీగార్డా విధులు నిర్వహించే బియ్యన తిరుపతి పాల్గొని తెలుగు తల్లి మీద కవిత గానం చేశారు. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన అన్నతమ్ములాగ కలిసి ఉండాలని తన కవిత “ గానం చేశాడు. ముఖ్య అతిథిలు ప్రముఖులు కవులు కళాకారులు సినీ రచయితలు ఆయనను అభినందించి శాలువలతో సన్మానించి పురస్కారాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యం. వి జి.భువనేశ్వర్ రావు, రసరాజు, చన్న వెంకట్రామయ్య, శశిరేఖ ధర్మదేవ ప్రసాద్, భువన చంద్ర, జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు, పలువురు సినీ గేయ రచయితలు, తెలంగాన కవులు గోరటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మల్లన్న పట్నాలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 29:** రామగిరి మండలం పన్నూరు గ్రామంలో ఆదివారం అంగరంగ వైభవంగా మల్లన్న పట్నాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన చిందం రమేష్, సల్పాల సదానందం, ఉడుత ముకుందము, ఉడుత సంజీవ్, పల్లె ఐలయ్య, ఇంట్లో జరిగిన పట్నాలకు, జూలపల్లి గ్రామానికి చెందిన ఎలబోయిన తిరుపతి ఒగ్గు పూజార్ లు పాల్గొని మల్లన్న పట్నాలు వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో ఆశార వంతులు పాల్గొని ఒగ్గడోలు, డమరుకం వాయిద్యాలతో శనివారం పుట్ట బంగారంతో మొదలై ఆదివారం లగ్న పట్నంతో వైభవంగా మల్లన్న పట్నాలు ముగిశాయి. ఒగ్గు కళాకారులు బేద్ది రాజ కొమురయ్య, కోగొండ మోహన్, కుమార్, కిట్టు పాల్గొన్నారు.

## నూతన కమిటీల నియామకం





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 29:** కమాన్ పూర్ మండల ఎంఆర్పిఎస్ కమిటీలను ఆదివారం ఎన్నుకున్నారు.కమాన్ పూర్ మండలంలోని నాగారం,రొంపికుంట గ్రామాల కమిటీని ఆ సంఘం మండల కన్వీనర్ సిరిసిల్ల శంకర్, మండల అధ్యక్షుడు కుక్క రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.కమాన్ పూర్ మండలంలోని నాగారం గ్రామ అధ్యక్షునిగా చిప్పకుర్తి నర్సింగం, రొంపికుంట గ్రామ అధ్యక్షునిగా పులిపాక మొండయ్యతో పాటు పూర్తి కమిటీ ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేస్తానని అలాగే తమ ఎన్నికకు కృషి చేసిన ఎమ్మార్పీఎస్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నాగారం ఉపాధ్యక్షుడిగా అగ్గిమల్ల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పోద్ది శ్రీనివాస్, సహాయ కార్యదర్శి చాట్ల సందీప్, ప్రచార కార్యదర్శి చిప్పకుర్తి రాజ్, ప్రచార కార్యదర్శి చిప్పకుర్తి నరేష్, కోశాధికారి చొప్పదండి ప్రకాష్, తోపాటు సభ్యులను ఎన్నుకున్నారు. అలాగే రొంపిగుంట ఉపాధ్యక్షుడు కలగూర సదానందం, పులిపాక శంకరయ్య, ప్రధాన కార్యదర్శి సహాయ కార్యదర్శి బూడిద అనిల్, ప్రచార కార్యదర్శులు పులిపాక అజయ్, పులిపాక ముండయ్య, కోశాధికారిగా పుల్పాక మల్లేష్ తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టపై దర్శన క్యూలైన్ గ్రిల్‌లో ఇరుక్కున్న బాలుడి తల..కాపాడిన భక్తులు

**యాదాద్రి భువనగిరి :** యాదగిరిగుట్టలో లక్ష్మినరసింహస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన బాలుడు ప్రమాదానికి గురయ్యాడు. సకాలంలో తొటి భక్తులు స్పందించి కాపాడడంతో పెను ప్రమాదం తప్పింది. హైదరాబాద్‌లోని బోడుప్పల్‌కు చెందిన ఓ కుటుంబం శనివారం రాత్రి యాదగిరి గుట్టకు వచ్చింది. ఆదివారంఉదయం కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక దర్శన క్యూ లైన్లో నిలబడ్డారు. ఆ సమయంలో వారి కుమారుడు దయాకర్ తల క్యూలైన్‌లోని గ్రిల్‌లో ఇరుక్కు పోయింది. దీంతో ఆందోళనకు గురైన కుటుంబం బాలుడి తలను గ్రిల్ నుంచి తీసేందుకు ప్రయత్నించి విఫలమైంది. ఈ దశలో సహచర భక్తులు కలుగజేసుకుని గ్రిల్ రాడ్లను పక్కకు తొలగించి గ్రిల్‌లోఇరుక్కున్నబాలుడితలనుభయటకు తీయడంతో ప్రమాదం తప్పింది.

# అభిమాని క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి ప్రతినిధి ( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని 13వ వార్డుకు చెందిన ఎమ్మెల్యే అభిమాని సల్వాజి తిరుమల్ రావు తన స్వంత ఖర్చులతో తయారు చేయించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే విజయరమణా రావు తన నివాస గృహంలో ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరికి తెలిసే విధంగా సెలవులు, పండగల వివరాలతో కూడిన క్యాలెండర్ రూపొందించి, తనచే ఆవిష్కరించడం సంతోషంగా ఉందని, క్యాలెండర్ తయారు చేయించిన సల్వాజి తిరుమల్ రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. క్యాలెండర్ డిజైన్ బావుందంటూ ప్రశంసించారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధి సాధించి, వారికి ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సామ తిరుపతి యాదవ్, దేవరకొండ రాజు, కర్రె నరేష్, తదితరులు పాల్గోన్నారు.

# ఉన్న మాటంటే ఉలుకెందుకు?

- సంపాదన పెరిగితే చరిత్ర మారదు - ఎవరి బతుకేందో మన చుట్టున్న వాళ్లందరికి తెలుసు
- సంస్కారం గురించి నువ్వే చెప్పాలే - నీది జమీందార్ల కుటుంబం, మేము నీ దగ్గర పనిచేసినం
- నీ పెట్రోల్ బంక్ పెట్టిన భూమి ఎక్కడిది.. చర్చకు సిద్ధమా? - మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 29:** దొంగలు దొంగలంటే భుజాలు పునుక్కున్నట్లు ఉన్న మాటంటే కాంగ్రెస్ నాయకులకు అంత ఉలుకెందుకని మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ విమర్శించారు. ఆదివారం సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇద్దరు పోలీస్ అధికారులు కనీసం వార్డు మెంబర్ కూడా కానీ ఒక కాంగ్రెస్ నాయకుని ఇంటికి వెళ్లి శాలువాలు కప్పించుకోవడం ఎంతవరకు సమంజసమని మా నాయకుడు పోలీసులను ప్రశ్నిస్తే పాపం ఈ కాంగ్రెస్ నాయకుని అహం దెబ్బతిన్నట్లున్నదని ఆయన ఎద్దేవా చేశారు. పోలీస్ శాఖ పారదర్శకంగా పనిచేయాలి కానీ అధికార పార్టీ నాయకులకు మోకరిల్లి ఆ శాఖ ప్రతిష్ట దెబ్బతీయొద్దు. తాను శాలువా కప్పిన ఆ ఇద్దరు ఏసీపీలకు తనతో వ్యక్తిగత సంబంధాలున్నాయని చెప్తున్న సదరు నాయకుడు ఆ వ్యక్తిగత సంబంధాలను అడ్డం పెట్టుకునే మాపై అక్రమ కేసులు పెట్టిస్తున్నాడా? అని ప్రశ్నించారు. ఇక సదరు నాయకుడు నిన్నటి రోజున చెప్పదల్చుకున్న విషయం ఏమిటో తెలియలేదని, మా నాయకుడు వామన్‌రావు కేసు నుండి ఎలా బయటపడ్డాడో నీకు తెల్సినప్పుడు ఇన్ని రోజులు ఎందుకు మౌనంగా ఉంటున్ కాబట్టి నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. ఇక చరిత్ర విషయానికి వస్తే మన చరిత్ర ఏంటో ప్రజలందరికీ తెలుసు. అసలు వైన్‌షాప్ పెట్టినప్పుడు నువ్వు ఒక్క రూపాయి పెట్టుబడి లేకుండా భాగస్వామిగా ఉన్నది వాస్తవం కాదా? ఆ తర్వాత నీ పేరు మీద లైసెన్స్ ఉన్న పాపానికి రెన్యూవల్ చేయనని కొర్రి పెట్టి 15 శాతం ఉన్న నీ వాటాను 40 శాతానికి పెంచుకున్నది వాస్తవం కాదా? నీది జమీందార్ల కుటుంబం మేము నీ పంచన బతికామా? లేక మమ్మల్ని ముంచి నువ్వు బాగుపడ్డావా నీ పక్కన కూర్చున్న ఆరోజు పంచాయితీ చేసిన పెద్ద మనుషులను అడుగు. మాకు స్క్రిప్ట రాయడానికి తప్ప నీలా పార్టనర్‌లను ముంచడం చాతకాదు, చరిత్ర అంటే ఎవనికి వాడు చెప్పుకునేది కాదు మన గురించి నలుగురు చెప్పుకునేది, నీ గురించి మీ కార్యకర్తలు బయట ఏం చెప్తున్నారో ఒక్కసారి తెలుసుకో. ఇంటికి వచ్చిన అతిథులకే కాదు సామాన్యులకూ కుర్చీ వేసి కూర్చోబెట్టి మర్యాద చేసే మా నాయకుని సంస్కారం గురించి రివాల్వింగ్ చైర్‌లో కూర్చుని అహంకారంగా మాట్లాడే నువ్వా మాట్లాడేది. నువ్వు చెడ్డీ వేయకముందే మా నాయకుడు హైస్కూల్ ఎలక్టెడ్ ప్రెసిడెంట్. మీకు ఇంకా బానిస లక్షణాలు పోక మా నాయకుని దగ్గర పనిచేసిండు, మా నాయకుని దగ్గర పనిచేసిండని అంగీలు చింపుకునుడు మాని ముందు ఆ బానిసత్వం వీడండి. మా నాయకుడు వెన్నుపోటు పొడిచి రాలే మీలాగ ఆత్మాభిమానం చంపుకుని ఆయన కాళ్ల దగ్గర బానిస లాగా బతుక అని ఎదిరించి అధికార పార్టీని వీడి ప్రతిపక్షంలో చేరిండు తప్ప వెన్నుపోటు పొడిచి కాదు అనే విషయాన్ని తెలుసుకో. ఎలాంటి రాజకీయ వారసత్వం లేకుండా మీ నాయకున్నే ఓడించి ఒక్కసారి ఎమ్మెల్యే అయిన విషయాన్ని గుర్తు పెట్టుకో. నువ్వు వ్యక్తిగతంగా మాట్లాడుదామంటే వ్యక్తిగతంగా, రాజకీయంగా మాట్లాడుదామంటే రాజకీయంగా మాట్లాడుదాం మేము దేనికైనా సిద్ధమే. ఒక బీసీ నాయకునిగా నువ్వు ఎదుగు సంతోషిస్తం, కానీ ఆ ఎదుగుదల కోసం మరో బీసీ నాయకున్ని అవమానపరిస్తే చూస్తూ ఊరుకోం. లేదు నేను బానిసలాగే బతుకుతా అంటే బతుకు కానీ అక్కడ బానిస లాగా బతుకుతూ మా నాయకునిపై అవాకులు చెవాకులు పేలుతా అంటే సహించేది లేదని హెచ్చరిస్తున్నాము. ఈ విలేకరుల సమావేశంలో బీఆరెస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్, రైతుబంధు అధ్యక్షుడు మాధరవేణి కుమార్ యాదవ్, బి ఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు కొండవేన సుధాకర్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, నాయకులు కొండవేన ఓదెలు, మేడగొని రాజన్న, ఆసం తిరుపతి, బాద్రపు ప్రశాంత్, గద్దల శంకర్, మట్ట రాజు, కాట అనిల్, ఇజ్జగిరి సాకేత్, బండి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానికి యువజన కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు




**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల యువజన కాంగ్రెస్ నాయకులు విచారం వ్యక్తం చేస్తూ తిమ్మాపూర్ మండల ఉపాధ్యక్షులు ఎలుక శ్రీధర్ ఆధ్వర్యంలో కొవ్వత్తులతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం వాసు మాట్లాడుతూ..... రిజర్వు బ్యాంకు చైర్మన్ గా, ఆర్థికమంత్రిగా, ప్రధానిగా దేశానికి చేసిన సేవలకు భారతదేశ చరిత్ర పుటలలో మన్మోహన్ సింగ్ పేరు చిరస్థాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రిగా సరళీకృత ఆర్థిక విధానాల రూపకల్పన చేసి ప్రపంచీకరణతో భారత్ ను తిరుగులేని ఆర్థిక శక్తిగా మార్చిన ఘనత మన్మోహన్ సింగ్ దేనని కొనియాడారు. ప్రధానిగా దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి శాస్త్ర, సాంకేతిక రంగాలను అభివృద్ధి చేయడంతో పాటు రైతు రుణమాఫీ, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ లాంటి పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపి సహనశీలిగా, వివాదరహితుడిగా, నిత్యం చిరునవ్వుతో కనిపించిన మన్మోహన్ సింగ్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఆర్థిక శాస్త్రవేత్తగా జీవితాన్ని ప్రారంభించి పదేళ్ల పాటు ప్రధానిగా భారత్ ను ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపిన డాక్టర్ మన్మోహన్ సింగ్ లాంటి మహోన్నతమైన నాయకుడ్ని దేశం కోల్పోయిందని, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మన్మోహన్ సింగ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్ళపల్లి శ్రీకాంత్, బత్తిని విష్ణు మానకొండూర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు తొర్తి అరవింద్, కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు జక్కుల అఖిలేష్, మానకొండూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మహేష్ చంద్ర, మానకొండూర్ మండల ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తమకు రుణమాఫీ కాలేదని నిరసిస్తూ పంగిడిపల్లి గ్రామస్తులు





**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని పంగిడిపల్లి గ్రామస్తులు గ్రామపంచాయతీ వద్ద ఒంటి కలిపై నిలబడి తమ నిరసనను వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కూడా తమకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని, ఇప్పుడు కూడా 2 లక్షల రుణమాఫీ కాలేదని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ఈ రాష్ట్రంలో రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు రైతులు మీడియాతో మాట్లాడుతూ... తమకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ వర్తింపజేయాలని రెండు లక్షల పై చిలుకున్న లోను చెల్లిస్తేనే రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయ అధికారులు, బ్యాంకు అధికారులు తెలుపగా మేము అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి మరి లోన్లు కట్టామని, కానీ ఇప్పటివరకు రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీతో పాటుగా రైతుబంధు కూడా అందివ్వాలని వారు డిమాండ్ చేశారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 29:** మృతుని కుటుంబానికి సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బియ్యం అందజేశారు. కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రామ్ నగర్కు చెందిన మాదాసు కృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సుందరం ఫౌండేషన్ ఫౌండర్బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే తమధ్యేయమని బోనాలవెంకటస్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి అరవింద్ కన్నూరి నాగేష్, చెర్నోజు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్‌కు ఎంపికైన నిట్టూరు విద్యార్థులు





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** డిసెంబర్ 30 నుండి జనవరి 2 వరకు వరంగల్ లో జరగనున్న సీఎం కప్ కు నిట్టూరు విద్యార్థిని విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 18 19వ తేదీన జరిగిన జిల్లా స్థాయిలో ఎంపికై అత్యధిక ప్రతిభ కనబరిచినందుకు వీరు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, గ్రామస్తులు అభినందించారు. ఏ వినయ్, ఎం నవీన్, ఏ నగేష్, అశ్విన్, బి వినయ్ గర్ల్స్ విభాగంలో ఏ సాత్విక, అక్షర, ఈ లావణ్య, ఏండి టీనా, బి వర్ష ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు. వీరి యొక్క ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి

# నివాళులు అర్పించిన నాయకులు

- మచ్చలేని నాయకుడుగా ప్రజాసేవ చేసిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్
- మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కొవ్వొత్తులతో సంతాపం తెలిపిన రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 29:** రామగిరి మండల కేంద్రంలో సెంటనరీ కాలనీ ఐఎన్టియుసి శ్రీపాద భవన్‌లో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపాన్న, సెంటనరీ కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం ఆధ్వర్యంలో ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల కొవ్వొత్తు లతో సంతాపం తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని వారు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు.ఒక ఆర్థిక వేత్తగా,ఒక అధ్యాపకుడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధాన మంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఐఎన్టీయూసి నాయకులు, మహిళ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు..

## వంకాయగూడెంలో అంగరంగ వైభవంగా

# అయ్యప్ప మహా పడిపూజ

**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం వంకాయగూడెంలోని హరిహర పుత్ర అయ్యప్ప ఆలయంలో ఆదివారం నారీకేల స్వామి పావురాల రమేష్ సరిత దంపతులు మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. శబరిమల సన్నిధాన రీతిలో ఆలయ పూజారి సుమన్ వేద మంత్రోచ్చారణలతో మహా పడిపూజ మహోత్సవంలో అయ్యప్ప స్వామి పంచామృతాభిషేకం నేత్ర పర్వంగా సాగింది. భజన బృందం భక్తి గీతాలను ఆలపించగా స్వామివారి దీక్షాపరులు, భక్తులు తన్మయత్వం చెంది ఆడిన పైట తుళ్ళి నృత్యం కనువిందు చేసింది. ముఖ్యఘట్టం పదునెట్టాంబడి వెలిగించగా స్వాముల శరణు ఘోషతో ఆలయ ప్రాంగణమంతా స్వామివారి నామస్మరణతో మారుమోగింది. అనంతరం స్వామివారి పవళింపు సేవను భక్తులు కనులవిందుగా తిలకించి అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజలో ఆద్యంతం



భక్తిపారవశ్యంతో మునిగిపోయారు. అనంతరం దీక్షా పరులకు, భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో గురు స్వాములు చింతం సత్యనారాయణ, సురేష్, సుధాకర్, డబ్బా శ్రీను, మాతంగి శ్రీనివాస్, తిరుమల్ రెడ్డి, కుమారస్వామి స్వాములు, మండల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, హుజరాబాద్ ఏఎంసి డైరెక్టర్ తనుకు ప్రభాకర్, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, తణుకు ఓంకారం, సత్యనారాయణ, గాజుల శ్రీనివాస్, దివ్య శ్రీను, కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కేశవపట్నంలో నూతన

# మసీదు ప్రారంభం



**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలకేంద్రంలో కేశవపట్నంకు చెందిన షేక్ హుస్సేన్ (మన్సూర్), జాకీర్, వాజీద్ లు నిర్మించిన నూతన మజీదుకు ఆదివారం కాజీపేట దర్గా అధ్యక్షులు హజ్రత్ సయ్యద్ షా, గులాం అఫ్జల్ బియాబానీ, రఫాయి ఖాద్రీలు మజీదే ఎగ్బాల్ బియాభానిగా నామకరణం చేసి ప్రారంభించారు. అనంతరం మసీదులో ముస్లింలతో హజ్రత్ సయ్యద్ షా ప్రార్థనలు చేయించారు. ఈ సందర్బంగా తమ తండ్రి ఎక్బాల్ హుస్సేన్ జ్ఞాపకార్థం భూదానం చేసి, ముస్లిం సోదరుల ఆర్థిక విరాళాలతో మజీద్ ని నిర్మించామని భూ దాతలు తెలిపారు. మజిద్ నిర్మాతలను వక్ఫ్ బోర్డ్ పెద్దలు, గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో కేశవపట్నం జామా మజీద్ అధ్యక్షులు జాకీర్ ఖాజా మోయినోద్దిన్, కమిటీ సభ్యులు ఎండి జహంగీర్ , సభ్యులు సయ్యద్ ఆబిద్, మీర్జా అప్సర్ బేగ్, ఆరిఫ్ బేగ్, ఇమ్రాన్ బేగ్, గ్రామ ముస్లిం సోదరులు, మాజీ సర్పంచ్ రాజ కొమురయ్య, మాజీ వార్డ్ మెంబర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి భూమి ఖబ్జాకు సింగరేణి మట్టి

- యదేచ్చగా మట్టి అక్రమ రవాణా
- చోద్యం చూస్తున్న నిఘా యంత్రాంగం
- అక్రమార్కులకు సహకరిస్తున్నది ఎవరు..?



రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 29 :- ఆర్జీ-త్రీ ఏరియా ఓసిపి -టు విస్తరణ భూముల నుండి పరిసర గ్రామాలకు పెద్ద ఎత్తున మట్టి అక్రమ రవాణా జోరుగా సాగుతున్నా సింగరేణి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. మంథని - పెద్దపల్లి ప్రధాన రహదారిపై మట్టి అక్రమ రవాణా జోరుగా సాగుతున్న ఇటు రెవెన్యూ యంత్రాంగం గానీ, అటు సింగరేణి అధికార యంత్రంగాని ఏమాత్రం పట్టింపు కనపరచడం లేదని ఆరోపణ



వెల్లువెత్తుతున్నాయి. సింగరేణి సంస్థ పరిధిలోని మట్టిని కొంతమంది అక్రమ రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఆదివారం, పండుగ సెలువులను అసరగా చేసుకున్న కొంతమంది సింగరేణి భూముల నుండి మట్టిని అక్రమార్కులు యథేచ్ఛగా దోచేస్తున్న, సింగరేణి అధికారులు ప్రేక్షకు పాత్ర పోషించడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మట్టి అక్రమ అక్రమ రవాణా చేస్తున్న వారికి సింగరేణి అధికారులే సహకరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై సింగరేణి ఉన్నతాధికారులు, వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గుట్టగా మారిన పొట్టకు ఛూమంత్రం.. సరిగ్గా ఆ సమయంలో తాగారంటే వెన్నలా కరగాల్సిందే..



యాపిల్ సైడర్ వెనిగర్‌లో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. ఇది ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. మీరు దీన్ని నీటిలో కలిపి ప్రతిరోజూ తాగితే, బరువు తగ్గడంతోపాటు అనేక తీవ్రమైన వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా.. ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. కొంచెం గోరు వెచ్చని నీటిలో ఆపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగడం వల్ల కలిగే ఐదు ప్రయోజనాలు, ఎప్పుడు తాగితే మంచిది అనే విషయాలను ఇప్పుడు తెలుసుకోండి.. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: యాపిల్ వెనిగర్ తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రమాదకరమైన బ్యాక్టీరియా నుంచి శరీరాన్ని దూరంగా ఉంచుతుంది. రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుంది: రీసెర్చ్‌గేట్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం.. యాపిల్ సైడర్ వెనిగర్ రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ గ్లైసెమిక్ ఎఫెక్ట్, యాంటీ డయాబెటిక్ లక్షణాలు దీనికి కారణం.. జీర్ణక్రియ సమస్యల నుంచి ఉపశమనం: యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సులభం అవుతుంది. ఇది అజీర్ణం, గ్యాస్ వంటి కడుపు సమస్యల నుంచి కూడా ఉపశమనం అందిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది: ఆపిల్ సైడర్ వెనిగర్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం ద్వారా మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడుతుంది. బరువు తగ్గడంలో కూడా మేలు చేస్తుంది: యాపిల్ వెనిగర్ ఊబకాయాన్ని తగ్గించడంలో ప్రయోజనకరంగా పరిగణిస్తారు. హార్వర్డ్ హెల్త్ ప్రకారం, 2009లో 175 మందిపై జరిపిన ఒక అధ్యయనం ప్రకారం, 3 వారాల పాటు 1-2 టీస్పూన్ల వెనిగర్‌ను తీసుకునే వ్యక్తులు 2-4 పౌండ్ల బరువును తగ్గారని కనుగొన్నారు. ఈ సమయంలో తీసుకోవడం వల్ల వేలు జరుగుతుంది.. 1-2 టీస్పూన్ల యాపిల్ వెనిగర్‌ను నీటిలో కలిపి ఉదయం ఖాళీ కడుపుతో తాగడం చాలా ప్రయోజనకరమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

## మధుమేహ వ్యాధిగ్రస్తులు కుంకుమ పువ్వు తీసుకుంటే.. కేవలం 8 వారాలలో ఈ మార్పు చూడోచ్చు!



ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మసాలా దినుసు ఏదంటే టక్కున గుర్తొచ్చేది కుంకుమపువ్వు. ఈ పువ్వు ఉత్పత్తికి సాగు చేసే విధానం కారణంగా, కుంకుమపువ్వు ధర అత్యధికంగా ఉంటుంది. నిజానికి.. ఇతర మసాలా దినుసుల కంటే కుంకుమపువ్వు వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఎక్కువ. అవేంటో తెలుసుకుందాం.. కొన్నిసార్లు కోపం రావడం, కొన్నిసార్లు ఏడవడం.. ఇలాంటి మానసిక కల్లోలం తరచుగా రావడం అస్సలు మంచిది కాదు. ఈ పరిస్థితిలో కుంకుమపువ్వు సహాయం తీసుకోవచ్చు. కుంకుమపువ్వు మనస్సును ఆరోగ్యంగా ఉంచుతుందని, డిప్రెషన్ లక్షణాలను తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆందోళనను తగ్గించడంలోనూ కుంకుమ పువ్వు సహాయపడుతుంది. కుంకుమపువ్వులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కుంకుమపువ్వు తినడం వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఆహారంలో కుంకుమపువ్వును తప్పక తీసుకోవాలి. ముఖ్యంగా కుంకుమపువ్వు మహిళల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రీ-మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్ సమస్యకు కుంకుమపువ్వు మేలు చేస్తుంది. అంటే రుతుక్రమం రాకముందే కలిగే మానసిక, శారీరక ఆనారోగ్యాన్ని కుంకుమపువ్వు దూరం చేస్తుంది. కాలు నొప్పి, మూడ్ స్వింగ్స్ వంటి లక్షణాలను నియంత్రిస్తుంది. రోజూ కుంకుమపువ్వు కలిపిన టీ లేదా పాలు తాగడం వల్ల బరువు కూడా తగ్గవచ్చు. కుంకుమపువ్వు ఆకలిని అణిచివేసి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా ఈ మసాలాలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఊబకాయాన్ని నివారిస్తాయి. జీవక్రియ రుగ్మతలను తొలగిస్తాయి. కుంకుమపువ్వు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కుంకుమపువ్వులోని యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండె సమస్యలను నివారించడానికి ఆహారంలో కుంకుమపువ్వు తీసుకోవచ్చు. రోజువారీ ఆహారంలో కొద్దిగా కుంకుమపువ్వు తీసుకుంటే మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. కుంకుమపువ్వు కేవలం 8 వారాలలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుంది. కుంకుమపువ్వు టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

## సహజంగా శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి

నేటి కాలంలో అనేక మంది చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ ప్రాథమికంగా ఒక రకమైన లిపిడ్. శరీరానికి అవసరమైన విధులు నిర్వర్తించడానికి ఇది చాలా అవసరం. ఈ కొలెస్ట్రాల్ ఈస్ట్రోజెన్,




టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం చాలా ముఖ్యం. అయితే దీని పరిమాణం పెరిగితే మాత్రం ప్రమాదమే. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్ అనే రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ లేదా మొత్తం పెరిగినప్పుడు అనేక సమస్యలు వస్తాయి. ఈ కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది ఓట్ మీల్ తింటున్నారు. ఇందులో కొలెస్ట్రాల్‌ను కరిగించి నియంత్రించడంలో సహాయపడే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మోనోశాచురేటెడ్ కొవ్వు కూడా ఉంటుంది. అలాగే కొన్ని రకాల పండ్లు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. యాపిల్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇదిచెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి రోజూ యాపిల్స్ తప్పక తినాలి. రెడ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను పూర్తిగా మానుకోవాలి. అవి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కేకులు, కుకీలు, పేస్ట్రీలు, జున్ను, నెయ్యి, వెన్న, చీజ్, జామ్ వంటి వాటికి కూడా దూరంగా ఉండాలి. మీగడ పాలు, దానితో చేసిన ఆహారం, నెయ్యి-వెన్న వీలైనంత తక్కువగా తీసుకోవాలి.అలాగే తగినంత నీళ్లు త్రాగాలి.దానితో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. సరైన ఆహారాల అలవాట్లు సగం జబ్బులను నయం చేస్తుంది.

# ఈ ఒక్క పండులో తిరుగులేనన్ని లాభాలు..

## పోషకాల పవర్‌హౌస్.. తింటే ఆ వ్యాధులన్నీ పరార్..



అవకాడో ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది.. ఈ పండులో ఎన్నో ఔషధ గుణాలు, పోషకాలు దాగున్నాయి. అవకాడోలు సాధారణంగా సూపర్ మార్కెట్‌లలోనే ఎక్కువగా లభ్యమవుతాయి. అవకాడో తీపి, చేదు, వగరు రుచి కలిగి ఉంటుంది. దీనిని జ్యూస్‌లా చేసుకోని తాగడంతోపాటు.. కూరగాయలాగా వివిధ వంటకాల్లో ఉపయోగిస్తారు. ముఖ్యంగా సలాడ్‌లు,



శాండ్‌విచ్‌లు, టోస్ట్, స్మూతీస్, డిప్స్, డెజర్ట్‌లకు జోడిస్తారు. అంతేకాకుండా, అవకాడోలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అందుకే వీటిని తినాలని వైద్య నిపుణులు చెబుతుంటారు. అవకాడో తినడం వల్ల కలిగే ఆరు ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకోండి.. అవకాడో ప్రయోజనాలు.. గుండెను ఆరోగ్యవంతంగా ఉంచుతుంది.. అవకాడోలు మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులతో నిండి ఉన్నాయి. అదే రకమైన కొవ్వులు ఆలివ్ ఆయిల్‌లో ఉంటాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్, ఇతర దీర్ఘకాలిక పరిస్థితుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఫైబర్‌కు మంచి మూలం.. జీర్ణక్రియ ఆరోగ్యానికి ఫైబర్ చాలా అవసరం.. బరువు నిర్వహణకు తోడ్పడేలా ఎక్కువ కాలం నిండుగా అనుభూతి చెందడంలో మీకు సహాయపడుతుంది. అవోకాడోలు కరిగే, కరగని ఫైబర్ రెండింటికి అద్భుతమైన మూలం. ఇవి మీ జీర్ణవ్యవస్థను బాగా అమలు చేయడానికి కలిసి పని చేస్తాయి. విటమిన్లు-ఖనిజాలు అవోకాడోలు విటమిన్ సి, ఇ, కె, బి6, పొటాషియం, మెగ్నీషియం, ఫోలేట్‌తో సహా ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాల పవర్‌హౌస్. ఈ పోషకాలు గాయాలు నయం చేయడంలో, రోగనిరోధక వ్యవస్థ పనితీరు, ఎముకల ఆరోగ్యం వంటి విభిన్న శారీరక విధుల్లో కీలక పాత్ర పోషిస్తాయి. కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అవకాడోలు లుటిన్, జియాక్సంతిన్‌లను కలిగి ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి ముఖ్యమైన రెండు కెరోటినాయిడ్లు. ఈ పోషకాలు వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత, కంటిశుక్లం నుండి రక్షించడంలో సహాయపడతాయి. పేగు ఆరోగ్యానికి తోడ్పడుతుంది.. అవకాడోస్‌లోని ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు మొత్తం ఆరోగ్యానికి ముఖ్యమైన మంచి గట్ బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. ఒక ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోమ్ ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు వంటి అనేక దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి పనిచేస్తుంది.. జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. అవకాడోలు అభిజ్ఞా పనితీరు, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. మెదడు ఆరోగ్యానికి కీలకమైన ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు అధికంగా ఉండటం దీనికి కారణం కావచ్చు..

## మానవాళిపై పగబట్టిన వైరస్‌లు ..

### కరోనా కంటే వేగంగా విస్తరిస్తోన్న బర్డ్ ఫ్లూ.. ప్రమాదకరం అంటూ ఆందోళన



ప్రపంచవ్యాప్తంగా వివిధ రకాల వ్యాధులపై పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా బర్డ్ ఫ్లూపై కూడా ఓ పరిశోధన జరిగింది. పిట్స్‌బర్గ్‌లో బర్డ్ ఫ్లూపై పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు ఈ వ్యాధిని పెద్ద ముప్పుగా అభివర్ణించారు. రాబోయే కాలంలో ఈ వ్యాధి భారీ సంఖ్యలో ప్రజలకు సోకే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. బర్డ్ ఫ్లూ వైరస్ హెచ్5ఎన్1 చాలా వేగంగా విస్తరిస్తున్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. దీంతో ఇప్పుడు పక్షులు, జంతువులకు కూడా వ్యాధి సోకుతోంది. ఈ వైరస్ ఇలాగే పెరుగుతూ ఉంటే రాబోయే కాలంలో కరోనా కంటే ప్రమాదకరమైన మహమ్మారి రూపం దాల్చవచ్చు. కోవిడ్ కంటే బర్డ్ ఫ్లూ 100 రెట్లు ఎక్కువ ప్రమాదకరం అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బర్డ్ ఫ్లూ గతంలో కంటే ఇప్పుడు చాలా వేగంగా విస్తరిస్తున్నందున శాస్త్రవేత్తలు ఈ భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతంలో కోళ్లలో మాత్రమే ఈ వ్యాధి ఎక్కువగా ఉండేది. అయితే ఇప్పుడు ఆవులు, పిల్లులు, మనుషులు కూడా దీని బారిన పడుతున్నారు. బర్డ్ ఫ్లూ ఇన్ఫెక్షన్ అమెరికాలో కోళ్లు, 337,000 కోడిపిల్లల్లో ఉన్నట్లు కనుగొన్నారు. దీంతో భారీ సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. తాజాగా అమెరికాలోని టెక్సాస్‌లోని ఓ డెయిరీ ఫామ్‌లో పనిచేస్తున్న వ్యక్తికి హెచ్5ఎన్1 వైరస్ సోకినట్లు తేలింది. ఈ కారణంగానే శాస్త్రవేత్తలు దీనిపై పరిశోధనలు చేయగా.. బర్డ్ ఫ్లూ వైరస్ లో అనేక రకాల మ్యుటేషన్లు జరుగుతున్నట్లు గుర్తించారు. ఇంతలో బర్డ్ ఫ్లూ కోవిడ్ కంటే పెను ముప్పుగా మారుతుందా.. భారతదేశంలో కొత్త అంటువ్యాధి రూపాన్ని తీసుకుంటుందా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. బర్డ్ ఫ్లూ అంటే ఏమిటి? రాజస్థాన్ వెటర్నరీ అండ్ యానిమల్ సైన్సెస్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ఎన్ఆర్ రావత్ హెచ్5ఎన్1 ఇన్ఫ్లుఎంజా వైరస్ వల్ల బర్డ్ ఫ్లూ వస్తుందని వివరించారు. ఈ వైరస్ పక్షుల మధ్య వ్యాపిస్తుంది. వాటి శ్వాసనాళాలపై దాడి చేస్తుంది. ఈ కారణంగా పక్షులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతాయి. సరైన సమయంలో చికిత్సను అందించకపోతే అవి చనిపోతాయి. ఈ వైరస్ పక్షుల మలం, లాలాజలం ద్వారా ఒకదానికొకటి వ్యాపిస్తుంది. దీని ఇన్ఫెక్షన్ రేటు చాలా ఎక్కువగా ఉంది. కొద్ది రోజుల్లోనే ఈ వైరస్ లక్షలాది పక్షులకు సోకుతుంది. వాటి మరణానికి కారణమవుతుంది. బర్డ్ ఫ్లూ మనుషులకు ఎలా వ్యాపిస్తుంది? బర్డ్ ఫ్లూ సోకిన పక్షుల నుంచి మనుషులకు వ్యాపిస్తుందని డాక్టర్ రావత్ వివరించారు. పక్షుల చుట్టూ నివసించే, పౌల్ట్రీ ఫామ్‌లలో పనిచేసే వ్యక్తులు ఈ వ్యాధి బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. బర్డ్ ఫ్లూ పక్షి మలం పడిన ప్రాంతాల్లో తిరిగే మానవులకు వ్యాపిస్తుంది. దీని వల్ల దగ్గు, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది. కొన్ని సందర్భాల్లో ఇది న్యుమోనియాకు కూడా కారణం అవుతుంది. సకాలంలో చికిత్స చేయకపోతే, మరణం సంభవించవచ్చు. ఇది కోవిడ్ కంటే ప్రమాదకరమా? కోవిడ్ కంటే బర్డ్ ఫ్లూ చాలా ప్రమాదకరమని ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ హెచ్ఓడి డాక్టర్ జుగల్ కిషోర్ చెప్పారు. దీని కారణంగా మరణాల రేటు కోవిడ్ కంటే చాలా రెట్లు ఎక్కువ. అయితే బర్డ్ ఫ్లూ మానవ సంక్రమణ తక్కువగా ఉంటుంది. అంటే ఈ వైరస్ పక్షి నుంచి మనిషికి వ్యాపించినప్పటికీ.. ఇది ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపించదు. అయితే కోవిడ్ చాలా త్వరగా సోకుతుంది. ఒక వ్యక్తికి బర్డ్ ఫ్లూ సోకినా అది మరొకరికి వ్యాపించే అవకాశాలు తక్కువ. అటువంటి పరిస్థితిలో, కోవిడ్ కంటే బర్డ్ ఫ్లూ పెద్ద అంటువ్యాధిగా మారే ప్రమాదం తక్కువ. డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ భారతదేశంలో బర్డ్ ఫ్లూ కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. ప్రతిసారీ ఈ వ్యాధి అదుపులోకి వస్తుంది. అటువంటి పరిస్థితిలో భయపడాల్సిన అవసరం లేదు. బర్డ్ ఫ్లూ చరిత్రలో మానవులలో దాని సంక్రమణ కేసులు చాలా తక్కువ. అటువంటి పరిస్థితిలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ ప్రజలు ఈ వ్యాధి లక్షణాల గురించి తెలుసుకోవడం, దానిని నివారించడం చాలా ముఖ్యం. మానవుల్లో కనిపించే లక్షణాలు తలనొప్పిజి రివర్స్ కండరాల నొప్పి జ్వరం శ్వాసకోస ఇబ్బంది. బర్డ్ ఫ్లూకి ఏదైనా నివారణ ఉందా? బర్డ్ ఫ్లూకు తగిన మందు లేదని, కేవలం లక్షణాల ఆధారంగానే రోగికి చికిత్స అందిస్తున్నామని డాక్టర్ కిషోర్ చెప్పారు. అయితే బర్డ్ ఫ్లూ నివారణ సులభంగా చేయవచ్చు. దీని కోసం బర్డ్ ఫ్లూ సోకిన పక్షితో సంబంధం లేకుండా ఉండటం ముఖ్యం. పక్షి దగ్గరికి వెళ్లినా అతను కిట్ ధరించాలి. చికెన్ తింటుంటే బాగా ఉడికించాలి. క్రమం తప్పకుండా చేతులు కడుక్కోండి. ఫ్లూ లక్షణాలు కనిపిస్తే చికిత్స పొందండి.

## వేసవిలో మధుమేహ వ్యాధిగ్రస్తులకు బెస్ట్ డ్రిక్స్ ఇవే.. ఆరోగ్యంతోపాటు హైడ్రేటెడ్‌గా ఉంచుతాయ్



ఏప్రిల్ నెల ప్రారంభం నుంచే ఎండ వేడిమి ప్రారంభమైంది. ఎండ వేడి నుంచి ఉపశమనం పొందడానికి వేసవిలో చల్లని పానియాల వైపు అందరూ మొగ్గు చూపుతారు. అందుకే శీతల పానీయాలు, పండ్ల రసాలను దుకాణాల్లో కొని తాగుతుంటారు. అయితే మధుమేహం వ్యాధిగ్రస్తులు మాత్రం వీటి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వేసవిలో ద్రవపదార్థాలు ఎంత ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యానికి అంత మంచిది. కానీ మధుమేహ వ్యాధిగ్రస్తులు అన్ని రకాల పానీయాలు తీసుకోలేరు. ప్యాక్ చేసిన పండ్ల రసాలు, శీతల పానీయాలలో కృత్రిమ చక్కెర అధికంగా ఉంటుంది. ఇది చాలా హానికరం. మధుమేహ వ్యాధిగ్రస్తులు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచని పానీయాలు తీసుకోవాలి. వేడి రోజులలో శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచేందుకు మధుమేహ వ్యాధిగ్రస్తులు చక్కెర రహిత పానీయాలు తీసుకోవాలి. వేసవిలో శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి తగినంత నీరు తాగాలి. మధుమేహ వ్యాధిగ్రస్తులు నిమ్మరసం తాగవచ్చు. నిమ్మరసంలో విటమిన్ సి ఉంటుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులలో ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అయితే నిమ్మరసం మర్చిపోయి కూడా పంచదార కలపకూడదు. వేసవిలో క్యాన్ వాటర్ తాగాలి. డబ్ వాటర్‌లో ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి శరీరంలో మినరల్ బ్యాలెన్స్‌ను నిర్వహించడానికి సహాయపడతాయి. బాటిల్ వాటర్ తాగడం వల్ల షుగర్ పెరిగే అవకాశం తక్కువ. మధుమేహ వ్యాధిగ్రస్తులు పుల్లని పెరుగు తినవచ్చు. ప్రోబయోటిక్స్‌తో లోడ్ చేయబడిన ఈ పానీయం ప్రేగుల సంరక్షణను ఉపయోగపడుతుంది. అలాగే షుగర్, ప్రెజర్, కొలెస్ట్రాల్‌ని అదుపులో ఉంచుతుంది. వేసవిలో ఉదయాన్నే కాకరకాయ రసాన్ని తాగాలి. ఈ కూరగాయల రసాలు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడమే కాకుండా, బరువు తగ్గడానికి సహాయపడతాయి. అంతేకాకుండా ఈ డ్రింక్ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది.

## వెల్లుల్లి తింటే మగవారికి సూపర్ బెనిఫిట్స్

వెల్లుల్లి అందరి వంటిళ్లలో ఎప్పుడూ కనిపించేదే. అది లేకుండా ఏ కర్రీ చేయరు. వెల్లుల్లిలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని మనం తరచుగా వింటూ ఉంటాం. శరీరంలో కొలెస్ట్రాల్ క్లియర్ చేయడంలో వెల్లుల్లి బెస్ట్ అని చెబుతుంటారు. పచ్చి వెల్లుల్లిలో అల్లిసిన్ మన బాడీకి చాలా మేలు చేస్తుంది. మన పేగులో ఉండే మంచి బ్యాక్టీరియా పోషణకు ఇది చాలా అవసరమైనది. ఫాస్ఫరస్, జింక్, పొటాషియం, సల్ఫర్ కూడా వెల్లుల్లిలో లభిస్తాయి. అలానే వెల్లుల్లిలో యాంటీమైక్రోబయల్, యాంటీవైరల్, యాంటీఫంగల్ లక్షణాలు ఉంటాయి. పురీషనాళం, రొమ్ము, పెద్దపేగు, ప్రొస్టేట్ వంటి క్యాన్సర్లకు చెక్ పెట్టడంతో ఇది సాయపడుతుంది. అందుకే మీ ఆహారంలో వెల్లుల్లి ఉండేలా చూసుకోవడం కీలకం. వెల్లుల్లి జలుబుని నివారిస్తుందని చాలా అధ్యయనాల్లో స్పష్టమైంది. ఇన్ఫెక్షన్ల నివారణకు వెల్లుల్లి ఉపయోగపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో పచ్చి వెల్లుల్లి తిని, నీళుతాగితే హైబీపీ లక్షణాలు తగ్గుతాయట వెల్లుల్లిలోని సమ్మేళనాలు కాలేయంలోని చెడు పదార్థాలను బయటకు పంపుతాయి. వెల్లుల్లి మీ ఒత్తిడి స్థాయిలను తగ్గించడంలో ఉపయోగపడుతుంది. రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో వెల్లుల్లి సాయపడుతుంది. ఇమ్యూనిటీ పెరగడాలంటే ఉదయాన్నే పచ్చి వెల్లుల్లిని నమలడం మంచిది వెల్లుల్లి పురుషులలో శక్తిని పెంచుతుంది. వీర్యంలోని నాణ్యతను కూడా రక్షిస్తుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ లైంగిక అవయవాలకు రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో ఉపకరిస్తుంది.

## చెడు కొలెస్ట్రాల్ ఎందుకు పెరుగుతోంది? దీని వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయి?



గత కొన్ని సంవత్సరాలుగా అనేక వ్యాధుల పరిధి పెరిగిపోతోంది. చెడు కొలెస్ట్రాల్ పెరగడం అనే సమస్య ఎదురవుతున్నాయి. చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. ఈ రెండు వ్యాధులు ప్రాణాంతకం. ఇప్పుడు కొలెస్ట్రాల్ పెరిగే సమస్య చిన్నవయసులోనే కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో గుండెపోటు కేసులు కూడా పెరుగుతున్నాయి. అంతకుముందు పెద్దవాళ్లు చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుందనే సమస్యతో తమ వద్దకు వచ్చేవారని, అయితే గత కొన్నేళ్లుగా 20 నుంచి 30 ఏళ్లలోపు వారిలో కూడా ఈ సమస్య కనిపిస్తోందని వైద్యులు చెబుతున్నారు. ఇంతలో చెడు కొలెస్ట్రాల్‌ను పెంచే సమస్యకు ప్రజలు ఎందుకు బలి అవుతున్నారనే ప్రశ్న తలెత్తుతుంది. ఈ విషయమై కార్డియాలజిస్ట్ డా.అజిత్ జైన్ మాట్లాడుతూ.. చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి ప్రజల అనారోగ్య జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం లేకపోవడం ప్రధాన కారణాలని చెప్పారు. చాలా సందర్భాలలో, పెరిగిన చెడు కొలెస్ట్రాల్ లక్షణాలు చాలా ఆలస్యంగా గుర్తిస్తున్నారు. అటువంటి పరిస్థితిలో ఈ పెరిగిన కొలెస్ట్రాల్ కూడా గుండెపోటుకు కారణం అవుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ ఎంత మోతాదులో ఉండాలి? కొలెస్ట్రాల్‌లో చాలా రకాలు ఉన్నాయని డాక్టర్ జైన్ వివరించారు. ఇందులో అధిక సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ అంటే మంచి కొలెస్ట్రాల్ మరియు తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ అంటే చెడు కొలెస్ట్రాల్ ఉంటాయి. శరీరంలో మంచి కొలెస్ట్రాల్ 50 లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి. అయితే చెడు కొలెస్ట్రాల్ ఎల్లప్పుడూ 100 కంటే తక్కువగా ఉండాలి. అంతకంటే ఎక్కువ ఉంటే వైద్యులను సంప్రదించాలి. చెడు కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు ఏమి జరుగుతుంది? చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల అది గుండెలోని సిరల్లో పేరుకుపోతూనే ఉంటుందని, దాని వల్ల గుండె రక్తాన్ని సరిగ్గా పంప్ చేయలేకపోయి గుండెపోటు వస్తుందని డాక్టర్ జైన్ వివరిస్తున్నారు. అయితే సరైన సమయంలో పరీక్షలు చేయించుకోవడం, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా దీన్ని అదుపులో ఉంచుకోవచ్చు. చెడు కొలెస్ట్రాల్‌ను ఎలా తగ్గించాలి. జంక్ ఫుడ్ మానుకోండి పరిమిత పరిమాణంలో మాత్రమే స్వీట్లు తినండి శారీరకంగా చురుకుగా ఉండండి తగినంత నిద్ర పొందండి ధూమపానం, మద్యపానం తగ్గించండి.

## తిన్న వెంటనే నిద్రపోవడం ఎంత ప్రమాదమో తెలుసా?



రాత్రి భోజనం చేసిన తర్వాత నేరుగా పడుకునే అలవాటు ఉంటే ఈరోజు నుంచి దీన్ని ఆపేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఇది జీర్ణవ్యవస్థకు చాలా ఇబ్బందిని కలిగిస్తుంది. తిన్న వెంటనే నిద్రపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు . అందుకే భోజనం చేసిన వెంటనే నిద్రపోకూడదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. తిన్న తర్వాత 2 నుంచి 3 గంటల గ్యాప్ ఉండాలంటున్నారు. తిన్న వెంటనే నిద్రపోవడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు: రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం మధుమేహం వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని చెబుతున్నారు నిపుణులు. ఈ అలవాటు శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచుతుంది. అందుకే తిన్న వెంటనే నిద్రపోకండి. ఇలా చేయడం వల్ల మధుమేహం, ఊబకాయం వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది జీర్ణ సమస్యలు: రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం వల్ల అనేక జీర్ణ సమస్యలు వస్తాయి. తిన్న వెంటనే నిద్రపోవడం జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం చూపుతుంది. అదే సమయంలో జీర్ణక్రియ నెమ్మదిగా ఉంటుంది. ఆహారం సరిగ్గా జీర్ణం కాక పొట్ట ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. గుండెల్లో మంట: తిన్న వెంటనే నిద్రపోవడం వల్ల గుండెల్లో మంట వస్తుంది. ఎసిడిటీ, గుండెల్లో మంట, గుండెల్లో మంట వంటి సమస్యలు కూడా వస్తాయి. మీరు ఇప్పటికే ఎసిడిటీతో బాధపడుతున్నట్లయితే మీరు తిన్న వెంటనే నిద్రపోకూడదు. జీవక్రియ సమస్యలు ఉండవచ్చు:తిన్నవెంటనే నిద్రపోవడం వల్ల జీవక్రియ సమస్యలు తలెత్తుతాయి. అలాగే, ఇది ఊబకాయం, నిద్ర మరియు ఆరోగ్య సంబంధిత సమస్యలను కలిగిస్తుంది.

## చందమామలాంటి మచ్చలేని అందం మీసొంతం కావాలంటే ఉల్లి రసం ఇలా వాడండి..



జుట్టు ఆరోగ్యంగా పెరిగేందుకు చాలా మంది ఉల్లిపాయల రసాన్ని ఉపయోగిస్తారు. అయితే ఇది జుట్టుకే కాదు చర్మానికి కూడా మేలు చేస్తుంది. చర్మంపై ఏర్పడిన మచ్చలను తొలగించడంలో ఉల్లిపాయ ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఈ రోజుల్లో చాలా మంది ముఖంపై ఎర్రటి మచ్చల సమస్యతో బాధపడుతున్నారు. ఇది ముఖం అందాన్ని తగ్గిస్తుంది. చర్మంపై ఈ మచ్చలను తొలగించడం అంత సులభం కాదు. కానీ ఉల్లిపాయ ఆ పనిని సులభతరం చేస్తుంది. అయితే దీనికి ముందు, అసలు ఇలా ఎందుకు జరుగుతుందో మీరు తెలుసుకోవాలి? ముఖంపై ఎర్రటి మచ్చలు ఏర్పడటానికి అసలు కారణం చర్మంలో మెలనిన్ స్థాయి పెరుగుదల. శరీరంలో మెలనిన్ స్థాయిలు పెరిగడం వల్ల ఇలా జరుగుతుంది. మచ్చలను తొలగించడానికి ఉల్లిపాయ రసాన్ని క్రమం తప్పకుండా ఉపయోగించవచ్చు. ఉల్లిపాయ రసంలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ పిగ్మెంటేషన్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మంపై మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. మచ్చలను తొలగించడానికి ముందుగా.. 1 నుంచి 2 చెంచాల ఉల్లిపాయ రసాన్ని తీసుకోవాలి. కాటన్ సహాయంతో ఉల్లిరసాన్ని చర్మంపై ఎర్రగా ఉన్న ప్రదేశంలో అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయాలి. సుమారు 10 నిమిషాల పాటు మసాజ్ చేసిన తర్వాత ముఖం కడుక్కోవాలి. ఇలా రోజూ చేయడం వల్ల మచ్చల సమస్య నుంచి బయటపడవచ్చు. మచ్చలను తొలగించడానికి ఉల్లిపాయ రసంతోపాటు తేనెను కూడా ఉపయోగించవచ్చు. తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది ముఖంపై మచ్చలను సులువుగా తగ్గిస్తుంది. 1 టీస్పూన్ ఉల్లిపాయ రసంలో కొద్దిగా తేనె కలపాలి. దీన్ని ముఖానికి పట్టించి 10 నిమిషాల పాటు అలాగే ఉంచి, తర్వాత నీళ్లతో ముఖాన్ని శుభ్రంగా కడిగేసుకుంటే సరి.

# వ్యాపారం

### సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు చేయాలనునే వారికి గుడ్ న్యూస్..

## ఆ బ్యాంకుల్లో ప్రత్యేక లోన్లు



ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 బడ్జెట్‌లో రూఫ్‌టాప్ సోలార్ స్కీమ్ లేదా పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనను ప్రవేశపెట్టారు. అనంతరం ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా కోటి ఇళ్లలో సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. పౌరులపై ఎలాంటి ఆర్థిక ఒత్తిడి లేదని హామీ ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం నేరుగా బ్యాంకు ఖాతాలకు, అత్యంత ప్రయోజనకరమైన బ్యాంకు రుణాలకు గణనీయమైన రాయితీలను అందిస్తుంది. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన లక్ష్యం రూ 78,000 సబ్సిడీలు. నెలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ వినియోగించే గృహాలకు మరియు 3 కేడబ్ల్యూ కంటే పెద్ద పెద్ద సిస్టమ్‌లకు ఇది వర్తిస్తుంది. 2 కిలోవాట్ల వరకు సోలార్ ప్యానెళ్లకు కిలోవాట్‌కు రూ.30,000, 3 కిలోవాట్ల వరకు ప్యానెళ్లకు రూ.18,000 సబ్సిడీని పొందేందుకు అర్హత ఉంటుంది. అయితే గృహాలు 3 కేడబ్ల్యూ సామర్థ్యం వరకు రెసిడెన్షియల్ ఆర్‌టీఎస్ సిస్టమ్‌లను ఇన్‌స్టాల్ చేయడానికి 7 శాతం కంటే తక్కువ రేట్లతో, ఎటువంటి అనుషంగిక అవసరాలు లేకుండా తక్కువ-వడ్డీ రుణ ఉత్పత్తులను ఇప్పటికే పొందవచ్చు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 3 కేడబ్ల్యూ సౌర పైకప్పు వ్యవస్థను స్థాపించడానికి లోన్ అందిస్తుంది. ఎంఎన్‌ఆర్‌ఈ ద్వారా అవసరమైన సాధ్యాసాధ్యాల అంచనాలను పూర్తి చేసిన తర్వాత చెల్లింపు నేరుగా విక్రేత లేదా ఈపీసీ కాంట్రాక్టర్‌కు జారీ చేస్తారు. రుణం మొత్తాన్ని, రుణగ్రహీత మార్జిన్‌ను చెల్లించడానికి రుణగ్రహీత తప్పనిసరిగా లోన్ ఖాతా నంబర్‌ను సూచించడం ద్వారా సబ్సిడీని క్లెయిమ్ చేయాలి. గరిష్ట రుణ మొత్తం రూ. 2 లక్షలుగా ఉంటుంది. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 3 కేడబ్ల్యూ వరకు సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్‌కు లోన్ అందిస్తుంది. చెల్లింపు నేరుగా విక్రేతకు లేదా ఈపీసీ కాంట్రాక్ట్ యజమానికి చేస్తారు. బ్రాంచ్ విక్రేత/ఈపీసీ కాంట్రాక్టర్‌కు సరఫరా ఆర్డర్‌ను ఇస్తుంది. ఇన్‌స్టాలేషన్, రుణగ్రహీత నుంచి సంతృప్తి పత్రాన్ని స్వీకరించిన తర్వాత మాత్రమే చెల్లింపు చేయాలి. ఎంఎన్‌ఆర్‌ఈ రెగ్యులేషన్ ప్రకారం అవసరమైన సాధ్యత అంచనాలను ఇన్‌స్టాల్ చేసి సమర్పించిన తర్వాత నేరుగా విక్రేత లేదా ఈపీసీ కాంట్రాక్టర్‌కు చెల్లింపు ఇవ్వాలి. గరిష్ట రుణ మొత్తం రూ. 6 లక్షల వరకూ లోన్లు ఇస్తుంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ 10 కేడబ్ల్యూ వరకు సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్ కోసం లోన్ ఇస్తుంది. ఎంఎన్‌ఆర్‌ఈ ద్వారా అవసరమైన సాధ్యాసాధ్యాల మూల్యాంకనాలను దాఖలు చేసిన వెంటనే రుణగ్రహీతకు సంబంధించిన సహకారంతో సహా రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్ కోసం రుణ మొత్తం విక్రేత లేదా ఈపీసీ కాంట్రాక్టర్‌కు చెల్లిస్తారు. రుణగ్రహీత లేదా విక్రేత తప్పనిసరిగా లోన్ ఖాతా నంబర్‌ను పేర్కొనడం ద్వారా సబ్సిడీని క్లెయిమ్ చేయాలి. గరిష్ట రుణ మొత్తం రూ. 6 లక్షలుగా ఉంటుంది. కెనరా బ్యాంక్3 కేడబ్ల్యూ వరకు సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్ కోసం లోన్ ఇస్తుంది. అవసరమైన అన్ని లోన్ డాక్యుమెంట్‌లు పూర్తయిన తర్వాత విక్రేత/ఈపీసీ కాంట్రాక్టర్ రుణ మొత్తాన్ని, ఏదైనా సంబంధిత మార్జిన్‌ను నేరుగా అందుకుంటారు. గరిష్ట రుణ మొత్తం రూ. 2 లక్షల వరకు లోన్ ఇస్తుంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 3 కేడబ్ల్యూ వరకు సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్ కోసం లోన్ ఇస్తుంది. అవసరమైన అన్ని లోన్ డాక్యుమెంట్‌లు పూర్తయిన తర్వాత విక్రేత/ఈపీసీ కాంట్రాక్టర్ రుణ మొత్తాన్ని , ఏదైనా సంబంధిత మార్జిన్‌ను నేరుగా అందుకుంటారు. గరిష్ట రుణ మొత్తం రూ. 2 లక్షల వరకు అందిస్తుంది.

## రైలు ఎక్కే ముందు ఈ ఒక్క యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి..



ప్రపంచంలో అతిపెద్ద రైల్వే వ్యవస్థలో ఇండియన్ రైల్వే 4వ స్థానంలో ఉంటుంది. ఇండియన్ రైల్వేస్ ద్వారా ప్రతీ రోజూ ఏకంగా 2.5 కోట్ల మంది ప్రయాణిస్తుంటారు. ఈ సంఖ్య కొన్ని దేశాల జనాభాతో సమానం. దేశవ్యాప్తంగా ప్రతీరోజూ కోట్లాది మంది ప్రజలను ఒకచోటు నుంచి మరో చోటుకి ప్రయాణికులను, వస్తువులను ఇండియన్ రైల్వే చేరవేస్తుంది. వేలాది మందికి ఉపాధి సైతం కల్పిస్తున్నారు. తక్కువ ధరలో ఎక్కువ దూరం ప్రయాణించే అవకాశం కూడా ఉండడంతో ఎక్కువ మంది రైల్వేలను ఆశ్రయిస్తుంటారు. ఇక రైళ్లలో ప్రయాణించే సమయంలో కొన్ని సమస్యలు కూడా ఎదురవుతుంటాయి. అయితే మనలో కొందరు ఈ సమస్యలను చూసి చూడనట్లు వదిలేస్తాం. మరికొందరు మాత్రం ఫిర్యాదు చేసి ఆ సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేస్తారు. అయితే మరికొందరు మాత్రం ఫిర్యాదు చేయాలని ఉన్నా ఎలా చేయలో తెలియక వదిలేస్తుంటారు. అయితే ఈ సమస్య పరిష్కారానికి ఇండియన్ రైల్వే ఓ మొబైల్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని మీకు తెలుసా.? నిజానికి ఈ యాప్ ఎప్పుడో అందుబాటులో ఉన్నా మనలో చాలా మంది తెలియదు. రైలు ఎక్కే ముందు ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే చాలు ప్రయాణ సమయంలో మీరు ఎలాంటి ఇబ్బంది ఎదుర్కొన్నా, రైల్వే సేవల్లో ఏవైనా లోపం ఉన్నా వెంటనే మొబైల్ యాప్‌తోనే ఫిర్యాదు చేయొచ్చు. ఈ యాప్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. రైల్ మదద్ పేరుతో ఈ యాప్‌ను ఇండియన్ రైల్వే అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్లేస్టోర్ నుంచి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. రైల్వే ప్రయాణంలో మీకు ఏదైనా సమస్య ఉన్నట్లయితే వెంటనే యాప్‌లో ఫిర్యాదు చేయొచ్చు. సమస్యకు సంబంధించిన ఫొటోలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయొచ్చు. మీ మొబైల్ నెంబర్ ఎంటర్ చేసిన వెంటనే అధికారులు మీ ఫిర్యాదును స్వీకరించి, కొన్ని గంటల్లోనే సమస్య పరిష్కారానికి మార్గం చూపుతారు. ఇకపై ఎప్పుడు రైల్వే ప్రయాణం చేయాలనుకున్న వెంటనే ఈ యాప్‌ను డౌల్‌లోడ్ చేయండి.

## భారీగా పెరగనున్న ఎలక్ట్రిక్ వాహనాల ధరలు.. కారణమిదే..!

పర్యావరణ పరిరక్షణ, పెట్రోలు వాడకం తగ్గించడం, సహజ వనరుల రక్షణ కోసం ఈ వాహనాల వినియోగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ఎలక్ట్రిక్ వాహనాల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఆ వాహనాలను కోనుగోలు చేసిన వారికి సబ్సిడీ అందజేస్తుంది. ఇందుకోసం బడ్జెట్ లో ప్రత్యేకంగా కేటాయింపులు చేపట్టింది. ఆధునిక ఫీచర్లు, అందమైన లుక్ తో ఆకట్టుకుంటున్న ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను కోనుగోలు చేయడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. ఇదిలా ఉండగా, త్వరలో ఎలక్ట్రిక్ వాహనాల ధరలు పెరిగనున్నాయి. కొనుగోలుదారుల అభిరుచికి అనుగుణంగా వివిధ కంపెనీలు అనేక ఎలక్ట్రిక్ వాహనాలను మార్కెట్ లోకి విడుదల చేస్తున్నాయి. కొనుగోలుదారులకు వివిధ ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. నెలవారీ వాయిదాల పద్ధతిలో కూడా అందజేస్తున్నాయి. ఒక్కసారి చార్జింగ్ చేస్తే దాదాపు 70 నుంచి వంద కిలోమీటర్ల మైలేజీ ఇస్తున్న ఈ వాహనాలకు మార్కెట్లో డిమాండ్ కూడా భారీగా ఉంది.

### ఆదాయపు పన్ను చట్టంలో ఆ సెక్షన్లతో బోలెడంత రక్షణ..

## ఆదాయపు పన్ను ఆదా చేసుకోండిలా..!




ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున పన్ను చెల్లింపుదారులు తమ పన్నులను తగ్గించుకోవడానికి వివిధ పద్ధతులను అన్వేషిస్తున్నారు. భారతదేశంలోని ఆదాయపు పన్ను చట్టాలు మీ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని తగ్గించడానికి అనేక మార్గాలను అందిస్తాయి. అయినప్పటికీ జాతీయ పెన్షన్ ప్లాన్‌లు, జీవిత బీమా, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లు పెట్టుబడుల కోసం సెక్షన్ 80సీ ద్వారా అందించబడిన రూ. 1.5 లక్షల మినహాయింపు గురించి చాలా మంది పన్ను చెల్లింపుదారులకు తెలుసు మరియు ఉపయోగించుకుంటారు. అయితే చాలా మంది పన్ను ఆదా చేసే అవకాశాలన్నింటినీ ఉపయోగించుకోవడంలో నిర్లక్ష్యం చేస్తారు. అదనపు ప్రత్యామ్నాయాల గురించి మాకు తెలియకపోవడంతో చాలా మంది నష్టపోతారు. అందువల్ల ఆదాయపు పన్నును ఆదా చేసే ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ల గురించి తెలుసుకుందాం. సెక్షన్ 80 సీసీడీ జాతీయ పెన్షన్ పథకాలకు (ఎన్‌పీఎస్) విరాళాలు పన్ను మినహాయింపుకు అర్హులు. ఈ సెక్షన్ కింద మినహాయింపు పరిమితి రూ. 50,000. ఇది సెక్షన్ 80సీ కింద అనుమతించబడిన రూ. 1,50,000 మొత్తం తగ్గింపు పరిమితి అదనంగా వస్తుంది. సెక్షన్ 80డీ ఆరోగ్య బీమా ప్రీమియంలు, వైద్య ఖర్చులు పన్ను మినహాయింపులుగా క్లెయిమ్ చేయవచ్చు. పన్ను చెల్లింపుదారుల వయస్సు, రకాన్ని బట్టి మినహాయింపు పరిమితులు రూ. 25,000, రూ. 50,000, రూ. 75,000 లేదా రూ. 1 లక్ష వరకూ ఉంటాయి. సెక్షన్ 80డీడీ వైకల్యాలున్న మీపై ఆధారపడిన వారి సంరక్షణ, రికవరీపై చెల్లించే ఖర్చుల కోసం, మీకు పన్ను మినహాయింపులకు అర్హత ఉంటుంది. 40 శాతం నుంచి 80 శాతం వైకల్యం ఉన్నవారికి మినహాయింపు పరిమితి రూ. 75,000గా ఉంది. 80 శాతం కంటే ఎక్కువ బలహీనత ఉన్నవారికి ఇది రూ. 1,25,000 వరకూ ఉంది. సెక్షన్ 80 డీడీబీ నిర్దిష్ట వ్యాధుల కారణంగా తమకు లేదా వారి కుటుంబాలకు వైద్య ఖర్చులు చేసే పన్ను చెల్లింపుదారులు పన్ను మినహాయింపులను క్లెయిమ్ చేయడానికి అర్హత ఉంటుంది. మినహాయింపు పరిమితి రూ. 40,000, వృద్ధుల విషయంలో ఇది రూ. 10,00,000 వరకూ ఉంటుంది. సెక్షన్ 80 ఈ విద్యా రుణాలపై చెల్లించే వడ్డీ పన్నుల నుండి మినహాయింపునిస్తారు. పన్ను చెల్లింపుదారు, వారి జీవిత భాగస్వామి, వారి పిల్లలు లేదా చెల్లింపుదారు చట్టబద్ధమైన సంరక్షకుడిగా ఉన్న విద్యార్థి ఉన్నత విద్య కోసం తీసుకున్న రుణాలు మినహాయింపుకు అర్హులు. దీనికి మినహాయింపులపై గరిష్ట పరిమితి లేదు. అయితే కొన్ని అవసరాలు తప్పనిసరిగా నెరవేర్చబడాలి. సెక్షన్ 80 ఈఈ నిబంధన మొదటిసారి గృహ కొనుగోలుదారులకు పన్నుల నుంచి మినహాయింపులను అందిస్తుంది. ఈ మొత్తం ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 24 ప్రకారం గృహ రుణ వడ్డీ చెల్లింపు కోసం అనుమతించబడిన గరిష్టంగా రూ. 2 లక్షలకు మించి ఉంది. మినహాయింపు పరిమితి రూ. 50,000గా ఉంది. సెక్షన్ 80 జీ పన్ను చెల్లింపుదారులు గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థలకు అందించిన విరాళాలను తీసివేయవచ్చు. ఈ నిబంధన వ్యక్తులు, కంపెనీలను వర్తిస్తుంది. బ్యాంక్ బదిలీలతో సహా డిజిటల్ పద్ధతుల కోసం తీసేసిన విరాళాల మొత్తానికి గరిష్ట పరిమితి లేదు. అయినప్పటికీ, నగదు విరాళాలపై వార్షిక పరిమితి రూ. 2000గా ఉంది. సెక్షన్ 80 జీజీ వ్యక్తులు తమ గృహాలకు చెల్లించే అద్దెకు తగ్గింపునకు అర్హత ఉంటుంది. కార్మికుడికి వారు నివసించే లేదా పని చేసే ప్రాంతంలో నివాస స్థలం లేకుంటే, వారి యజమాని నుంచి హెచ్ఆర్ఏ పొందకపోతే ఈ మినహాయింపు అందుబాటులో ఉంటుంది. మినహాయింపు పరిమితి కొన్ని అవసరాలకు లోబడి ఉంటుంది. సెక్షన్ 80 జీజీఏ వ్యక్తులు, కార్పొరేషన్‌లు శాస్త్రీయ అధ్యయనాలు లేదా గ్రామీణాభివృద్ధిలో పాలుపంచుకున్న సంస్థలకు ఇచ్చే విరాళాలను తీసివేయవచ్చు. గుర్తింపు పొందిన సంస్థ లేదా సమూహానికి విరాళం ఇవ్వాలి. తగ్గింపు పరిమితి మొత్తం అందించిన మొత్తం లేదా రూ. 10,000, ఏది తక్కువ అయితే అది ఉంటుంది. సెక్షన్ 80 జీజీబీ భారతదేశంలో రాజకీయ పార్టీలు లేదా ఎలక్టోరల్ ట్రస్టులకు ఇచ్చే విరాళాలకు పన్ను మినహాయింపు ఉంటుంది. దీనికి తగ్గింపులపై గరిష్ట పరిమితి లేదు.

## గృహ రుణాలు తీసుకునే వారికి ఆ బ్యాంక్ శుభవార్త.. భారీగా వడ్డీ రేట్ల తగ్గింపు



ప్రతి వ్యక్తికి జీవితంలో సొంతిల్లు కట్టుకోవడం అనేది ఒక పెద్ద మైలురాయిగా ఉంటుంది. ఇల్లు కొనాలనే కలను సాధించాలనుకునే వారి కోసం బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీఓఐ) కీలక చర్యలు తీసుకుంది. బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల గృహ రుణాలపై తక్కువ వడ్డీ రేటును ప్రకటించింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా గృహ రుణాలపై 0.15 శాతం వడ్డీ రేటును తగ్గిస్తుందని పేర్కొంది. ప్రస్తుతం 8.45 శాతం ఉన్న వడ్డీ రేటును ప్రస్తుతం 8.3 శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీ తగ్గింపు నిర్ణయం గృహ కొనుగోలుదారులను ఆకర్షిస్తుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ తగ్గింపును గురించి వివరాలను తెలుసుకుందాం. బ్యాంకు ఆఫ్ ఇండియా అందించే గృహ రుణాల పథకం ఈ నెలాఖరు వరకు అమలులో ఉంటుంది. అలాగే ఈ బ్యాంకు తాజాగా ప్రాసెసింగ్ రుసుములు కూడా మాఫీ చేస్తుంది. ముఖ్యంగా ఇతర బ్యాంకులకు పోటీనిచ్చేలా 8.3 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటి ప్రముఖ బ్యాంకుల్లో కనీస రేటు 8.4 శాతంగా ఉంది. సోలార్ ప్యానెల్స్‌పై ఆఫర్లు రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్లకు 7 శాతం ప్రత్యేక వడ్డీ రేటు సౌకర్యాన్ని కూడా అందిస్తున్నామని, ప్రాసెసింగ్ రుసుమును కూడా మినహాయిస్తున్నట్లు బ్యాంకు ఆఫ్ ఇండియా తెలిపింది. ఈ పథకం కింద సోలార్ రూఫ్‌టాప్‌ను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఉన్న వ్యక్తులు గరిష్టంగా 120 నెలల రీపేమెంట్ వ్యవధితో ప్రాజెక్ట్ వ్యయంలో 95 శాతం వరకు ఫైనాన్స్ పొందవచ్చు. అలాగే రుణ ప్యాకేజీ ఓవర్‌డ్రాఫ్ట్ సదుపాయంతో కూడా వస్తుంది. బ్యాంకు ఆఫ్ ఇండియా గృహ కొనుగోలు దారులకు సౌకర్యవంతమైన, సమగ్రమైన ఆర్థిక సహాయ వ్యవస్థను అందిస్తుంది. గృహ నిర్మాణం, పునర్నిర్మాణం మరియు ఫర్నిచర్ ఖర్చులను కవర్ చేయడంతో పాటు హోమ్ లోన్ ఆఫర్ సంప్రదాయ ఫైనాన్సింగ్‌కు మించి దాని పరిధిని విస్తరించింది. గృహ రుణాలకు వర్తించే అదే వడ్డీ రేటుతో రూ. 10 లక్షల వరకు రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేయడానికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా స్వచ్ఛమైన, పునరుత్పాదక ఇంధన పరిష్కారాలను ప్రోత్సహించడం బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్ష్యంగా పెట్టుకుందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.

## వ్యాపారం కోసం రుణం కావాలా.? ఎలాంటి గ్యారెంటీ లేకుండానే..

వ్యాపారం చేయాలని ప్రతీ ఒక్కరికీ ఉంటుంది. ఉద్యోగం చేస్తున్న ప్రతీ ఒక్కరూ ఏదో ఒక రోజు వ్యాపారం మొదలుపెట్టాలని ఆశతో ఉంటారు. అయితే ఆర్థికంగా ఇబ్బందులు వ్యాపారానికి కావాల్సిన నిధులు లేకపోవడంతో వెనుకడుగు వేస్తుంటారు. లోన్ కోసం చూస్తుంటారు. అయితే బ్యాంకులు వసూలు చేసే అధిక వడ్డీకి భయపడి కూడా వెనుకడుడు వేస్తుంటారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఇలాంటి వారి కోసమే ఓ మంచి పథకాన్ని తీసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వం 2015లో పీఎం ముద్ర యోజన పేరుతో ఓ పథాకన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ పథకంతో వ్యాపారం చేయాలనుకునే వారికి రూ. 50 వేల నుంచి రూ. 10 లక్షల వరకు రుణం పొందొచ్చు. ఈ రుణం తీసుకునేందుకు ఏ విధమైన సెక్యూరిటీ లేదా కొల్లాటెరల్ సెక్యూరిటీ అవసరం లేదు. ఎలాంటి షరతులు లేకుండానే రుణం పొందే అవకాశం కల్పించారు. ముద్ర యోజన లోన్‌ను మొత్తం మూడు కేటగిరీల్లో ఇస్తారు. ఇందులో మొదటిది శిషు లోన్. ఈ కేటగిరీలో రూ.50 వేల వరకు రుణాన్ని అందిస్తారు. రెండోది కిశోర్ లోన్ ఇందులో రూ. 5లక్షల వరకు రుణం ఇస్తారు. ఇక మూడోది తరుణ్ లోన్ ఇందులో రూ. 10లక్షల వరకు రుణాన్ని అందిస్తారు. లోన్ కేటగిరీ అనేది వ్యాపారంపై ఆధారపడి ఉంటుంది. ఇక ముద్రలోన్ యోజనకు దరఖాస్తు చేసుకోవాలంటే ముందుగా దరఖాస్తుదారుడు భారత పౌరుడై ఉండాలి. అలాగే అంతకు ముందు ఎలాంటి బ్యాంక్ డీఫాల్ట్ హిస్టరీ ఉండకూడదు. దరఖాస్తు దారుడు వయసు కచ్చితంగా 18 ఏళ్లు నిండి ఉండాలి. ఈ రుణం పొందడానికి ఎలాంటి ప్రాసెసింగ్ ఫీజు అవసరం ఉండదు. రుణం తీసుకున్న తర్వాత తిరిగి రుణాన్ని ఏడాదినుంచి5ఏళ్లు వరకు తిరిగి చెల్లించవచ్చు. ఒకవేళ5ఏళ్లలో తిరిగి చెల్లించకపోతే మరికొంత కాలం కూడా పొడిగించుకోవచ్చు. ఇక లోన్ పొందడానికి ఆధార్ కార్డు, పాన్ కార్డు బిజినెస్ అడ్రస్ ప్రూఫ్, ఐటీ రిటర్న్ కాపీ, సెల్ఫ్ ట్యాక్స్ రిటర్న్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో అవసరం ఉంటాయి. పూర్తి వివరాలు, లోన్ దరఖాస్తు చేసుకోవడానికి అధికారిక వెబ్‌సైట్‌ను చెక్ చేయండి.

## పాన్ కార్డ్ లేకపోతే ఏయే పనులు నిలిచిపోతాయి..?

పాన్ కార్డ్ రోజువారీ జీవితంలో చాలా ముఖ్యమైనది. ఇది ఒక ముఖ్యమైన పత్రం. అనేక లావాదేవీలకు పాన్ అవసరం. పాన్ కార్డు తప్పనిసరి. నిర్దిష్ట పరిమితి తర్వాత లావాదేవీలకు పాన్ కార్డ్ అవసరం. మీరు పెద్ద మొత్తాలకు పాన్ కార్డ్ అందించకపోతే, మీ లావాదేవీ ఆగిపోవచ్చు. పాన్ పూర్తి చేస్తే తప్ప తదుపరి ప్రాసెసింగ్ పూర్తి కాదు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ దీని కోసం కొన్ని మార్గదర్శకాలను నిర్దేశించింది. పాన్ కార్డ్ పౌరులకు ఆదాయపు పన్ను ఖాతాను అందిస్తుంది. ఇది 10-అంకెల ఆల్ఫాన్యూమరిక్ ప్రత్యేక కోడ్‌ని కలిగి ఉంటుంది. మీరు పాన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసినప్పుడు మీకు లామినేటెడ్ ప్లాస్టిక్ కార్డ్‌పై ముద్రించిన ప్రత్యేకమైన 10-అంకెల గుర్తింపు సంఖ్య అందుకుంటారు. ఏ ఇద్దరు పన్ను చెల్లింపుదారులకు ఒకే పాన్ కార్డ్ నంబర్ ఉండదు. అనేక పనులకు పాన్ కార్డ్ చాలా ముఖ్యమైనది. ముఖ్యంగా ఆర్థిక లావాదేవీల కోసం పాన్ ఎక్కువగా ఉపయోగిస్తుంటాము. ఇందుకోసం పాన్ కార్డు తప్పనిసరి ద్విచక్ర వాహనాలు కాకుండా ఇతర వాహనాల అమ్మకం లేదా కొనుగోలు కోసం సహకార ఖాతాలో టర్మ్ పొదుపు కోసం, నిర్ణీత కాలానికి బ్యాంకు పొదుపు ఖాతాలకు క్రెడిట్ లేదా డెబిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసినప్పుడు నియంత్రిత బ్రోకర్లు, సంస్థలు, ఏజెంట్ల నుండి డీమ్యాట్ ఖాతా తెరవడానికి హోటల్ లేదా రెస్టారెంట్‌లో రూ. 50,000 కంటే ఎక్కువ మొత్తం బిల్లును చెల్లించడానికి తప్పనిసరి విదేశీ ప్రయాణం, విదేశీ కరెన్సీ కొనుగోలు కోసం రూ.50,000 కంటే ఎక్కువ మొత్తం లావాదేవీ ఉంటే మ్యూచువల్ ఫండ్ పథకంలో యూనిట్ కొనుగోలు కోసం రూ. 50,000 కంటే ఎక్కువ ఖర్చు నుండి బాండ్లను కొనుగోలు చేయడానికి రూ. 50,000 లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు చేయడం కో-ఆపరేటివ్ బ్యాంక్‌తో సహా మరే ఇతర బ్యాంకులోనైనా ఒకే రోజులో 50,000 వేల లావాదేవీలు బ్యాంక్ డ్రాఫ్ట్ లేదా ఇతర లావాదేవీల కోసం ఒక రోజులో రూ. 50,000 కంటే ఎక్కువ నగదు 50,000 లేదా ఒక ఆర్థిక సంవత్సరంలో ఏదైనా బ్యాంకింగ్ కంపెనీ, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ, కో-ఆపరేటివ్ బ్యాంక్, పోస్టాఫీసులో మొత్తం రూ. 5 లక్షలు ఉన్నప్పుడు ఆర్థిక సంవత్సరంలో రూ.50,000 కంటే ఎక్కువ జీవిత బీమా ప్రీమియం, షేర్ల కొనుగోలు, అమ్మకం కోసం రూ.1 లక్ష లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు ఏదైనా స్థిరాస్తి అమ్మకం లేదా కొనుగోలు కోసం 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ

## మీ పీఎఫ్‌పై వడ్డీ ఎంత వస్తుందో తెలుసా? వడ్డీ రాబడిపై కీలక విషయాలివే





ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్) అనేది కేంద్ర ప్రభుత్వ మద్దతుతో ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ఉండే పదవీ విరమణ పొదుపు పథకం. ఇది అన్ని కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రైవేట్ రంగ కార్మికులకు అందుబాటులో ఉంటుంది. ప్రతి నెల, ఒక ఉద్యోగి వారి ప్రాథమిక జీతం, డియర్‌నెస్ అలవెన్స్‌లో 12 శాతాన్ని ఈపీఎఫ్ పొదుపులకు అందజేస్తారు. అంతే మొత్తంగా యజమాని కూడా సహకారం అందిస్తారు. అయితే ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) వడ్డీ రేటును ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) ఏటా ప్రకటిస్తుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఈఫీఎఫ్ వడ్డీ రేటు 8.25 శాతంగా ఉంది. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) పరిధిలోకి వచ్చే సంస్థల్లో నియమించిన ఉద్యోగుల కోసం ఈపీఎఫ్ ఒక పొదుపు పథకంగా పనిచేస్తుంది. ఈపీఎఫ్ స్కీమ్‌కు అనుగుణంగా ఉద్యోగి, యజమాని ఇద్దరూ ఈ పథకానికి సమాన విరాళాలు అందించాలి. పదవీ విరమణ తర్వాత ఉద్యోగి వారి సొంత విరాళాలు, యజమానికి సంబంధించిన విరాళాలు, రెండు మొత్తాలపై పెరిగిన వడ్డీతో కూడిన మొత్తం చెల్లింపును అందుకుంటారు. వడ్డీ లెక్కింపు ఇలా ఈపీఎఫ్ వడ్డీని నెలవారీగా కలుపుతారు. అంటే ఒక నిర్దిష్ట నెలలో సంపాదించిన వడ్డీ అసలు మొత్తానికి జోడిస్తారు. తదుపరి నెల వడ్డీ ఈ అధిక మొత్తంపై లెక్కిస్తారు. అయితే వడ్డీ మీ ఈపీఎఫ్ ఖాతాలో సంవత్సరానికి ఒకసారి మాత్రమే ఆర్థిక సంవత్సరం మార్చి 31న జమ చేస్తారు. నెలవారీ వడ్డీ రేటును పొందడానికి వార్షిక వడ్డీ రేటు (8.25 శాతం)ని 12తో భాగించాలి. (ఇది దాదాపు 0.67%). ప్రతి నెల, మీ నెలవారీ సహకారాన్ని మునుపటి నెల ముగింపు బ్యాలెన్స్‌కి జోడించాలి. కొత్త బ్యాలెన్స్‌ని నెలవారీ వడ్డీ రేటుతో గుణించాలి. ఆ నెలలో సంపాదించిన వడ్డీని లెక్కించాలి. నెలకు ముగింపు బ్యాలెన్స్‌ని పొందడానికి కొత్త బ్యాలెన్స్‌కు పొందిన వడ్డీని జోడించాలి. ఉదాహరణకు మొదటి నెల ప్రారంభ సహకారం రూ. 10,000 అని అనుకుందాం, ఎటువంటి వడ్డీ లేకుండా. తదుపరి నెలలో తాజా సహకారం కారణంగా ప్రారంభ బ్యాలెన్స్ రెట్టింపు అవుతుంది. అందువల్ల లెక్కింపు రూ. 20,000గా పరిగణిస్తారు. ఆర్జించిన వడ్డీ రూ. 137.5 (20000 8.25 శాతం)/12, రూ. 137కి పూర్తి అవుతుంది. ఈ ప్రక్రియ ప్రతి తదుపరి నెలకు పునరావృతమవుతుంది. ఇలా సంవత్సరం చివరిలో అన్ని నెలవారీ బ్యాలెన్స్‌లను సంగ్రహించడం ద్వారా పొందిన చివరి వార్షిక వడ్డీ మొత్తం లెక్కిస్తారు. ఈ విధానం మీకు సాధారణ ఆలోచనను అందించినప్పటికీ వాస్తవ గణనలో కొన్ని వైవిధ్యాలు ఉంటాయి. మరింత ఖచ్చితమైన గణన కోసం మీరు ఈపీఎఫ్ఓ ??ఆన్‌లైన్ సేవలను ఉపయోగించవచ్చు లేదా ఆర్థిక సలహాదారుని సంప్రదించవచ్చు.

# చందన

# నీకు నువ్వే సాయం చేసుకో

‘లెట్ ఈషా హెల్ప్ ఈషా’ అనుకుందామె. 16 ఏళ్ల వయసులో తనకు ‘బైపోలార్ డిజార్డర్’ ఉందని డాక్టర్లు చెప్పాక ఈషా వినోద్ చోప్రా తనకు తనే సాయం చేసుకోవాలని నిర్ణయించుకుంది. ఆ డిజార్డర్‌తో పోరాటం చేస్తూనే స్త్రీల మానసిక సమస్యల పై చైతన్యం కలిగిస్తోంది. దర్శకుడు విధు వినోద్ చోప్రా కుమార్తె అయిన ఈషా మానసిక సమస్యతో తన పోరాటంపై తాజాగా ‘ఫైండింగ్ ఆర్డర్ ఇన్ డిజార్డర్’ పుస్తకాన్ని వెలువరించింది. అందరూ తెలుసుకోవాల్సిన సంగతులు ఇందులో ఉన్నాయి. భారతదేశంలో 2023 సంవత్సరంలో జరిగిన అంచనా ప్రకారం 7 కోట్ల మంది మానసిక ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు. వీరిలో స్త్రీల శాతం తక్కువ కాదు. మానసిక సమస్యలు 14 ఏళ్ల వయసు నుంచి కనిపిస్తాయి. 25 ఏళ్ల వయసుకు పూర్తిగా వ్యక్తమవుతాయి. కాబట్టి 14 నుంచి 25 ఏళ్ల మధ్య వయసులో పిల్లల్ని పరిశీలిస్తూ వారి సమస్యను తల్లిదండ్రులు గుర్తించగలిగితే చాలా వరకూ ఆ పిల్లలకు తమ సమస్య అర్థమయ్యి దానిని ఎలా ఎదుర్కోవాలో తెలుస్తుంది. కాని దురదృష్టవశాత్తు ఈ ఎరుక ఉన్న తల్లిదండ్రులు తక్కువ. స్కూల్ టీచర్లు తక్కువ. ‘అందుకే నేను ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేటర్‌గా నా జీవితాన్ని గడపదలుచుకున్నాను. అందుకు అవసరమైన కోర్సును కెనడాలో పూర్తి చేసే దశలో ఉన్నాను. పిల్లల మానసిక సమస్యలనే కాదు... పిల్లలు నార్మల్‌గా ఉండి తల్లిదండ్రులు మానసిక సమస్యలతో బాధ పడుతున్నా పిల్లల జీవితం పెను ఒత్తిడికి లోనవుతుంది. స్కూల్ టీచర్లు ఇలాంటి సమయంలో పిల్లలకు అండగా ఉండాలి. అయితే స్కూల్ టీచర్లకు అలాంటి ట్రయినింగ్ ఉండటం లేదు’ అంటుంది ఈషా వినోద్ చోప్రా.సుప్రసిద్ధ దర్శకుడు విధు వినోద్ చోప్రా, అతని రెండవ భార్య షబ్నమ్ సుఖదేవ్‌ల సంతానం ఈషా. వారు తర్వాతి కాలంలో విడాకులు తీసుకున్నారు. ‘మా తాతగారు (అమ్మ తండ్రి) ఎస్.సుఖదేవ్ గొప్ప డాక్యుమెంటరీ ఫిల్మ్‌మేకర్. ఆయనకు మానసిక సమస్యలు ఉండేవని తర్వాత తెలిసింది. నా సమస్యకు మూలం అక్కడే ఉండొచ్చు’ అంటుంది ఈషా.బైపోలార్ డిజార్డర్.. ఉన్నట్టుండి బోలెడంత ఉత్సాహం రావడం, భారీ పనులు సంకల్పించడం, అతిగా మాట్లాడటం, నిద్ర పోలేక పోవడం, అయినప్పటికీ ముఖం తాజాగా ఉండటం... ఇది బైపోలార్






డిజార్డర్‌లో ‘మేనియా’ దశ. మరి కొన్నాళ్లకు హటాత్తుగా దేనిమీదా ఆసక్తి లేకపోవడం, నిర్లిప్తత, నిద్ర లేమి, ఏ పనీ సరిగా చేయలేకపోవడం.. ఇది ‘డిప్రెషన్’ దశ. ఈ రెండు దశల మధ్య ఊగిసలాడుతూ మధ్యలో నార్మల్‌గా ఉంటూ మానసికంగా అవస్థ పడే స్థితే ‘బైపోలార్ డిజార్డర్’. ‘నా పదహారవ ఏట డాక్టర్లు దీనిని గుర్తించారు. దీనిని ఎదుర్కొనడానికి సిద్ధమవమన్నారు’ అని తెలిపింది ఈషా.నీకు నువ్వే సాయం చేసుకో.. ‘మానసిక సమస్యలు వచ్చినప్పుడు ఎవరైనా సరే మొదట తమ మీద తాము విశ్వాసం నిలుపుకోవాలి. పెద్ద కొంపలేం మునగలేదు.. నేనూ అందరిలాంటి వ్యక్తినే... ఇది ఉన్నట్టుగానే గుర్తించక నీ పనిలో పడు అని ధైర్యం చెప్పుకోవాలి. ఆ తర్వాత వైద్య చికిత్సను పూర్తిగా విశ్వసించి డాక్టర్లు చెప్పినట్టు వినాలి. ఇవేవి సరిగా చేయకపోయినా ఇబ్బందిలో పడతాం’ అంటుంది ఈషా. ‘నాకు డిజార్డర్ ఉందని తెలిశాక దాన్ని ఆర్డర్‌లో పెట్టడానికి నాలోని సృజనాత్మక శక్తులన్నీ వెలికి తీశాను. కథక్ నేర్చుకున్నాను. పెయింటింగ్ నేర్చుకున్నాను. మానసిక సమస్యలకు సంబంధించిన రీసెర్చ్ చేశాను. మానసిక సమస్యల చైతన్యానికై ప్రచార కర్తగా మారాను. ఈ పనులన్నీ నా సమస్యను అదుపు చేయగలిగాయి. ఒక రకంగా చెప్పాలంటే బైపోలార్ డిజార్డర్ నా జీవితాన్ని ఆర్డర్‌లో పెట్టుకునే శక్తి నాకు ఇచ్చింది. అందుకే నా అనుభవాల గురించి రాసిన పుస్తకానికి ‘ఫైండింగ్ ఆర్డర్ ఇన్ డిజార్డర్’ అనే పేరు పెట్టాను’ అంటోంది ఈషా.గట్టి బంధాలు.. ‘హార్వర్డ్ యూనివర్సిటీలో జరిగిన ఒక పరిశోధన ప్రకారం గట్టి మానవ సంబంధాలు ఉన్నవారు ఎక్కువ ఆయుష్షుతో ఉంటున్నారట. మానసిక సమస్యలు ఉన్న పేషెంట్లను చూసుకునే తల్లిదండ్రులు, కేర్‌గివర్లు ఎంత ప్రేమగా ఉంటే పేషంట్లకు అంత ధైర్యం దక్కుతుంది. సాధారణ జీవితంలో కూడా ఆరోగ్యకరమైన మానవ సంబంధాలే మానసిక ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. దురదృష్టవశాత్తు ఇవాళ గట్టి బంధాలు ఉండటం లేదు. ఒక మనిషి ఉన్నాడనే ధైర్యమే నేడు కావలసింది. నేను నా మానసిక సమస్యను దాదాపుగా జయించడంలో నా భర్త, నా తోబుట్టువుల మద్దతు చాలా ఉంది’ అని ముగించింది ఈషా.

# రైతు కూతురు డిప్యూటీ కలెక్టర్‌గా..!



ఓ సాధారణ రైతు కూతురు డిప్యూటీ కలెక్టర్ అయ్యి తన సొంత రాష్ట్రంలోనే విధులు నిర్వర్తిస్తుంటే ఆ ఆనందం మాటలకందనిది. చిన్నప్పుడూ అందరిలా సాధారణంగా చదివే అమ్మాయి అత్యున్నత ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందింది. ఇంటర్ ఫెయిల్ అవ్వడంతోనే ఆమె లైఫ్ టర్న్ తిరిగింది. ఆ ఓటమి ఆమెలో కసిని పెంచి ఈ స్థాయికి చేరుకునేలా చేసింది. ఆమె విజయగాథ ఏంటంటే.. ఆమె పేరు ప్రియాల్ యాదవ్. ఇండోర్‌కి చెందిన వ్యవసాయం కుటుంబ నేపథ్యం. తండ్రి రైతు, తల్లి గృహిణి. ఆమె చిన్నప్పుడూ అందిదిలా సాధారణ విద్యార్థే. బాగా చదివే విద్యార్థి మాత్రం కాదు. ఏదో పరీక్షల ముందు చదివి పాసైపోయామా.. అన్నట్లుగానే చదివేది. అయితే ఇంటర్మీడియెట్‌లో దారుణంగా ఫెయిల్ అయిపోవడం ఆమెను బాగా డిప్రెషన్‌కు గురి చేసింది. అదే ఆమెను బాగా కష్టపడి చదివేలా చేసింది. ఆ వైఫల్యం ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్లీ పునరావృతం కాకూడదని గట్టిగా నియించుకుంది. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చినా.. ప్రియాల్ తన తోటి వాళ్లందరూ డిగ్రీ వరకు చదవుకుని పెళ్లిళ్లు చేసేసుకుని వెళ్లిపోయినా..తాను మాత్రం బాగా చదివి ఆఫీసర్ స్థాయిలో ఉండే ఉద్యోగ్నాన్ని పొందాలని ప్రగాఢంగా కోరుకుంది.అందుకే మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ (ఎంపీపీఎస్సీ) పరీక్షలో ఒకటి, రెండుసార్లు కాదు ఏకంగా మూడుసార్లు పాసయ్యింది. 2019లో తొలిసారిగా మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్(ఎంపీపీఎస్సీ) రాసినప్పుడూ..జిల్లా రిజిస్ట్రార్‌గా ఉద్యోగం సంపాదించింది. ఆ తర్వాత 2020లో రెండో ప్రయత్నంలో 34వ ర్యాంక్‌ను సాధించి సహకార శాఖలో అసిస్టెంట్ కమిషనర్ ఉద్యోగానికి ఎంపికైంది. ఇక చివరి ప్రయత్నంలో తన ర్యాంకు మరింత మెరుగుపడింది. ఏకంగా ఆరో ర్యాంకు సాధించి.. తన సొంత రాష్ట్రానికే డిప్యూటి కలెక్టర్ నియమితురాలయ్యింది. తనను ఆ ఓటమి నీడలా వెంటాడి భయపెట్టిందని, అది మళ్లీ జీవితంలో అస్సలు రాకూడదన్న కసి ఈ స్థాయికి వచ్చేలా చేసిందని చెప్పుకొచ్చింది ప్రియాల్. అక్కడితో ఆమె విజయం ఆగిపోలేదు..ఐఏఎస్ కావలన్నది ఆమె తదుపరి లక్ష్యం. ప్రియాల్ యాదవ్ ఇప్పుడు ప్రతిష్టాత్మకమైన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలలో విజయం సాధించి ఐఏఎస్ అధికారి కావాలనే లక్ష్యంపై దృష్టిసారించింది. తాను డిప్యూటీ కలెక్టర్ పనిచేస్తూనే ఐఏఎస్ పరీక్షలకు సిద్ధమవుతానని అంటోంది ప్రియాల్. ప్రస్తుతం ఆమె ఇండోర్ జిల్లా రిజిస్ట్రార్‌గా విధులు నిర్వర్తిస్తుంది. విజయానికి ముగింపు లేదు అనడానికి ప్రియాల్ ఒక ఉదాహరణ కదూ. ఓటమితో కుంగిపోకుండా..దాన్నే తన కెరీర్‌ని మంచిగా నిర్మించుకోవడానికి పునిదిగా చేసుకుని సక్సెస్‌కి మారుపేరుగా నిలిచింది. అందరి చేత శెభాష్ ప్రియాల్ అని అనిపించుకుంది.

# వెదురు సారంతో కొరియన్ గ్లాస్ చర్మం..!

కొరియన్ చర్మానికి ఉన్న క్రేజ్ అంత ఇంత కాదు. పైగా అందుకు సంబంధించిన? బ్యూటీ ప్రొడక్ట్స్ మార్కెట్లోకి ఇబ్బడి ముబ్బడిగా వచ్చేస్తున్నాయి కూడా. అయితే అవన్నీ ఆ బ్రాండ్‌లకు తగ్గ రేంజ్ ధరల్లోనే ఉంటాయనేది తెలిసిందే. అలా కాకుండా మనకున్న అందుబాటులోని వనరులతో కూడా కొరియన్ గ్లాస్ చర్మాన్ని పొందొచ్చు. అదెలాగో చూద్దామా..!వెదుర రసంతో కొరియన్ల లాంటి గ్లాస్ సౌందర్యాన్ని సొంతం చేసుకోవచ్చు. చక్కగా వారిలా ప్రకాశవంతమైన మచ్చలేని చర్మాన్ని సొంతం చేసుకోవచ్చుట. వెదురు సారం ముఖాన్ని కాంతివంతంగా ఉండేలా చేస్తుందట. ఇందులో ఉండే సిలికాన్ కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించే ఖనిజంలా పనిచేస్తుంది. చర్మాన్ని దృఢంగా, మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది. వయసు పెరిగే కొద్ది వచ్చే సిలికా స్థాయిలు తగ్గుతాయి. ముడతలు వచ్చి చర్మం ఆకృతి మారిపోయి, వృధాప్య సంకేచ్చేవారికి ఇది బాగా ఉపయోగ పడుతుంది. అలాంటివి రాకూడదంటే చర్మ సంరక్షణలో భాగంగా వెదురు సారాన్ని ముఖానికి అప్లై చేస్తే సిలికా స్థాయిలు పెరగడమే గాక యవ్వనవంతమైన మెరిసే చర్మ మీ సొంతం అవుతుంది. దీనిలో ఉండే హైడ్రేటింగ్, మాయిశ్చరైజింగ్ కారకాలు చర్మాన్ని బొద్దుగా , మృదువుగా చేస్తాయి. ఇందులో అమైనో ఆమ్లాలు సమృద్ధిగా ఉంటాయి. ఇది చర్మంలోని తేమను నిలుపు కోవడంలో సహాయపడుతుంది. చర్మాన్ని ముడతలు, గీతలు వంటివి పడకుండా ఉండేలా రిపేర్ చేస్తుంది. పొడి చర్మం వారికి ఈ వెదురుసారం అద్భుతంగా పనిచేస్తుంది. అలాగే చర్మంపై ఉండే మంట, చికాకులను దూరం చేస్తుంది. ఎర్రటి మెటి మలు, చికాకు వంటి సమస్యలను దూరం చేస్తుంది. అంతేగాదు వెదురుసారంలో ఎక్స్‌ఫోలియేటింగ్ ఏజెంట్లు ఉన్నాయి.



# ఏది కల్తీ.. ఏది హెల్దీ..?.. కల్తీ నూనెను కనిపెట్టడం ఎలా..?

పండుగొచ్చిందంటే నూనెలు తెగ కాగాల్సిందే! శుద్ధమైన పల్లీనూనె సలసల మసులుతుంటే%ా% ఆ పరిమళం వాడకట్టునంతా కట్టిపడేస్తుంది. కానీ కల్తీ నూనెలు రాజ్యమేలడం మొదలయ్యాక ఆ సువాసనలు మాయమైపోయాయి. తిరగమోతలో రుద్రాక్ష పరిమాణంలో ఇంగువ వేసినా.. వాసన వంటింటి గుమ్మం దాటకుండా తయారైంది. దీనికంతటికీ కల్తీ నూనే కారణం. అయితే ఏది మంచి నూనో, ఏది కల్తీ నూనో కనిపెట్టడం బ్రహ్మవిద్యేం కాదు. చిన్నచిన్న చిట్కాలతో ఇట్టే తెలుసుకోవచ్చు. ఒక తెల్ల కాగితం తీసుకొని.. కొద్దిగా నూనె వేసి ఆరబెట్టాలి. నూనె స్వచ్ఛమైనది అయితే.. అది వృత్తంలాగా వ్యాపిస్తుంది. అదే నకిలీదైతే పేపర్‌పై పూర్తిగా ఇంకిపోకుండా పక్క దారులకు పాకుతుంది. ఒక గిన్నెలో కొంచెం నూనె పోసి ఫ్రీజర్‌లో ఉంచాలి. స్వచ్ఛమైన నూనైతే ఘనీభవిస్తుంది. కల్తీదైతే అలాగే ద్రవరూపంలో ఉంటుంది. స్వచ్ఛమైన ఆలివ్ ఆయిల్ ఫ్రీజర్‌లో ఉంచితే 30 నిమిషాల్లో గడ్డ కడుతుంది. అలా కాలేదంటే%ా% దాల్ మే కుచ్ కాలాహై అనుకోవచ్చు! స్వచ్ఛమైన పల్లీనూనె సువాసన కలిగి ఉంటుంది. కల్తీదైతే.. కాస్త చేదు వాసన వస్తుంటుంది. అంతేకాదు కల్తీనూనె కాస్త చిక్కగా ఉంటుంది. ఈ విషయాలు పరిశీలించి కల్తీనూనె బారినపడకుండా జాగ్రత్తపడండి.

# ట్రెడ్‌మిల్ వర్సెస్ వాకింగ్: ఏది బెటర్? నిపుణులు ఏమంటున్నారంటే..

వాకింగ్ ఆరోగ్యానికి చాలా మంచిది. అలాగే ట్రెడ్‌మిల్ కూడా మంచి ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. సమతుల్య వ్యాయామ నియమావళిలో భాగంలో ఏ వ్యాయామం బెటర్‌గా ఉంటుందనే ప్రశ్న అందరికి వచ్చే కామన్ సందేహం. ఈ విషయంలో ఆరోగ్య నిపుణులు ఏమంటున్నారంటే.నడక అనేది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. వ్యాయామానికి సంబంధించిన అత్యంత సులభమైన వర్కౌట్. ఇది అనేక ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడటమే కాకుండా గుండెజబ్బులు, స్ట్రోక్, అధిక రక్తపోటు, టైప్2 డయాబెటిస్ వంటి వివిధ సమస్యలను ఎదుర్కొనడంలో సహాయపడుతుంది. శారీరక ప్రయోజనాలే కాకుండా మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. అంతేగాదు జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. మరి ఇలాంటి ప్రయోజనాలు ట్రెడ్‌మిల్‌పై నడిచినా లభిస్తున్నాయి కదా మరీ రెండింటిలో ఏది బెటర్ అనే సందేహం అందిరిలో మెదిలే ?ప్రశ్న. రెండు కూడా శరీరానికి మంచి ప్రయోజనాలే అందిస్తాయి. ఈ రెండింటిలో ఏది ఎంచుకుంటే బెస్ట్ అంటే..ట్రెడ్‌మిల్‌పై నడవడం వల్ల కలిగే ప్రయోజనాలు.. ట్రెడ్‌మిల్‌పై నడవడం వల్ల కలిగే ?ప్రయోజనాల గురించి వైద్యులు ఏమంటున్నారంటే..నియంత్రిత వాతావరణంలో ట్రెడ్‌మిల్‌పై నడవడం జరుగుతుంది. వర్షం, మంచు లేదా వేడి వాతావరణాల్లో బయటకు రానివాళ్లకు, లేదా పడనివాళ్లకు ఇది బెస్ట్ ఆప్షన్. అదీగాక ఆధునిక ?ట్రెడ్‌మిల్‌లు వివిధ సెట్టింగులతో వస్తున్నాయి. ఇవన్నీ మంచి వర్కౌట్‌లకు అనుగుణంగా ఉన్నాయి. శరీరానికి తగిన వ్యాయామం లభించినట్లు అవుతోంది కూడా. ట్రెడ్‌మిల్‌లు కుషన్డ్ ఉపరితలాలు కలిగి ఉంటాయి. అందువల్ల బహిరంగ ఉపరితలాలపై నడవడం కంటే దీనిపై నడవడం వల్ల కీళ్లకు మేలు చేస్తాయి. కీళ్ల నొప్పులతో బాధపడే వాళ్లకు లేదా ఆర్థోపెడిక్ సర్జరీల నుంచి కోలుకుంటున్న వారికి ఈ ఫీచర్ కీలకం. ముఖ్యంగా భద్రత ఉంటుంది. ఇంటిలోపలే ట్రెడ్‌మిల్‌పై నడవడం వల్ల ట్రాఫిక్ వంటి సమస్యలు ఎదురవ్వవు. ఎలాంటి ప్రమాదాలు ఎదురుకావు.






# చైతన్య పథం




ఐక్యరాజ్య సమితి ‘గర్ల్ అప్’ మూవ్‌మెంట్‌కు ఇండియా కంట్రీ మేనేజర్ అయిన అదితి అరోరా ఆ సంస్థ ద్వారా మహిళల మానసిక ఆరోగ్యం నుంచి ఉపాధి అవకాశాల వరకు ఎన్నో అంశాలపై పని చేస్తోంది. ‘స్టోరీ టెల్లింగ్’లో శిక్షణ ఇస్తోంది. మహిళలపై జరిగే హింసకు వ్యతిరేకంగా ?పోరాడుతోంది. ‘పీరియడ్ ?పావర్టీ’ని దృష్టిలో పెట్టుకొని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మహిళా సాధికారత, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన అంశాలలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న అమెరికాకు చెందిన ‘జస్ట్ ఏ గర్ల్ ఇంక్’ స్వచ్ఛంద సంస్థతో కలిసి పనిచేస్తోంది....ప్రపంచవ్యాప్తంగా 130 దేశాలలో ఎంతోమంది మహిళలను నాయకులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించింది ‘గర్ల్ అప్’.‘ప్రపంచాన్ని మార్చే అద్భుత శక్తి అమ్మాయిలకు ఉంది’ అంటున్న అదితి అరోరా వారి హక్కుల గురించి అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తోంది. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కొత్త అవకాశాల ప్రపంచంలోకి తీసుకు వెళుతోంది. ‘గర్ల్ అప్ ఇండియా’ ద్వారా దేశవ్యాప్తంగా లింగ సమానత్వం, సామాజిక మార్పుపై ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది అదితి.యువతలో ఎంతోమందిని చేంజ్‌మేకర్స్‌గా తీర్చిదిద్దింది.పొలిటికల్ సైన్స్ చదువుకున్న అదితి కాలేజీ రోజుల నుంచి మహిళా హక్కులు, స్త్రీ సాధికారతకు సంబంధించిన అంశాలపై పని చేస్తోంది. జెనీవాలో చదువుతున్నప్పుడు ‘జెండర్ అండ్ మైన్ యాక్షన్’ పోగ్రాంలో భాగంగా మందు పాతర బాధిత దేశాలలో మహిళల భద్రత కోసం పనిచేసింది. ‘గర్ల్ అప్’ పనితీరు విషయానికి వస్తే సంస్థలో సిబ్బంది, కన్సల్టెంట్‌ల సంఖ్య చాలా తక్కువగా ఉన్నప్పటికీ దేశవ్యాప్తంగా వేగంగా విస్తరించడానికి అదేమీ అడ్డంకి కాలేదు. ‘ఓపెన్ టు ఎవ్రీ వన్’ అంటున్న ‘గర్ల్ అప్’ దేశంలోని వివిధ పా?ంతాలలోని వాలంటీర్‌లతో కలిసి పనిచేస్తోంది.తమలోని శక్తిని అమ్మాయిలు గుర్తించేలా కార్యక్రమాలు రూపో?ందిస్తోంది.విధాన నిర్ణయాలలో వారి అభిప్రాయాలకు అధికరపాధాన్యత ఇస్తోంది.‘లింగ సమానత్వం’ విషయంలో క్రియాశీలంగా పనిచేస్తోంది గర్ల్ అప్.‘అబ్బాయిలను ఒకరకంగా, అమ్మాయిలను ఒకరకంగా చూసే విధానంలో మార్పు రావాలి. లింగ సమానత్వానికి ఇదే తొలిమెట్టు. అమ్మాయిలు చదువులో తమ ప్రతిభను నిరూపించుకొని శక్తిమంతులు కావాలి. ఎవరికీ తీసిపోము అని నిరూపించాలి. లింగ సమానత్వం విషయంలో ?పౌర సమాజం, విధాన నిర్ణేతలు, విద్యావేత్తల పాత్ర కీలకం’ అంటుంది అదితి.మనకు తెలియకుండానే పురుషాధిపత్య భావజాలం మనలో లీనమై ఉంటుంది. రకరకాల సందర్భాలలో అది వ్యక్తం అవుతుంటుంది. ‘ఇలాంటివి నివారించాలంటే ఏం చేయాలి?’ అనేదానిపై కూడా తన అభిప్రాయాలను ప్రకటించింది అదితి.‘శరీరం నుంచి దుస్తుల ఎంపిక వరకు మహిళలు ఏదో ఒక సందర్భంలో కామెంట్స్ రూపంలో హింసను ఎదుర్కొంటున్నారు’ అంటున్న అదితి తాను కూడా అలాంటి హింస బాధితురాలే. ‘కామెంట్స్ విని బాధపడడం కాకుండా అలాంటి కామెంట్స్ మళ్లీ వినిపించకుండా చేయాలి’ అంటుంది అదితి.‘మార్పు సాధ్యపడదు’ అనేది నిరాశావాదం.‘తప్పకుండా సాధ్యపడుతుంది’ అనేది శాస్త్రీయ ప్రాతిపదికపై ఏర్పడిన ఆశావాదం. మార్పు రావడానికి కొంత సమయం పడుతుంది. ఆ సమయం త్వరగా రావడానికి ‘గర్ల్ అప్’లాంటి సంస్థలు, అదితిలాంటి వ్యక్తులు క్షేత్రస్థాయిలో చేస్తున్న కార్యక్రమాలు కీలకం అవుతాయి.‘నిన్న నువ్వు ఏమిటో తెలుసుకొనే జ్ఞాపకం నీలో ఉన్నట్లే రేపు నువ్వు ఏమిటో నిరూపించుకునే జ్ఞానం, శక్తి నీలో ఉన్నాయి’ అంటుంది అదితి అరోరా. దిశానిర్దేశం.. లింగ సమానత్వం, స్త్రీవాదం గురించి మాట్లాడడానికి స్కూల్స్, కాలేజీలకు వెళుతుంటుంది అదితి అరోరా. విద్యార్థుల మనసుల్లో దాగున్న ఎన్నో సందేహాలు ఆ సమయంలో బయటికి వస్తాయి. వాటికి సమాధానం ఇవ్వడమే కాదు దిశానిర్దేశం కూడా చేస్తుంది అదితి అరోరా. ఎన్నో బడులు, కాలేజీలలో గర్ల్ అప్ క్లబ్‌లను ఏర్పాటు చేసింది. ప్రతి క్లబ్‌లో అయిదుగురు సభ్యులతో పాటు ప్రెసిడెంట్, వైస్%-%ప్రెసిడెంట్, సెక్రెటరీలు ఉంటారు. నిర్దిష్టమైన అంశాలపై ఈ క్లబ్‌ల కోసం వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించింది. అయితే కొన్ని విద్యాసంస్థలు మాత్రం ‘ఇలాంటి విషయాలు అమ్మాయిలకు ఎందుకు’ అన్నట్లుగానే వ్యవహరించాయి. వారి ధోరణితో ఎప్పుడూ నిరాశపడలేదు అదితి.

# జీర్ణ ఆరోగ్యానికి పచ్చిమిర్చి..

## ప్రతి రోజూ తిన్నారంటే మీ ఒళ్లు ఉక్కుమాదిరి తయారవుద్దంతే!





పచ్చి మిర్చిలో విటమిన్ ఎ, సి, బి-1, బి-1, బి-3, బి-5, బి-6, బి-9, మెగ్నీషియం, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు ఎన్నో ఉంటాయి. అలాగే, పచ్చి మిరపకాయలలో ఉండే క్యాప్సైసిన్ అనే సమ్మేళనం నొప్పులను తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. పచ్చి మిరపకాయలు జీర్ణక్రియకు చాలా ప్రయోజనకరంగా భావిస్తారు మన పూర్వీకులు. అవును.. నిజంగానే పచ్చి మిర్చి కడుపు సంబంధిత సమస్యలకు బలేగా పనిచేస్తుంది. చాలా మంది వర్షాకాలంలో ఎసిడిటీ, మలబద్ధకం వంటి అనేక సమస్యలతో బాధపడు తుంటారు. వారు పచ్చి మిరపకాయలను తీసుకోవచ్చు. పచ్చిమిర్చిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పేచు జీర్ణ సమస్యలు రాకుండా కాపాడుతుంది. పచ్చిమిర్చిలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును కాపాడుకోవడానికి సహాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. ఇందులో ఐరన్ కూడా పుష్కలంగా ఉంటుంది. అందువల్ల పచ్చి మిరపకాయలు తినడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడతాయి. వేసవిలో చాలా మంది హీట్ స్ట్రోక్‌తో బాధపడుతుంటారు. కాబట్టి పచ్చిమిర్చి తీసుకోవడం వల్ల హీట్ స్ట్రోక్ సమస్య నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు. రోజువారీ ఆహారంలో పచ్చిమిర్చి చేర్చుకోవాలనుకునే వారు రోజుకు 3 నుంచి 4 పచ్చిమిర్చి తీసుకుంటే సరిపోతుంది. అతిగా తింటే గుండెల్లో మంట వంటి సమస్యలు వస్తాయి. పైల్స్‌తో బాధపడే వారు పచ్చి మిరపకాయలు వంటి మసాలా ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది.

# ఈ సమస్యలున్న వారు పొరబాటున కూడా కాలీఫ్లవర్ ముట్టుకోకూడదు.. ఎందుకంటే?



కాలీఫ్లవర్‌లో ఆరోగ్యానికి మేలు చేసే అనేక విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. కానీ ప్రతిరోజూ కాలీఫ్లవర్ తినడం కొంతమందికి కొన్ని రకాల ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. అందుకే ఈ సమస్యతో బాధపడేవారు కాలీఫ్లవర్ తినకుండా దూరంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మీరు గ్యాస్, ఎసిడిటీ సమస్యలతో బాధపడుతుంటే క్యాలీఫ్లవర్ వినియోగాన్ని తగ్గించాలి. క్యాలీఫ్లవర్‌లో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి జీర్ణ సమస్యలను పెంచుతాయి. అలాగే మీరు థైరాయిడ్ సమస్యలతో బాధపడుతుంటే కాలీఫ్లవర్ తినకండి. ఇది మీ సమస్యలను మరింత పెంచవచ్చు. కాలీఫ్లవర్ తినడం వల్ల థైరాయిడ్ గ్రంథి అయోడిన్‌ను ఉపయోగించుకునే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. దీనివల్ల సమస్యలు తలెత్తుతాయి. కాలీఫ్లవర్ ముఖ్యంగా 3, %4 హార్మోన్ల స్థాయిలను ప్రభావితం చేస్తుంది. కాబట్టి, థైరాయిడ్ రోగులు కాలీఫ్లవర్ వినియోగాన్ని తగ్గించాలి. మీకు గాల్ బ్లాడర్, కిడ్నీలో రాళ్లు ఉన్నట్లయితే కాలీఫ్లవర్ తినకపోవడమే మంచిది. కాలీఫ్లవర్‌లో క్యాల్షియం ఉంటుంది. ఇది రాళ్ల సమస్యను పెంచుతుంది. అలాగే మీకు రక్తం గడ్డకట్టే సమస్యలు ఉంటే కాలీఫ్లవర్ తినవద్దు. కాలీఫ్లవర్‌లో అధిక మొత్తంలో పొటాషియం ఉంటుంది. ఇది శరీరంలోని రక్తాన్ని చిక్కగా చేస్తుంది. కాబట్టి ఇలాంటి వారు కాలీఫ్లవర్ అస్సలు తినకూడదు. గర్భధారణ సమయంలో కాలీఫ్లవర్ తినకూడదు. దీని వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా గర్భధారణ సమయంలో గ్యాస్, ఎసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి క్యాలీఫ్లవర్‌ను నివారించడం చాలా ముఖ్యం.



## ఉదయాన్నే ఖాళీకడుపుతో ఇవి రెండంటే రెండే ఆకులు తినడం అలవాటు చేసుకోండి..! క్రమంగా మ్యాజిక్ చూస్తారు..



తులసిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. రోగాల బారిన పడకుండా శరీరాన్ని రక్షిస్తుంది. సీజనల్ వ్యాధులను దూరం చేయడంలో ఇవి ముఖ్యపాత్ర పోషిస్తాయి. తులసి ఆకులను తినటం వల్ల మనసును ప్రశాంతంగా ఉంచి, ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. తులసి ఆకులు పళ్లు, చిగుళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు సహాయపడుతుంది. తులసి ఆకుల రసం లేదా కషాయాన్ని నోటితో పుక్కిలించి ఉమ్మేయటం వల్ల నోటి నుంచి వచ్చే వాసన తగ్గిపోతుంది. వర్షాకాలంలో తులసి ఆకులను తినడం వల్ల శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది శ్వాసకోశ వ్యవస్థను శుభ్రపరుస్తుంది. జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలను తగ్గిస్తుంది. తులసి ఆకులను నమలడం వల్ల దానిలోని పోషకాల వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. ఆకలిని నియంత్రించడంలో కూడా ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పరగడుపునే తులసి ఆకులను తినటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారికి చాలా మంచిది. అంతేకాదు, తులసిలోని యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. రక్తపోటును తగ్గించి, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. తులసిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె వంటి అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. తులసిలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఎముకల ఆరోగ్యానికి, రక్త ప్రసరణకు, నరాల ఆరోగ్యానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

## ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా..? డయాబెటిస్ రోగానికి చేరువైనట్లే..



ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మధుమేహం (డయాబెటిస్) కేసులు వేగంగా పెరుగుతున్నాయి. మధుమేహం ముందు పరిస్థితిని అంటే.. రోగం ప్రారంభానికి ముందు ప్రీడయాబెటిస్ అని పిలుస్తారు. మధుమేహం ప్రారంభ దశలో రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి.. క్రమంగా పెరుగుతుంటాయి.. అయితే.. ప్రీడయాబెటిస్‌ను గుర్తించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇది మధుమేహం ప్రారంభ సంకేతం.. ఈ దశలో సరైన చర్యలు తీసుకుంటే, ఈ వ్యాధిని నివారించడం సాధ్యమవుతుంది. వైద్య నిపుణుల ప్రకారం.. ప్రీడయాబెటీస్ రోగులలో రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణ లేకుండా పోయే అవకాశం ఉంది.. ఇది తరువాత టైప్ 2 మధుమేహం రూపాన్ని తీసుకోవచ్చు.. సరైన సమయంలో గుర్తించడం ద్వారా డయాబెటిస్ ను నియంత్రించవచ్చు. సరైన వైద్యాన్ని తీసుకోవచ్చు.. ప్రీడయాబెటిస్ లక్షణాలు: ప్రీడయాబెటిస్ లక్షణాలు తరచుగా చాలా తక్కువగా ఉంటాయి.. ప్రజలు సాధారణంగా వాటిని విస్మరిస్తారు. కానీ అలసట, తరచుగా దాహం, ఆకలి పెరగడం, బరువులో అవాంఛనీయ మార్పులు వంటి చిన్న చిన్న సమస్యలపై శ్రద్ధ పెట్టాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎక్కువసార్లు మూత్రవిసర్జన చేయడం, తరచుగా పుండ్లు కావడం, చూపు స్పష్టంగా లేకపోవడం, గాయాలు, దెబ్బలు త్వరగా మానకపోవడం కూడా ప్రీడయాబెటిస్ సంకేతాలే.. ఈ లక్షణాలు కనిపిస్తే, వెంటనే రక్తంలో చక్కెరను తనిఖీ చేయాలి. సమయానుకూలంగా పరీక్షలు చేయించుకోవడం - జీవనశైలిలో మార్పులు తప్పనిసరి.. ఇంకా, మంచి ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యమని వైద్యనిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వారి కుటుంబంలో మధుమేహం ఉన్నా.. ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు రక్తంలో చక్కెరను క్రమం తప్పకుండా పరీక్షించడం అవసరం. రెగ్యులర్ పరీక్షల ద్వారా, ప్రీడయాబెటిస్‌ను గుర్తించడం మాత్రమే కాకుండా దానిని సకాలంలో నియంత్రించవచ్చు. ప్రిడయాబెటిస్ రిస్క్ నుంచి ఇలా బయటపడండి: ఆరోగ్యకరమైన ఆహారం, పండ్లు, కూరగాయలు, గింజలు, తృణధాన్యాలు, ఆలివ్ నూనె అధికంగా ఉండే ఆహారం ప్రిడయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మరింత చురుకుగా ఉండటం, బరువు తగ్గడం, ధూమపానం మానేయడం, అవసరమైన మేరకు మందులు తీసుకోవడం ద్వారా ప్రిడయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు..

## మీకెప్పుడైనా తీవ్ర భయం, ఆందోళనగా అనిపిస్తే.. వెంటనే ఇలా చేయండి! 2 నిమిషాల్లో నార్మల్ అవుతారు




మనిషి శారీరకంగా ఎంత ఆరోగ్యంగా ఉన్నా, మానసికంగా ప్రశాంతత లేకపోతే జీవన గందరగోళంగా ఉంటుంది. సరైన సమయంలో చికిత్స తీసుకోకుంటే దీర్ఘకాలిక రుగ్మతలకు దారి తీస్తుంది. తద్వారా విపరీత ఆలోచనలతో ఆత్మహత్యలకు ప్రేరేపిస్తుంది. మితిమీరిన ఆందోళన, పని ఒత్తిడి, కుటుంబ సమస్యల గురించి అతిగా ఆలోచించడం మిమ్మల్ని మానసికంగా, శారీరకంగా అనారోగ్యానికి గురి చేస్తుంది. ఇది ఆందోళన వంటి సమస్యలను కూడా కలిగిస్తుంది. ఇది ఒక రకమైన మానసిక రుగ్మత. ఇది నిద్రను కూడా ప్రభావితం చేస్తుంది. కండరాల ఒత్తిడిని పెంచుతుంది. జీర్ణ సమస్యలు, చిరాకు, ఏకాగ్రత లేకపోవడం, తీవ్ర భయాందోళనలకు గురవుతుంటారు. దేశంలో దాదాపు 88% మంది ప్రజలు ఏదో ఒక రకమైన ఆందోళనతో బాధపడుతున్నారని ఒక అధ్యయనం వెల్లడించింది. అంటే ప్రతి 100 మందిలో 88 మంది ఈ మానసిక రుగ్మతకు గురవుతున్నారన్నమాట. కాబట్టి మీ చుట్టుపక్కల ఎవరైనా పానిక్ అటాక్‌తో బాధపడుతున్నట్లయితే, ఇలా చేయండని మానసిక వైద్యులు సలహా ఇస్తున్నారు. మీరూ పానిక్ అటాక్‌తో బాధపడుతుంటే ఎలా సహాయం చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.. నీళ్లు తాగడం వల్ల వారిలో కొంత భయం, ఆందోళన తగ్గుతాయి. చల్లటి నీరు తాగడం వల్ల పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఇది వ్యక్తిని శాంతింపజేయడానికి సహాయపడుతుంది. తీవ్ర భయాందోళనకు గురైతే వెంటనే చేతులు, కాళ్ళను చల్లటి నీటితో కడగాలి. అలాగే టవల్‌ను తడిపి మీ ముఖం లేదా మెడపై ఉంచుకోవాలి. ఇది భయం నుండి కొంచెం శాంతపరచడానికి సహాయపడుతుంది. మీ చుట్టుపక్కల లేదా ఇంట్లో ఎవరైనా భయాందోళనకు గురవుతున్నట్లు అనిపిస్తే.. మీరు వారి ప్రవర్తనను చూస్తే దూరంగా ఉండకండి.బదులుగాఆవ్యక్తిని సౌకర్యవంతమైన కుర్చీ లేదా సోఫాలో కూర్చోబెట్టి.. కాసేపు మీరు వారితో గడపడానికి ప్రయత్నించాలి.

## సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటున్నారా? నష్టాలు ఏంటో తెలుసుకోండి!



సాధారణంగా చాలా మంది సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటారు. ఇటీవలి కాలంలో కూడా యువతలో ఇలాంటి ఫ్యాషన్ ఎక్కువగా ఉంది. సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాల్లో దుర్వాసన రావడమే కాకుండా ఆరోగ్యం కూడా పాడవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో చెమట ఎక్కువగా ఉండే భాగాలలో పాదాలు ఒకటి. అలాగే రోజంతా షూస్ వేసుకోవడం వల్ల చెమట ఎక్కువగా పడుతుంది. అందుకే దీనిని వదిలించుకోవడానికి, వాసనను నివారించడానికి, పాదాలను పొడిగా ఉంచడానికి సాక్స్ ఉత్తమం. వీటన్నింటితో పాటు, ఇది తరచుగా పాదాలకు చెమట పట్టడాన్ని నివారిస్తుంది. అందుకే సాక్స్ లేకుండా బూట్లు ధరించడం వల్ల కలిగే నష్టాలు ఏమిటి? సాక్స్ మన పాదాలను ఎలా ఆరోగ్యంగా ఉంచుతుంది? దానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకుందాం. వేసవికి మాత్రమే కాకుండా శీతాకాలానికి కూడా మంచిది: సాక్స్ ధరించడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది అనేక రకాల బ్యాక్టీరియా నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. అలాగే వీటిని ధరించడం వల్ల ఎలాంటి ఫంగల్ లేదా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు దరిచేరవు. సాక్స్ వేసవిలో చెమట పట్టకుండా నిరోధించడమే కాకుండా శీతాకాలానికి కూడా మేలు చేస్తుంది. ఎందుకంటే ఆ సమయంలో సాక్స్ వేసుకోవడం వల్ల జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇవి మీ పాదాలను వెచ్చగా ఉంచుతాయి. అలర్జీ సమస్య: సాక్స్ ధరించకుండా షూస్ వేసుకునే వారికి అలర్జీ సమస్య రావచ్చు. కొంతమందికి చాలా సున్నితమైన చర్మం ఉంటుంది. అందుకే అబ్బాయిలు, సాక్స్ లేకుండా బూట్లు ధరించవద్దు. లేకపోతే చాలా మందికి పాదాలకు చెమట పట్టడం, వారి పాదాలకు అనేక రకాల సమస్యలు వస్తాయి. చెమట బూట్ల లోపల తేమను మరింత పెంచుతుంది. ఇది వివిధ రకాల బ్యాక్టీరియా లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారి తీస్తుంది. కొందరికి సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాలకు పొక్కులు వస్తాయి. ఇలాంటి సమస్య రాకుండా ఉండాలంటే బూట్లు వేసుకునే వారు సాక్స్ ధరించాలని నిపుణులు చెబుతున్నారు.

## పెసర పిండితో ఇలా చేస్తే ముఖంపై జిడ్డు, మృతకణాలు మాయం..! అదిరి పోయే అందం మీ సొంతం..



మన వంటింట్లో లభించే సహజ సిద్ధమైన పదార్థాలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడమే, చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఇందులో పెసలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడంలో చక్కగా పని చేస్తుందని చెబుతున్నారు. చర్మానికి ఇది చేసే మేలు అంతా ఇంతా కాదు. చర్మాన్ని మృదువుగా చేయడంలోనూ, చర్మానికి మెరుపును ఇవ్వడంలోనూ, చక్కటి రంగు తేలేలా చేయడం లోనూ పెసర్లు చక్కగా పని చేస్తాయి. ఇందుకోసం కొద్దిగా పెసరపప్పు తీసుకుని బాగా ఎండబెట్టి పొడిలా చేసుకుని నిలువ చేసుకోవాలి. దీనిని ఫేస్ ప్యాక్ లాగా వేసుకోవాలి అనుకున్నప్పుడల్లా ఆ పెసరపిండిని వినియోగించుకోవచ్చు. రెండు టీ స్పూన్ల పెసరపప్పు పొడిని తీసుకొని అందులో కాస్త పసుపు వేసుకోవాలి. అందులో కావాల్సినంతా మోతాదులో పచ్చిపాలను కలుపుకుంటూ మెత్తటి పేస్ట్ లా తయారు చేసుకోవాలి. ఇపుడు ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత పదిహేను ఇరవై నిమిషాలకు ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి... ఇలా వారానికి రెండు మూడు సార్లు చేయడం వలన చక్కటి ఫలితాలను పొందగలరు. మూడు టీ స్పూన్ల పెసరపిండి, ఒక టీ స్పూను బియ్యప్పిండి, కొద్దిగా పసుపు వేసి దానికి రోజ్ వాటర్ కలిపి మెత్తని పేస్ట్ లా చేసుకోవాలి. తర్వాత ఆ పేస్ట్ ను ముఖానికి అప్లై చేసుకుంటూ బాగా మసాజ్ చేయాలి. ఇలా చేయడం వలన చర్మ రంధ్రాలోని మురికి, బ్యాక్టీరియా పోయి చర్మం కాంతి వంతంగా కనిపిస్తుంది. చర్మం బరకగా కనిపిస్తుంటే ఇబ్బందిగా ఉంటుంది. అలాంటప్పుడు కప్పు పెసర పిండిలో చెంచా నిమ్మరసం, చెంచా ఆలివ్ నూనె కలిపి ఆ మిశ్రమాన్ని ఒంటికి పట్టించి నలుగులా రుద్దుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే మృతకణాలు తొలగి చర్మం నునుపుగా మారుతుంది.



## ఓవర్ నైట్‌లో బ్యూటీ తలరాతే మారిపోయింది

ఇమాన్వీ ఇస్మాయిల్... మొన్నటి వరకు ఈ పేరు పెద్దగా ఎవరికీ పరిచయం లేదు. అయితే ఒక్క ఫొటోతో ఈ బ్యూటీ తలరాతే మారిపోయింది. ఓవర్ నైట్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది. ప్రభాస్, హనురాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమాలో ప్రభాస్‌కు జోడిగా.. ఇమాన్వీ ఇస్మాయిల్ నటిస్తోన్న విషయం తెలిసిందే. అప్పటి వరకు కేవలం యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లకు మాత్రమే పరిమితమైన ఈ బ్యూటీపై ఒక్కసారిగా ఇండస్ట్రీ దృష్టి పడింది. సీతారామం చిత్రంతో మృణాల్‌ను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసిన హను రాఘవపూడి, ఇప్పుడు మరో బ్యూటీని ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నాడు. ఇటీవల సినిమా పూజా కార్యక్రమంలో ప్రభాస్‌తో దిగిన ఫొటోతో ఇమాన్వీ ఒక్కసారిగా ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఒక్కసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ బ్యూటీ ఫాలోవర్ల సంఖ్య ఏకంగా లక్ష మంది ఫాలోవర్లు పెరిగిపోయారు. దీంతో ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ బ్యూటీ గురించే చర్చ నడుస్తోంది. ఇంకా సినిమా షూటింగ్ కూడా ప్రాంరభమవ్వకముందే ఇమాన్వీకి ఆఫర్లు క్యూ కడుతున్నాయని తెలుస్తోంది. బడ నిర్మాతాలు తమ తదుపరి చిత్రాల్లో హీరోయిన్‌గా ఇమాన్వీని తీసుకోవడానికి అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం చేశారని తెలుస్తోంది. అయితే ప్రభాస్‌తో సినిమా పూర్తయ్యేంత వరకు మరో సినిమాకు అంగీకరించకూడదని దర్శకుడు హను రాఘవపూడి ఒక కండిషన్ పెట్టాడని సమాచారం. అంతేకాకుండా మైత్రీ మూవీ మేకర్స్ వరుసగా మూడు సినిమాలు తమ ప్రొడక్షన్ హౌజ్‌లోనే చేసేలా అగ్రిమెంట్ చేసుకున్నారని కూడా వార్తలు వస్తున్నాయి. ఏది ఏమైనా ఈ బ్యాటీ లైఫ్ మాత్రం ఒక్క రోజులోనే మారిపోయిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇకా సినిమా షూటింగ్ కూడా మొదలవ్వకముందే.. ఇమాన్వీకి వరుస ఆఫర్లు క్యూ కడుతున్నట్లు వార్తలు వస్తుండడంతో రాత్రికి రాత్రి ఈ బ్యూటీ ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. మరి ప్రభాస్ సినిమా తర్వాత ఇమాన్వీ క్రేజ్ ఎంతలా పెరుగుతుందో చూడాలి. ఇదిలా ఉంటే ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్‌లో వస్తున్న సినిమాను స్వాతంత్రానికి ముందు జరిగిన సంఘటనల నేపథ్యంలో తెరకెక్కిస్తోన్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించి విడుదల చేసిన కాన్సెప్ట్ ఫొటో సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.




## రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చిన దిల్ రాజు

మెగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం వచ్చేసింది. 'గేమ్ ఛేంజర్ ట్రైలర్ ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు నిర్మాత దిల్ రాజు గుడ్ న్యూస్ చెప్పాడు. ఈ మూవీ ట్రైలర్‌ను న్యూ ఇయర్ కానుకగా.. జనవరి 01న విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా బృందావన కాలనీలోని వజ్రా మైదానంలో 256 అడుగుల రామ్‌చరణ్ భారీ కటౌట్ ఏర్పాటు చేశారు అభిమానులు. అయితే ఈ కటౌట్ లాంఛ్ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చాడు దిల్ రాజు. ఈ సందర్భంగానే మూవీ ట్రైలర్ జనవరి 01న రాబోతుంది వెయిట్ చేయండి అంటూ చెప్పుకోచ్చాడు.

## చీరలో మిల్కీ బ్యూటీ గ్లామర్ బ్లాస్ట్

స్టార్ హీరోయిన్ తమన్నా సౌత్ మరియు బాలీవుడ్ పరిశ్రమల్లో మంచి క్రేజ్ ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. కథానాయికగా ఎన్నో సక్సెస్‌ఫుల్ సినిమాలు చేసిన ఆమె గత కొంతకాలంగా స్పెషల్ సాంగ్స్ తోనూ ప్రేక్షకులను అలరిస్తోంది. తనకు ఉన్న గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ స్కిల్స్ తో ఏ సినిమాలో ఐటెం సాంగ్ చేసినా, సినిమా హిట్ అయ్యే అవకాశం పెరుగుతుందని అనిపిస్తుంటుంది.కెరీర్ మొదట్లోనే, బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటించిన 'అల్లుడు శీను' చిత్రంలోని "లబ్బర్ బొమ్మ" పాటలో తన డ్యాన్స్ తో ప్రేక్షకులను ఎట్రాక్ట్ చేసింది. తర్వాత "జై లవకుశ", "గని", "స్పీడున్నోడు" వంటి చిత్రాలలో చేసిన స్పెషల్ సాంగ్స్ కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకర్షించాయి. అయితే, ఆ మధ్య విడుదలైన సూపర్ స్టార్ రజినీకాంత్ "జైలర్" సినిమాలోని "నువ్వు కావాలయ్యా" పాటలో తమన్నా గ్లామర్ షోతో మరోసారి తన ప్రత్యేకతను చూపించింది. ఈ పాటకు వచ్చిన సక్సెస్ సినిమాకు ముందస్తు హైప్ ను పెంచడంలో కీలక పాత్ర పోషించింది. అంతే కాదు, తమన్నా పెంచిన గ్లామర్ డోస్ వల్ల పాట ట్రెండింగ్ లో నిలిచింది. తాజాగా తమన్నా మరో స్పెషల్ సాంగ్ తో సందడి చేసిన విషయం తెలిసిందే. ఈసారి బాలీవుడ్ లో స్త్రీ 2 మూవీలో "ఆజ్ కా రాత్" అనే స్పెషల్ సాంగ్ లో చిందులేసింది. 2018లో విడుదలైన 'స్త్రీ' మూవీలో నోరా ఫతేహి ఐటెం సాంగ్ చేస్తే, ఇప్పుడు సీక్వెల్ లో తమన్నా గ్లామర్ తో అదరగొట్టింది. ఇక సోషల్ మీడియాలో కూడా అమ్మడు తన గ్లామర్ తో ట్రెండ్ అవుతోంది. రీసెంట్ గా ఫొటో షూట్ లో అమ్మడు చీరలో మాయ చేసేసింది. ఒక స్టిల్ లో చీరకొంగు పై అలా నీళ్ళు చల్లుతూ కనిపించింది. గతంలో ఎన్నోసార్లు గ్లామర్ స్టిల్స్ ఇచ్చిన అమ్మడు ఈ రేంజ్ లో మ్యాజిక్ చేయలేదని కొందరు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ప్రస్తుతం తమన్నా పలు చిత్రాలలో నటిస్తూ, స్పెషల్ సాంగ్స్ తోనూ దూసుకెళ్తోంది. అయితే, గ్లామర్ సాంగ్స్ కన్నా కొత్త కథాంశాలున్న చిత్రాల్లో నటనకు ప్రాధాన్యత ఇస్తే, ఆమె కెరీర్ మరింత మెరుగ్గా ఉంటుందని



అభిప్రాయపడుతున్నారు.




## కిరణ్ అబ్బవరం 'దిల్ రుబా' టీజర్‌కి ముహూర్తం ఫిక్స్

'క' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న యువ నటుడు కిరణ్ అబ్బవరం ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. ఇప్పటికే క సినిమాకి సీక్వెల్ తీసే పనిలో ఉన్న కిరణ్ మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'దిల్ రుబా'. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇటీవల షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ మూవీ టీజర్‌ను న్యూ ఇయర్ కానుకగా.. జనవరి 03న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. మరోవైపు ఈ సినిమాను ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది.





## అనిల్‌రావిపూడి-చిరంజీవి సినిమా జోనర్ ఇదే..

**సాహు గారపాటి క్రేజీ న్యూస్**

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి సంబంధించిన ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ స్టార్ యాక్టర్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. తాజాగా అనిల్ రావిపూడి (%ూఅఱశ్రీ =ుజఅఱజూబఎఱ%) దర్శకత్వంలో చేయబోతున్న సినిమాపై ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. ఈ ఇద్దరు ఎలాంటి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారంటూ ఇండస్ట్రీ సర్కిల్‌లో జోరుగా చర్చ నడుస్తుంది. కాగా నిర్మాత సాహు గారపాటి ఆ సస్పెన్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టేశాడు. సినిమాలో ఎలాంటి సందేశం ఉండదు. యాక్షన్ ఎలిమెంట్స్‌తో సాగే అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ ఇది. మేమంతా చిరంజీవి సినిమాలు, ఆయన ట్రేడ్ మార్క్ ఎలిమెంట్స్ చూస్తూ ఎదిగినవాళ్లం. అనిల్ రావిపూడి స్టైల్‌లో మెగాస్టార్‌ను చూడబోతున్నామన్నాడు. అనిల్ రావిపూడి ఫ్లేవర్ కామెడీతో సాగే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లా ఉండబోతుందని స్పష్టం చేశారు. ఇప్పుడీ కామెంట్స్‌తో చిరంజీవి నుంచి పర్‌ఫెక్ట్ ఫ్యామిలీ సినిమా రాబోతుందని అర్థమవుతోంది. చిరంజీవి ప్రస్తుతం విశ్వంభర, శ్రీకాంత్ ఓదెల సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఇవి పూర్తి కాగానే అనిల్ రావిపూడి సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్లబోతున్నాడట. కాగా అనిల్ రావిపూడి ప్రస్తుతం వెంకటేశ్ హీరోగా సంక్రాంతికి వస్తున్నాం చేస్తున్నాడు. ఈ మూవీ సంక్రాంతి కానుకగా 2025 జనవరి 14న గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రస్తుతం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com